RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 04.02.2024 | సంపుటి : 10 సంచిక : 205 | పేజీలు : 12 వెల: రూ. 4/- | Follow :

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

'నయీం డైరీ'ని ఓపెన్ చేస్తారా..?

మాఫియాతో అంటకాగిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలి

తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో గ్యాంగ్‌స్టర్‌గా ఎన్నో దారుణాలకు పాల్పడిన నయీం కేసులో కొన్ని రహస్యాలు ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిపోయాయి. అక్రమంగా వందలాది ఎకరాలు, కోట్లాది రూపాయల ఆస్తులు కూడగట్టిన ఆ కరడుగట్టిన 'రౌడీ'కి ఎంతోమంది ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించినట్టు పలు సందర్భాల్లో వెల్లడైంది. అతడి హత్యానంతరం ఒక్కో చీకటి కోణం బయటకు రాగా సత్సంబంధాలున్న కొందరు 'పెద్దలు' గజగజ వణికిపోయిన మాట వాస్తవం. అయితే ఆస్తుల స్వాధీనం అనంతరం గత ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిన ప్పటికీ నయీం దారుణాల వెనుక ఎవరెవరి హస్తాలున్నాయో సమగ్రంగా బయటకు రాలేకపోయాయి. ప్రస్తుతం రేవంత్ రెడ్డి సర్కారు గతం లో జరిగిన అవినీతిపై దృష్టిసారిం చిన నేపథ్యంలో నయీం కేసులోనూ మిస్టరీగా మారిన కీలక సమాచారాలు, అంటకాగిన అధికారులపై చర్యలు తదితర అంశాలపై జోక్యం చేసుకోవాలని, గ్యాంగ్‌స్టర్ బాధితులకు న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకోవాలనే సూచనలు వస్తున్నాయి.

గత ప్రభుత్వ ఉదాసీనతను బద్ధలు కొట్టాలి

ముసుగేసుకున్న రాజకీయ నేతల అసలు రంగు బయటపెట్టాలి

నయీం భూములు ఏమయ్యాయో వివరాలు వెల్లడించాలి

రేవంత్ సర్కారుకు గ్యాంగ్‌స్టర్ బాధితుల వేడుకోలు

హైదరాబాద్, ఫిబ్రవరి 3 (జనంసాక్షి) : 2016లో పోలీసుల చేతిలో ఎన్‌కౌంటర్ అయిన గ్యాంగ్‌స్టర్ నయీం ఆగడాలు అంతాఇంతా కాదు. హత్యలూ, బెదిరింపులు, భూ కబ్జాలు తదితర నేరాల్లో దాదాపు 200కుపైగా కేసులు ఎదుర్కొన్నాడు. తెలంగాణ, ఏపీ, మహారాష్ట్రతో పాటు తదితర ఇతర రాష్ట్రాల్లో బినామీల పేరిట ఆస్తులు కూడగట్టాడు. ఇలా వందల కోట్ల రూపాయలకు ఎదిగాడు. ఈ నేర సామ్రాజ్యంలో పలువురు పోలీసు అధికారులు, ఇతర ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులకు సైతం హస్తం ఉన్నట్టు పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి ఎలాంటి ఆధారాలూ లేవని సిట్ నివేదికతో అక్కడికే సరిపెట్టారు. కానీ అతడి దారుణాలు, కేసులపై సమగ్ర విచారణ చేపట్టకపోవడం, న్యాయ విచారణ జరపకపోవడం ఎన్నో ప్రశ్నలను మిగిల్చింది. పలువురు పోలీసులతో కలిసి ఉన్న ఫొటోలు వెలుగులోకి రావడం, నయీంకు సహకరించి వ్యక్తిగత లబ్ధిపొందారని

పెద్దఎత్తున చర్చకు దారితీసింది. ఎస్సై, సీఐ మొదలు ఎస్పీ, డీఎస్పీ స్థాయి వరకూ పోలీసులపై ఆరోపణలు వచ్చాయి. దాదాపు ఇలా 20 మందికిపైగా అధికారులు నయీంకు సహకరించినట్టు తెలిసింది. అతని మృతి దరిమిలా అతనికి అండగా నిలిచిన వాళ్లందరిపైనా వేటు తథ్యమని భావించారు. తీగ లాగితే డొంక కదిలినట్టు అధికారులతో పాటు చాలామంది నేతల పేర్లూ వినిపించాయి. అయితే నయీం కేసుకు పూర్తిగా రాజకీయ రంగు పులుముకోవడం, అప్పుడప్పుడే రాష్ట్రం ఏర్పడి ముందుకు సాగుతున్న తరుణంలో గ్యాంగ్‌స్టర్ విషయం పక్కకుపోయింది. ఈ నేపథ్యంలో ఆ ఆస్తులన్నీ గత సర్కారు కాజేయాలని చూసిందని, కొందరు నాయకులు తమ పేర్ల మీదకు మార్చుకున్నారని విమర్శలు కూడా వ్యక్తమయ్యాయి. ఇందులో ఎవరు జోక్యం చేసుకున్నా ఎవరి మెడకు చుట్టుకుంటుందోననే ఆందోళన సర్వత్రా వెంటాడింది.

అందరి ప్రోద్బలంతోనే..?

ఎల్బీ స్టేడియంలో జాగింగ్ చేస్తున్న సీనియర్ పోలీస్ అధికారి కేఎస్ వ్యాస్‌ను కాల్చి చంపిన కేసులో ప్రధాన నిందితుడిగా తొలిసారి పతాక శీర్షికలకెక్కిన పేరు నయీమ్. గ్రేహౌండ్స్, స్పెషల్ ఇంటలిజెన్స్ బ్యూరో లాంటి నక్సలైట్ అణచివేత వ్యవస్థల రూపశిల్పిగా పేరొందిన వ్యాస్‌నే చంపడంతో అందరి దృష్టిలో పడ్డాడు. ఈ నేపథ్యంలో తనకు సరైన గుర్తింపు దక్కడం లేదని అసహనంతో ఉన్న నయీంను కొందరు పోలీసు అధికారులు ప్రలోభపెట్టి కోవర్టుగా మార్చుకుని బెయిల్ మీద రిలీజ్ చేసినట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి.

మిగతా 2లో..

మా విలువ తెలిసొచ్చింది

గ్రామీణ ప్రజలు మోసపోయి కాంగ్రెస్‌కు ఓటేశారు ● హైదరాబాద్ ప్రజలు అభివృద్ధి చూసి ఆదరించారు

బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయంపై స్పందించరా! ● కూకట్‌పల్లి సమీక్షలో కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): హైదరాబాద్ నగరంలో జరిగిన అభివృద్ధి చూసి గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అయితే మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మారని కేటీఆర్ ఆరోపించారు. పదేళ్లలో కరెంట్ పోలేదని.. కానీ ఇప్పుడు కాంగ్రెస్ రాగానే కరెంట్ పోతుందన్నారు. శనివారం కూకట్‌పల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. డిసెంబర్9న రైతులను లోన్లు తెచ్చుకోవాలని అన్నారని.. ఇప్పటి దాకా రుణమాఫీ చేయలేదని అన్నారు. డిసెంబర్ 9, జనవరి 9 పోయింది ఫిబ్రవరి 9 వచ్చింది ఇంకా రుణమాఫీ కాలేదంటూ ఎద్దేవా చేశారు. 500 రూపాయల బోనస్ రైతులకు ఇస్తామన్నారు ఇవ్వలేదన్నారు. 70 ఏళ్ల వ్యక్తి కేసీఆర్‌ను నోటికొచ్చినట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. సీఎం స్థాయి మరిచి కేసీఆర్‌ను తిడుతున్నారని మండిపడ్డారు. మార్చి 17 తర్వాత రేవంత్ రెడ్డికి గట్టి సమాధానం

మిగతా 10లో..

భాజపా అగ్రనేత అద్వానీకి భారతరత్న

స్వయంగా ఫోన్ చేసి తెలిపిన ప్రధాని నరేంద్ర మోడీ

ప్రముఖుల శుభాకాంక్షలు.. ఆలస్యంగా అయినా గుర్తించారన్న ఖర్గే

నిస్వార్థంగా పనిచేయడం..అంకితభావమే భారతరత్నకు చేరువచేశాయి

పురస్కార ప్రకటనపై ఎల్‌కే.అద్వానీ వెల్లడి

న్యూఢిల్లీ(జనంసాక్షి): రాజకీయ కురువృద్ధుడు, భాజపా అగ్రనేత ఎల్.కె. అద్వాణీకి అరుదైన గౌరవం దక్కింది. కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న తో సత్కరించింది. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్రమోదీ శనివారం 'ఎక్స్ (ట్విటర్)' వేదికగా వెల్లడించారు. వాజ్‌పేయి తరవాత భారతరత్న అందుకున్న నేతగా అద్వానీ గౌరవం దక్కించుకున్నారు. దేశాభివృద్ధిలో అద్వాణీ పాత్ర కీలకమని కొనియాడారు.

మిగతా 2లో..

రెవెన్యూ వ్యవస్థ పటిష్టం చేస్తాం

అద్భుతమైన విధానాన్ని రూపొందిస్తున్నాం: మంత్రి పొంగులేటి

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం గడిచిన పది ఏళ్లలో రెవెన్యూ శాఖను, యంత్రాగాన్ని, వ్యవస్థను, దుర్వినియోగ పరిచిన విధానాన్ని, జరిగిన తప్పులను సరిచేసి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఈ ప్రభుత్వం తగు చర్యలకు ఉపక్రమించిందని, ఆ దిశలో పటిష్టమైన విధానాన్ని రూపొందిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో శనివారం కేరళ ప్రభుత్వ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి కె.రాజన్,

ఎంపీ సీట్లకు కాంగ్రెస్‌లో దరఖాస్తుల వెల్లువ

మొత్తం 306 మంది ఆశావహుల దరఖాస్తులు

హైదరాబాద్(జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. ఆ పార్టీ తరఫున పోటీ చేసేందుకు నాయకులు భారీగా పోటీ పడుతున్నారు. ఆశావహుల నుంచి దరఖాస్తుల స్వీకరణ గడువు

మిగతా 2లో..



ధరణిపై త్వరలో మధ్యంతర నివేదిక

సీఎం రేవంత్‌రెడ్డికి అందజేస్తాం : కోదండరెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): ధరణి పోర్టల్ ద్వారా ఉత్పన్నమైన భూ సమస్యలపై అధ్యయనం కొనసాగుతోందని ఆ కమిటీకి నేతృత్వం వహిస్తోన్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి తెలిపారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డికి

మిగతా 2లో..



ప్రభుత్వ సలహాదారుగా షబ్బీర్ బాధ్యతలు

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులైన మహమ్మద్ అలీ షబ్బీర్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని కార్యాలయంలో ప్రార్థనల అనంతరం పదవీ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ,

మిగతా 2లో..

నావికా దళం మరింత పటిష్టం

- ఐఎన్ఎస్ సంధాయక్ జాతికి అంకితం
- లాంఛనంగా ప్రారంభించిన రాజ్‌నాథ్ సింగ్

2లో

రాహుల్ న్యాయ యాత్ర ప్రజాసంక్షేమం కోసమే

- **మోడీని ఓడిస్తేనే ప్రజలకు మేలు**
- **ఢిల్లీ సభలో మల్లికార్జున ఖర్గే పిలుపు**

నయూఢిల్లీ(జనంసాక్షి): మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకే రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఒకవేళ ఈ పోరాటం విఫలమైతే మోదీ ప్రభుత్వ హయాంలో ప్రజలకు కష్టాలు తప్పవన్నారు. పార్టీలో ఏఒక్కరూ తీసుకోని సాహసోపేత నిర్ణయం రాహుల్ తీసుకున్నారని కొనియాడారు. ఈమేరకు తూర్పు దిల్లీలో జరిగిన 'న్యాయ్ సంకల్ప్ సమ్మేళన్' ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. యువత, మహిళలు, రైతులు, పేదలకు న్యాయం జరగాలన్న ఉద్దేశంతో రాహుల్ భారత్ జోడో న్యాయ్ యాత్ర చేపట్టారని ఖర్గే అన్నారు. ప్రతికూల, శీతల వాతావరణంలో ఈ యాత్ర కొనసాగుతోందన్నారు. భాజపా అన్యాయాలకు వ్యతిరేకంగా ఈ పోరాటం అని చెప్పారు. 'ప్రజాస్వామ్యాన్ని, దేశ రాజ్యాంగాన్ని రక్షించడానికి కాంగ్రెస్ చేస్తున్న ఈ పోరాటానికి మద్దతు ఇవ్వకపోతే మోదీకి బానిసలుగా మిగిలిపోవాల్సి ఉంటుంది' అని ఖర్గే అన్నారు. యువతకు ఉద్యోగాలు, నల్లధనం

మిగతా 2లో..

నేడు కేబినెట్ భేటీ

ముఖ్యమంత్రి రేవంత్ అధ్యక్షతన సమావేశం

అసెంబ్లీ సమావేశాలు, హామీలపై చర్చించే ఛాన్స్

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ కేబినేట్ భేటీ ఆదివారం సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పలు పనులతో పాటు, వచ్చే అసెంబ్లీ సమావేశాలపై భేటీలో చర్చించనున్నారు. అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. అలాగే వివిధ శాఖల్లో గత ప్రభుత్వంపు అవినీతిపైనా చర్చించేందుకు అవసరమైన సమాచారాన్ని సేకరించి పెట్టనున్నారు.

మిగతా 2లో..

ఝార్ఖండ్‌లో రేపు అవిశ్వాస పరీక్ష

బల పరీక్ష కోసం హాజరుకు హేమంత్ సొరెన్‌కు కోర్టు అనుమతి



రాంచీ(జనంసాక్షి): ఝార్ఖండ్ రాష్ట్రంలో చంపయీ ప్రభుత్వం కొలువుదీరింది. శుక్రవారం ఉదయం రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా చంపయీ సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ప్రమాణ స్వీకారం అనంతరం పది రోజుల్లో ఆయన అసెంబ్లీలో తన బలాన్ని నిరూపించుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యం

మిగతా 2లో..

రెవెన్యూ వ్యవస్థ పటిష్టం చేస్తాం

ఆ రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ కార్యదర్శి సాంబశివరావ్, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ కూడా పాల్గొన్నారు. కేరళ రాష్ట్రంలో అమలవుతున్న హౌసింగ్ స్కీమ్‌తో పాటూ రెవెన్యూ విభాగం పనితీరు, వాటి వివరాలను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటూ అభివృద్ధి సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించడంలో రాష్ట్ర రెవెన్యూ యంత్రాంగం పాత్ర కీలకమైనదని, అదే విధంగా ప్రభుత్వానికి ప్రజలకు రెవెన్యూ శాఖ వారధిగా ఉంటుందని ఈ విభాగం సమర్థవంతంగా పనిచేసినప్పుడే ప్రజలకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు, అకాంక్షలు నేరవేరి ప్రభుత్వం కోరుకున్న ఫలితాలు లభిస్తాయని, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు.

ఎంపీ సీట్లకు కాంగ్రెస్‌లో దరఖాస్తుల వెల్లువ

శనివారం సాయంత్రంతో ముగిసింది.మొత్తం 306 అప్లికేషన్లు వచ్చాయని పార్టీ వర్గాలు వెల్లడించాయి. చివరి రోజు కావడంతో.. ఇవాళ ఒక్కరోజే 166 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఖమ్మం నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి నందిని, భువనగిరి నుంచి పీసీసీ ఉపాధ్యక్షురాలు బంద్రు శోభారాణి, సికింద్రాబాద్ సీటు కోసం డాక్టర్ రవీందర్ గౌడ్, వేణుగోపాల్ స్వామి, పెద్దపల్లి నుంచి గడ్డం వివేక్ కుమారుడు గడ్డం వంశీ, వరంగల్ నుంచి మోత్కుపల్లి నర్సింహులు, మహబూబాబాద్ నుంచి విజయాబాయ్ తదితరులు దరఖాస్తు చేసిన వారిలో ఉన్నారు..

ధరణిపై త్వరలో మధ్యంతర నివేదిక

మధ్యంతర నివేదిక ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇప్పటికే వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లతో సమావేశమై.. క్షేత్రస్థాయిలో తలెత్తిన సమస్యలపై అభిప్రాయాలు తీసుకున్నట్టు పేర్కొన్నారు. ధరణి కారణంగా వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన 35 మాడ్యూల్స్‌ను పరిశీలించినట్లు తెలిపారు. పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినప్పటికీ అధికారాల బదలాయింపు, పాటించాల్సిన మార్గదర్శకాల గురించి ఎక్కడా ప్రస్తావించలేదన్నారు. అందుకే అధికారులు సమస్యలు పరిష్కరించలేక పోతున్నారన్నారు.

నేడు తెలంగాణ కేబినెట్ భేటీ

ఈ క్రమంలో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి తొలి బడ్జెట్ సమావేశాలు నిర్వహణకు సిద్ధమవుతున్నారు. ఈ నెల ఎనిమిదో తేదీ నుంచి బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నట్టు చెబుతున్నారు. అంతకుముందు ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. ఈ మంత్రి వర్గ సమావేశంలో ఎన్నికల్లో ఇచ్చిన పలు కీలక హామీలపై చర్చించడంతోపాటు అమలుకు నిర్ణయం తీసుకునే అవకాశముంది. వీటిలో రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేసే అంశాలపై మంత్రివర్గంలో చర్చించనున్నారు. ఈ రెండు పథకాలతోపాటు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుక దోహదం చేసినవిగా భావిస్తున్న మరో రెండు, మూడు పథకాలపై మంత్రి వర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే చాన్స్ ఉంది. కేబినెట్ భేటీలో చర్చించాల్సిన అంశాలపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి కసరత్తు చేస్తున్నారు. ఈ నెల ఎనిమిదో తేదీ నుంచి ఈ సమావేశాలు ఉండనున్నాయి. తొలి ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం ఉంటుంది. తొమ్మిదో తేదీన గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ జరగనుంది. పదో తేదీన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. 12 నుంచి ఐదు రోజులపాటు సమావేశాలు నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటైన తరువాత తొలిసారి బడ్జెట్ సమావేశాలను నిర్వహించనున్నారు. ఈ సమావేశాల్లో ప్రధాన పార్టీల నాయకులు వ్యవహారశైలి, వాడి, వేడి చర్చ జరిగే అవకాశముందని అంతా భావిస్తున్నారు. అసెంబ్లీకి ఎన్నికైన తరువాత గురువారం ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. నెల రోజులు కిందట నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో ఆయన పాల్గొనలేదు. సర్జరీ తరువాత కేసీఆర్ కోలుకోవడంతోపాటు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం కూడా చేసిన నేపథ్యంలో.. ఆయన బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనే అవకాశముందని చెబుతున్నారు. మరోవైపు ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఎండగడతామని ఇప్పటికే బిఆర్ఎస్ నేతలు ప్రకటించారు. ఈ క్రమంలో వారు కూడా ఎదురుదాడి చేసేందుకు వివిధ అంశాలపై సిద్ధం అవుతున్నారు.

ఝార్ఖండ్‌లో రేపు అవిశ్వాస పరీక్ష

లోనే రేపు బలపరీక్షకు వెళ్లనున్నట్లు జార్ఖండ్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ గులామ్ అహ్మద్ మీర్ శనివారం తెలిపారు.అదే రోజు నుంచే అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. రెండు రోజులపాటు జరిగే ఈ అసెంబ్లీ సెషన్‌లో భాగంగా తొలిరోజు బలపరీక్ష ఉంటుందని ఆయన వెల్లడించారు. బలపరీక్ష వరకూ ఎమ్మెల్యేలు చేజారకుండా కాపాడుకుంటున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లో సురక్షిత ప్రాంతంలో వారిని ఉంచినట్లు వెల్లడించారు.కాగా, బలపరీక్ష నేపథ్యంలో ఎమ్మెల్యేలు చేజారకుండా జేఎంఎం చర్యలు చేపట్టింది. ఇందుకోసం తమకు మద్దతుగా ఉన్న ఎమ్మెల్యేలందరినీ హైదరాబాకు తరలించింది. ఝార్ఖండ్‌లోని సంకీర్ణ ప్రభుత్వానికి చెందిన ఎమ్మెల్యేలంతా శుక్రవారం మధ్యాహ్నం బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న విషయం తెలిసిందే

బల పరీక్ష కోసం హాజరుకు సోరెన్‌కు కోర్టు అనుమతి

చంపయీ సోరెన్ ముఖ్యమంత్రిగా కొత్తగా కొలువుదీరిన ఝార్ఖండ్ ప్రభుత్వం.. ఈనెల 5న బలపరీక్ష కు సిద్ధమైంది. సోమవారం నుంచి రెండు రోజులపాటు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం 'ఈడీ' కస్టడీలో ఉన్న మాజీ సీఎం హేమంత్ సోరెన్ ఈ బల నిరూపణలో పాల్గొనేందుకు వీలుగా అసెంబ్లీ సమావేశానికి హాజరయ్యేందుకు రాంచీలోని ప్రత్యేక కోర్టు అనుమతించింది. ఈమేరకు ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన అక్రమ నగదు చెలామణి చట్టం (పీఎంఎల్ఏ) న్యాయస్థానం.. శనివారం అనుమతులు జారీ చేసింది.భూ కుంభకోణానికి సంబంధించి మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న హేమంత్ సోరెన్‌ను బుధవారం 'ఈడీ' అరెస్టు చేసింది. శుక్రవారం పీఎంఎల్ఏ కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయస్థానం ఆయనకు ఐదు రోజుల 'ఈడీ' కస్టడీ విధించింది. మరోవైపు.. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల్లో తొలిరోజే బల నిరూపణకు జేఎంఎం నేతృత్వంలోని సంకీర్ణ కూటమి సిద్ధమైనట్లు మంత్రి అలంగీర్ వెల్లడించారు. శాసనసభలో మొత్తం 81 మంది ఎమ్మెల్యేలు ఉండగా.. జేఎంఎం నేతృత్వంలోని కూటమికి 48 మంది సభ్యుల బలం ఉంది. వీరిని కాపాడుకునే యత్నంలో భాగంగా 40 మంది ఎమ్మెల్యేలను ఇప్పటికే హైదరాబాద్‌కు తరలించారు.

భారత నావికా దళం మరింత పటిష్టం

- ఐఎన్ఎస్ సంధాయక్ జాతికి అంకితం

- లాంఛనంగా ప్రారంభించిన రక్షణమంత్రి రాజ్‌నాథ్

విశాఖపట్నం(జనంసాక్షి): భారత నావికాదళం రోజురోజుకూ మరింత పటిష్టంగా మారుతుందని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. హిందూ మహాసముద్రం, ఇండియన్ పసిఫిక్ ప్రాంతంలో ఏదైనా సంభవిస్తే, మొదటగా స్పందించేది మన ఇండియన్ నేవీ అని వెల్లడించారు. విశాఖపట్నంలో పర్యటిస్తున్న సందర్భంగా ఐఎన్ఎస్ సంధాయక్ ను రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితమిచ్చారు. నావల్ డాక్‌యార్డ్‌లో రాజ్‌నాథ్ సింగ్ ఐఎన్ఎస్ సంధాయక్‌ను శనివారం ప్రారంభించారు. అనంతరం రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఇండియన్ నేవీ సామర్థ్యాన్ని, వాటి ప్రతిభను, ధైర్య సాహసాలను మెచ్చుకున్నారు. హిందూ మహాసముద్రం, ఇండో పసిఫిక్ ప్రాంతంలో భారత నావికాదళం ఇప్పుడు మరింత పటిష్టంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కెప్టెన్ ఆర్.ఎం.థామస్ సంధాయక్ నౌకకు కమాండింగ్ అధికారిగా వ్యవహరించనున్నారు.ప్రపంచ వాణిజ్యం గురించి చెప్పాలంటే.. హిందూ మహాసముద్రం ఎప్పటికీ ప్రధాన కేంద్రంగా, హాట్‌స్పాట్‌గా పరిగణిస్తారని పేర్కొన్నారు. హిందూ మహాసముద్రంలో గల్ఫ్ ఆఫ్ ఏడెన్, గల్ఫ్ ఆఫ్ గినియా చౌక్ పాయింట్లు ఉన్నాయి.

'నయీం డైరీ'ని ఓపెన్ చేస్తారా..?

తదనంతరం అధికారుల అండ, రాజకీయ నేతల ప్రోద్బలంతో హత్యలు, బెదిరింపులు, కబ్జాలు, కిడ్నాప్‌లకు పాల్పడి నేరాల్లో రాటుదేలాడు. విప్లవ సానుభూతిపరులైన ఈదన్న, బెల్లి లలిత, పురుషోత్తం, ఆజం అలీ, లలిత బంధువుల హత్యలతో మొదలుపెట్టి కొనాపురి సాంబశివుడు, రాములు దాకా వివిధ సందర్భాల్లో అనేకమందిని తన ముఠా సభ్యులచే నరికి చంపించాడు. రాజకీయ నేతలు, రియల్ ఎస్టేట్ గ్రూప్ తగాదాల్లో తల దూర్చాడు. ఉమ్మడి రాష్ట్రంలో అనేకమంది నేతల మద్దతు లభించడం, ఆగడాలు మితిమీరిపోవడంతో ఆగస్ట్ 8, 2016న షాద్‌నగర్‌లో హంతమయ్యాడు.

న్యాయ విచారణకు డిమాండ్లు

నయీం కేసులో తుది అంకం అతడి మరణంతోనే ముగిసినప్పటికీ అతడి దారుణాలు సశేషంగానే ఉండిపోయాయి. ఆ రౌడీ చేతిలో నిలువునా నలిగిపోయిన బాధితులకు సరైన న్యాయం జరగలేదనే వాదనలు ఇంకా కొనసాగుతున్నాయి. దౌర్జన్యంగా గుంజుకున్న భూములు, ఆస్తులను గత సర్కారు బాధితులకు పూర్తిస్థాయిలో అప్పగించలేకపోయింది. అతనితో అంటకాగిన అధికారులకూ సరైన శిక్షలు పడలేదు. ముసుగు నేతలనూ బహిర్గతపరచలేదు. స్వాధీనం చేసుకున్న ఆస్తుల లెక్క లోగుట్టు పెరుమాళ్లకే ఎరుక. నయీం చేతిలో ఉండిపోయిన వందలాది ఎకరాల భూముల చిట్టానూ, అతడి నేర సామ్రాజ్య విస్తరణనూ బయటపెట్టాల్సి వుంది. తెలంగాణ, ఏపీలో అతడిని ప్రోత్సహించినవారిని ప్రజా కోర్టులో నిలబెట్టాల్సిన అవసరం ఎంతైనా పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు. వ్యవస్థీకృత లోటుపాట్లు, అంటకాగిన 'అధికార' యంత్రాంగం బలహీనలు న్యాయ విచారణ చేపడితేనే బహిర్గతమయ్యే అవకాశాలున్నాయి. తెలంగాణలో గతంలో జరిగిన లోటుపాట్లపై ఒక్కో దానిపై దృష్టిసారించిన రేవంత్ రెడ్డి సర్కారు.. నయీం కేసు విషయంలోనూ న్యాయబద్ధంగా ముందుకెళ్లాల్సిన అవశ్యం ఎంతైనా ఉంది..!

ఉర్స్‌ఉత్సవాలలో చాదర్ సమర్పించిన మంత్రి కొండ సురేఖ

వరంగల్(జనంసాక్షి): వరంగల్ నగరంలోని ప్రసిద్ధి గాంచిన ఉర్స్ కరీంబాద్ లో గల హజరత్ మాషుఖ్ రబ్బాని 468 ఉర్స్ ఉత్సవాలలో శనివారం మంత్రి కొండ సురేఖ పాల్గొని చాదర్ సమర్పించారు. రెండోరోజు శనివారం దర్గా పీఠాధిపతి హజ్రత్ ఉబెద్ బాబా నవీద్ బాబా సాహెబ్ ఆధ్వర్యంలో దర్గా ప్రాంగణంలో శిష్యులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.రాత్రి ముషాయరా ప్రముఖ గాయకులతో ఖవ్వాలి కచేరి ఘనంగా జరిగింది. గాయకులు ఒకరి కొకరు పోటీలు పడి హజరత్ గారి గుణగణాల గురించి గానం చేస్తుండగా భక్తులు తన్మయనులై ఆలకించారు. దర్గా ప్రాంగణం రంగురంగుల విద్యుత్ దీపాలతో మెరిసిపోతున్నది. స్థానికులే కాకుండా ఇతర జిల్లాలు రాష్ట్రాల నుండి ప్రాంతాల నుండి కూడా భక్తులు తండోపతండలుగా తరలివచ్చారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూహజ్రత్ సయ్యదన మశూక్ రబ్బాని రహ్మతుల్లాహ్ అలై వారి 468 వ ఊరూస్ వేడుకలకు భారత దేశం నలు మూలాల నుండి వచ్చిన భక్తులతో దర్గాహ్ ప్రాంగణం పరిసర ప్రాంతాలు జనసముద్రంగా మారాయని . తెలంగాణా లోని అత్యంత ప్రాధాన్యత కలిగిన ఊరూస్ జాగీర్ దర్గాహ్ ఒకటని . నేటికీ సుమారు 500 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతానికి వచ్చిన హజ్రత్ సయ్యదన మశూక్ రబ్బాని రహ్మతుల్లాహ్ అలై ఇక్కడి ప్రజల మనసుల్లో ఒక ఆత్మీయ

స్థానాన్ని ఏర్పరుచుకున్నారని అన్నారు . వారి జీవన విధానం , వారి మాట తీరు , ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం లో వారు చూపే ఔదార్యం , వారి భక్తి తత్పరతతో బాటు వారి మహిమలను చూసిన ప్రజలు తమ కష్టాలను హజ్రత్ సయ్యదన మశూక్ రబ్బాని రహ్మతుల్లాహ్ అలై వారికి చెప్పుకొనే వారని . ఈ రకంగా వారు తమ సమస్యలకు సమాధానం అక్కడ పొందేవారని. భౌతికంగా వారు ప్రపంచాన్ని వదిలి వెళ్ళిన తరువాత కూడా వారి పవిత్ర సమాధి నుండి మహిమలు వెలువడుతూనే ఉన్నాయన్నారు . వీరి వంశజులు పీఠాధిపతి నవీద్ బాబా ఒబేదూ బాబా నయీ గడి నుండి గంధాన్ని తీసుకొని వచ్చి పవిత్ర సమధికి లేపనం చేసే కార్యక్రమం శుక్రవారం జరిగింది . వేలాది మంది ఈ సందర్ వేడుకలో పాల్గొన్నారు . ఫకీర్ల విన్యాసాలు ఒళ్ళు గగుర్పొడిచేలా ఊరేగింపు లో సాగాయి అంతకు ముందు దేశం లో ని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఇస్లాం ధార్మిక పండితుల సభ జరిగింది . ఇందులో హజ్రత్ సయ్యదన మశూక్ రబ్బాని రహ్మతుల్లాహ్ అలై వారి జీవన విధానం గురించి వక్తలు మాట్లాడారు . అన్న దాన కార్యక్రమం జరిగింది . రాష్ట్ర ప్రముఖులు జిల్లా ప్రముఖులు రాజకీయనాయకులు అధికారులు అసంఖ్యాకంగా పాల్గొన్నారు . రాష్ట్ర ప్రభుత్వం దర్గాహ్ ను విద్యుద్దీపాలతో అలంకరించడమే కాకుండా , అన్నీ వసతులను ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చక్కటి ఏర్పాట్లు చేశారు . నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పారిశుద్ధ పనులు తాగునీరు ఆరోగ్య శిబిరం ఏర్పాట్లు జరిగాయి . పోలీసులు చక్కటి భద్రత ఏర్పాట్లు చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ షేక్ రిజవాన్ బాషా, అడిషనల్ కమిషనర్ ఆనిస్ ఉర్ రషీద్, డిసిపి అబ్దుల్ బారి తదితరులు పాల్గొన్నారు.

అటకెక్కిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు

వనపర్తి జిల్లా టిఆర్ఎస్ నాయకులు షేక్ జహంగీర్

జనంసాక్షి:అనారోగ్యం బారిన పడి ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకొని ఆ బిల్లులన్నీ జత చేసి ప్రభుత్వానికి సమర్పించుకుంటే కొద్దిగా గొప్ప వచ్చే డబ్బులకు సంబంధించిన సీఎంఆర్ చెక్కులు దాదాపుగా రాష్ట్రం మొత్తం వేల సంఖ్యలో పెండింగ్లో ఉన్నాయని వనపర్తి జిల్లా టిఆర్ఎస్ నాయకులు షేక్ జహంగీర్ తెలిపారు. ఈ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలల కాలం గడుస్తున్న చెక్కులు రెడీగా ఉన్నా కేవలం రాజకీయ కారణాలచే ఈ చెక్కుల పంపిణీ జరగడం లేదన్నారు. పేదలకు అందాల్సిన ఆర్థిక సాయం రాష్ట్ర మొత్తం అందకపోవడంతో పేదలు ఈ సీఎంఆర్ఎఫ్ చెక్కులకొరకు ఎదురుచూస్తున్నారు. దాదాపు రాష్ట్రం మొత్తం రూ.350 కోట్లు పేదల ఆర్థిక సాయం ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది.కేవలం రాజకీయ కారణాలచే ఈ చెక్కుల పంపిణీ ప్రభుత్వం చేయకపోవడం. చాలా బాధాకరం ఈ చెక్కుల పంపిణీకి సంబంధించి దాదాపు 80 వేల మంది పేదలు ఈ చెక్కుల కొరకు ఎదురుచూపు చూస్తున్నారు కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి పేదలకు ఈ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కేవలం రాజకీయ కారణాలచే పేదలకు ఈ చెక్కులు ప్రభుత్వం పంపిణీ చేయకపోవడం చాలా బాధాకరం.ఈ చెక్కుల పంపిణీకి సంబంధించివనపర్తి నియోజకవర్గానికి సంబంధించిన పేదలకు 2000 చెక్కులు పెండింగ్లో ఉండడం బాధాకరం.దాదాపు రాష్ట్రంలో80 వేల మంది పేదలు ఈ చెక్కుల కొరకు ఎదురుచూపు చూస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి పేదలకు ఈ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ సలహాదారుగా షబ్బీర్ బాధ్యతలు

అభినందించిన మంత్రులు జూపల్లి, పొంగులేటి

బీసీ, మైనారిటీ సంక్షేమ సలహాదారుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన షబ్బీర్‌ను రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణ రావు, బీసీ కమిషన్ చైర్మన్ కఅష్ణ మోహన్ రావు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.షబ్బీర్‌ను కలిసిన వారిలో న్యూ ఢిల్లీలో ప్రభుత్వ సలహాదారు మల్లు రవి, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఉమర్ జలీల్, గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి నవీన్ నికోలస్, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

రాహుల్ నాయ్య యాత్ర ప్రజాసంక్షేమం కోసమే

మోడీని ఓడిస్తేనే ప్రజలకు మేలు

ఢిల్లీ సభలో మల్లికార్జున ఖర్గే పిలుపు

వెనక్కి రప్పిస్తామంటూ బూటకపు హామీలతో మోదీ గ్దదెనెక్కారని ఖర్గే విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడమే మోదీ గ్యారెంటీ అని ఎద్దేవా చేశారు. ఆ పార్టీకి వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడితే.. కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షానికి చెందిన 411 మంది శాసనకర్తలపై కేసులు పెట్టి.. భాజపా జైలుకు పంపిందన్నారు. విపక్ష పార్టీ ఎమ్మెల్యేలపై కేసులు పెట్టి ఆయా రాష్ట్రాల్లో అధికారం చేపడుతోందని దుయ్యబట్టారు. ఝార్ఖండ్‌లో ఆ పార్టీ చేస్తున్న కుటిల యత్నాలు ఎంతమాత్రం ఫలించవన్నారు. ఝార్ఖండ్‌లో ఆ పార్టీ చేస్తున్న కుటిల యత్నాలు ఎంతమాత్రం ఫలించవ న్నారు.దిల్లీలో బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి నేతలు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పంజాబ్ గవర్నర్ రాజీనామా

- బన్వరిలాల్ పురోహిత్ అనూహ్య నిర్ణయం

న్యూఢిల్లీ(జనంసాక్షి): పంజాబ్ గవర్నర్, ఛండీగఢ్ అడ్మినిస్ట్రేటర్ బన్వరిలాల్ పురోహిత్ ఆకస్మికంగా రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలు, కొన్ని ఇతర కమిట్‌మెంట్ల రీత్యా పంజాబ్ గవర్నర్ పదవికి, ఛండీగఢ్ అడ్మినిస్ట్రేటర్ పదవికి రాజీనామా చేస్తున్నానని, తన రాజీనామాను అంగీకరించాలని ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాసిన లేఖలో పేర్కొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను ఆయన శుక్రవారంనాడు కలుసుకున్నారు. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో బీజేపీ ఇటీవల అనూహ్య విజయం సాధించింది. తక్కిన మూడు పదవులను కూడా నిలుపుకొంది. దీంతో కాంగ్రెస్-ఆప్ కూటమికి ఎదురుదెబ్బ తగిలింది. ప్రిసైడింగ్ అధికారి బ్యాలెట్ పేపర్ల ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారంటూ ఇరు పార్టీలు ఆరోపించాయి. ఈ క్రమంలో బన్వరిలాల్ పురోహిత్ రాజీనామా చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

కాంగ్రెస్ ఎంపీ సురేష్ వ్యాఖ్యలు సరికాదు

కాంగ్రెస్ నేతలపై దేశద్రోహం కేసు పెట్టాలి.

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్.

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 03 (జనంసాక్షి) : భారతదేశాన్ని విభజించాలంటూ కాంగ్రెస్ ఎంపీ డీకే సురేష్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి , ఎంపీ బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతలకు, టెర్రరిస్టులకు తేడా ఏముందని అయన ప్రశ్నించారు. శనివారం కరీంగనగర్ లో మీడియాతో మాట్లాడుతూ... కాశ్మీర్ ను ప్రత్యేక దేశం కావాలని టెర్రరిస్టులు, పంజాబ్ ను ఖలిస్తాన్ దేశంగా ప్రకటించాలని ఉగ్రవాదులు చెబుతున్నారని, కాంగ్రెస్ ఎంపీ సురేష్ భారత్ ను దక్షిణ దేశంగా, ఉత్తర దేశంగా విభజించాలని అంటున్నడు మరి వాళ్లకు, వీళ్లకు తేడా ఏమిటన్నారు. గతంలో రాహుల్ గాంధీ సైతం భారతీయుడిగా చెప్పుకునేందుకు సిగ్గు పడుతున్నానని దేశాన్ని కించపర్చారన్నారు. ఆయన బావ రాబర్ట్ వాద్రా సైతం భారత్ దుర్బల దేశమని

భారతీయులను కించపర్చారని మండిపడ్డారు. భారత్ కు వ్యతిరేకంగా మాట్లాడే నేతలపై దేశ ద్రోహ కేసు పెట్టాలని కోరారు. భారత్ ను ముక్కలు చేయాలని కోరడం ముమ్మాటికీ దేశ ద్రోహమేనని ప్రజలంతా వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఐఎన్డీఐఏ కూటమి చీలికలు పేలికలైందని, బీహార్ సీఎం నితీష్ కుమార్ ఆ కూటమి నుండి బయటకు రావడంతోపాటు, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కాంగ్రెస్ పై చేసిన విమర్శలే ఇందుకు నిదర్శనమన్నారు. రాబోయే ఎన్నికల్లో మోదీకి పోటీగా నిలబడటం పక్కనపెడితే 40 ఎంపీ సీట్లు కూడా సాధించడం కాంగ్రెస్ కు సాధ్యం కాదని మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. అద్వానీకి భారతరత్న పురస్కారం ప్రకటించడంపట్ల హర్షం వ్యక్తం చేసిన బండి సంజయ్ బీజేపీ కార్యకర్తగా ఉన్నందుకు గర్వపడుతున్నామని తమకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నామని చెప్పారు. బీజేపీ నేతలకు పద్మభూషణ్ అవార్డులను ప్రధానం చేస్తున్నారనే ప్రచారాన్ని ఖండించారు. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా వివిధ రంగాల్లో సేవ చేసిన వారికి పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా పద్మ అవార్డులు ఇచ్చిన ఘనత బీజేపీదేనన్నారు. గతంలో పైరవీలు చేసుకునే వారికే అవార్డులు వచ్చేవని మోదీ హయాంలో పైరవీలు, అవినీతికి తావులేకుండా నిష్ణాతులైన వారికే అవార్డులు వరిస్తున్నాయని, ఎంతోమంది పేదలకు అవార్డులు దక్కడమే ఇందుకు నిదర్శనమన్నారు.

భాజాపా అగ్రనేత అద్వానీకి భారతరత్న

'అద్వాణీజీని భారతరత్న పురస్కారంతో గౌరవించనున్నాం. ఆయనతో ఫోన్‌లో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపానని అన్నారు. ఈ తరానికి చెందిన గొప్ప రాజనీతిజ్ఞులలో ఆయన ఒకరు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. క్షేత్రస్థాయి నుంచి జీవితాన్న ప్రారంభించి.. ఉప ప్రధానిగా దేశానికి సేవ చేశారు. పార్లమెంటర్‌లో ఆయన అనుభవం మనకు ఎన్నటికీ ఆదర్శప్రాయం. అద్వాణీజీ సుదీర్ఘ రాజకీయ జీవితం నుంచి మనం ఎన్నో నేర్చుకోవచ్చు. జాతి ఐక్యత, సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని పెంపొందించే దిశగా అసమాన కృషి చేశారు. ఆయనకు ఈ పురస్కారం దక్కడం సంతోషంగా ఉంది. ఆయనతో కలిసి మాట్లాడే అవకాశం రావడం, ఆయన నుంచి నేర్చుకోవడం నా అదృష్టంగా భావిస్తా' అని ప్రధాని రాసుకొచ్చారు. ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. బీజేపీ కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీకి దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' ప్రదానం చేయనున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేయడం చాలా సంతోషంగా ఉందని ఎక్స్ వేదికగా ఆయన తెలిపారు. ' భారతరత్న గౌరవం అందుకోబోతున్న ఎల్‌కే అద్వానీతో నేను మాట్లాడి అభినందనలు తెలిపాను. మన కాలంలో అత్యంత గౌరవనీయులైన రాజనీతిజ్ఞులలో ఆయన ఒకరు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైనది. అద్వానీ జీవితంలో క్షేత్రస్థాయిలో పని చేయడం మొదలుపెట్టి ఉప ప్రధానమంత్రిగా దేశానికి సేవ చేసే అత్యున్నత స్థాయికి ఎదిగారు. మన హోంమంత్రిగా కూడా సేవలు అందించారు. పార్లమెంట్‌లో ఆయన అడుగులు ఎల్లప్పుడూ ఆదర్శప్రాయ మైనవి, గొప్ప దూరదృష్టితో నిండి ఉన్నాయి' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఎల్‌కే అద్వానీకి భారతరత్న అవార్డును ప్రదానం చేయడం తనకు చాలా భావోద్వేగభరితమైన క్షణమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఎల్‌కే అద్వానీతో ఉన్న రెండు ఫొటోలను ప్రధాని షేర్ చేశారు. అద్వానీ దశాబ్దాల పాటు ప్రజా జీవితంలో పారదర్శకత, సమగ్రతతో సేవలు అందించారని కొనియాడారు. తిరుగులేని నిబద్ధత, రాజకీయ నైతికతలతో ఆదర్శప్రాయమైన ప్రమాణాలను నెలకొల్పారని ప్రధాని మోదీ ప్రశంసించారు. జాతీయ ఐక్యత, సాంస్కృతిక పునరుజ్జీవనం కోసం ఆయన అసమానమైన కృషి చేశారని ప్రశంసల జల్లు కురి

పార్లమెంట్‌లో తెలంగాణవాణి విన్పించాలంటే

బీఆర్ఎస్సే గెలవాలి

బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 03 (జనం సాక్షి) : పార్లమెంటులో తెలంగాణ గొంతు బలంగా వినిపించాలంటే రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక పార్లమెంటు స్థానాలను గెలిపించుకోవాలని రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని బహదూర్ పల్లి మేకల వెంకటేశం గార్డెన్‌లో శనివారం ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద అధ్యక్షతన ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల కార్యకర్తల సన్నాహక సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచిన కేపి వివేకానందకు, భారీ మెజార్టీ కట్టబెట్టిన ఓటర్లకు , కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. అమలు సాధ్యం కానీ మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో గెద్దెనెక్కిందని విమర్శించారు. వంద రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ప్రతిపక్ష పార్టీగా బిఆర్ఎస్ పార్టీ అన్ని వేదికల మీద ప్రభుత్వాన్ని నిలదీయడానికి సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులను విమర్శించడమే తప్ప పాలనపై దృష్టి పెట్టింది లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన 50 రోజులలోనే ప్రజల లలో వ్యతిరేకత ప్రారంభమైందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద లు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మేయర్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్లు, నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ,జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పదవుల కోసం పాకులాడదు

- ప్రజల సమస్యలపై పోరాడే పార్టీ
- మళ్లీ అధికారంలోకి వచ్చేలా కేసీఆర్ ప్రణాళికలు
- కాంగ్రెస్ పార్టీపై ప్రజలు అసహనంతో ఉన్నారు
- కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

హుజూరాబాద్, ఫిబ్రవరి 3 (జనం సాక్షి) : బిఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అని, ప్రజల సమస్యలపై పోరాడటం తప్ప పదవుల కోసం ఆరాటం లేదని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. హుజురాబాద్‌లోని సాయి రూప గార్డెన్‌లో శనివారం ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాజకీయంలో గెలుపు ఓటములు సహజమన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాజకీయంగా ఓడిపోయినప్పటికీ కేసీఆర్ మాత్రం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలకు నోచుకోని హామీలు ఇచ్చి ఇప్పుడు ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. గెలిచి రెండు నెలలు కాకముందే కాంగ్రెస్ పార్టీ విధానాలతో ప్రజలు విసిగిపోతున్నారని, ఆ పార్టీపై ప్రజలంతా అసహనంగా ఉన్నారని ఆయన అన్నారు. ఓటమి తర్వాత కెసిఆర్ ప్రణాళిక బద్ధంగా పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చేలా చర్యలు చేపడుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని ఉద్యమ సమయంలోనే అనగదొక్కాలని చూసిన పార్టీలు తెలంగాణలో కనుమరుగయ్యాయని, కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసిన బిఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజల నుంచి దూరం చేయలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పదవులను తృణపాయంగా వదిలేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని, పార్లమెంట్ లో ఇద్దరం ఎంపీలం ఉండి తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాక ముందు రాష్ట్రంలో 7778 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యేదని, తెలంగాణ రాష్ట్రం వచ్చాక విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు నిర్మాణం చేసి పదేళ్ళలో 26000ల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడం జరిగిందని, దేశంలోనే వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. గత ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు 50వేల మెజారిటీ ఇచ్చారని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా భారీ మెజారిటీ ఇచ్చి ఆశీర్వదించాలని అన్నారు. ఈ సమావేశంలో హుజురాబాద్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జడ్పీ చైర్పర్సన్ కనుమల్ల విజయ, టూరిజం డెవలప్మెంట్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, జమ్మికుంట చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, నియోజకవర్గంలోని ఎంపీటీసీలు,జడ్పీటీసీలు,సర్పంచులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎవరు అధైర్య పడొద్దు మళ్లీ మన ప్రభుత్వమే వస్తుంది : హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హుజురాబాద్ నియోజకవర్గం లో మెజారిటీ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని ఎవరికి ఏ సమస్య వచ్చిన స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదని ఎవరు అధైర్యపడవద్దని త్వరలోనే తిరిగి మన పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే ప్రభుత్వం నిలకడ పై పూర్తి విశ్వాసం లేదని ఆయన మాటల్లోనే అర్థమవుతుందని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలులో పూర్తిస్థాయిలో విఫలమై ప్రజల విశ్వాసాన్ని కోల్పోతారని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ సమిష్టిగా కృషి చేసి బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో అన్ని పార్లమెంట్ స్థానాలు గెలిచేలా క్రిష్ చేయాలన్నారు.

ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కృషి

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి, ఫిబ్రవరి 3 (జనంసాక్షి) : మెట్ పల్లి ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ ఏ ఇస్లామియా అధ్యక్షుడు ఖుతుబొద్దిన్ పాష ఆధ్వర్యంలో కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కు వినతి పత్రం అందజేశారు.పట్టణంలో పెండింగ్ లో ఉన్న ఉర్దూ మీడియం పాఠశాల, షాదిఖానా, వెల్లుల్ల రోడ్ లోని ఖబ్రస్థాన్, వెంకట్రావుపేట్ లోని ఈద్గా, పట్టణంలోని మసీదులలో అభివృద్ధి పనులు చేపట్టాలని, ముస్లిం మైనార్టీల ఆర్థిక అభివృద్ధి కోసం సబ్సిడీ రుణాలు మంజూరు చేయించాలని కోరారు. ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపడతామని, ముస్లింల ఆర్థిక అభివృద్ధి కోసం సబ్సిడీ రుణాలు అందజేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా షేక్ సాదక్, సాజిద్, జావిద్ నయుం, అజార్, అప్రోజ్ రహూఫ్ అలీమ్, యూసుఫ్, తోఫిక్, వాజిద్, మసూద్ అలీ, లాలా,మజీద్, తదితరులు పాల్గొన్నారు.

పదవికి మాజీలం.. కానీ ప్రజా సేవకు కాదు..

- వేములవాడ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 (జనంసాక్షి) : పదవులకు మాత్రమే మాజీలమని..ప్రజాసేవకు కాదని వేములవాడ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రమేష్ చెన్నమనేని అన్నారు. శనివారం ఆయన పుట్టినరోజు సందర్భంగా సంగీత నిలయంలో బారస నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను నాలుగు సార్లు ప్రజలందరి సహకారంతో ఎమ్మెల్యేగా గెలిచానని అన్నారు. ప్రజాస్పందన ఎలా ఉన్నది, ప్రజలు ఏమి ఆలోచిస్తున్నారు,వారి ఆందోళన ఏమిటి అని తెలుసుకొని నాయకులు,ప్రజా ప్రతినిధులు వారికి భరోసా ఇవ్వాలని కోరారు. భవిష్యత్తులో తొందరపడి ఎటువంటి నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ప్రజాసేవ అంటే రెండు మూడు అక్షరాలు కాదని, పదవికి మాజీలం కానీ ప్రజాసేవకు కాదన్నారు. ప్రజాసేవను అప్పటికన్నా ఇప్పుడే రెండింతలు చేయగలు గుతానన్నారు. ఈ సందర్భంగా వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు,నాయకులు మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధిలో మీ పాత్ర వెలకట్టలేనిదని ఎన్నో అభివృద్ధి ఫలాలు మీ ద్వారా ప్రజలకు అందాయని ఈ ప్రాంతానికి ఇంకా మీ సేవలు అవసరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేములవాడ సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ లు జిందం కళా చక్రపాణి, రామతీర్థపు మాధవి రాజు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గొర్రెలైనా ఇవ్వండి.. డబ్బులైనా తిరిగిచ్చేయండి

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి): కురుమ, యాదవులు గొర్రెల యూనిట్ల కోసం డీడీలు కట్టి ఏళ్లు గడుస్తున్నా గొర్రెలు ఇవ్వడం లేదని ఇస్తే గొర్రెలు ఇవ్వడి లేదా డబ్బులు తిరిగి ఇవ్వాలని ఆ సంఘం జిల్లా నాయకుడు సత్య యాదవ్ డిమాండ్ చేశారు. డీడీ రూపంలో కట్టిన 43,750/- రూపాయలకు బదులుగా ప్రభుత్వం ఇస్తున్న యూనిట్ ప్రకారం 1,75,000/- రూపాయలు అయిన ఇవ్వండనీ అన్నారు.శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం యాదవ సోదరులకు గొర్రెల పంపిణీ పథకం వెంటనే ప్రారంభించాలని గత ప్రభుత్వంలో జిల్లా వ్యాప్తంగా 8 వెయిల మంది లభిదారులు డీడీలు కట్టగా,12 వందల లభిదారులకు మాత్రమే గొర్రెల యూనిట్లు పంపిణీ చేసింది, ఇంకా జిల్లా వ్యాప్తంగా దాదాపు 6 వెయిల మంది లభిదారులకు గొర్రెల యూనిట్లు ఇవ్వాల్సి ఉందని, అంటే దాదాపుగా 26 కోట్ల రూపాయలు ప్రభుత్వం దగ్గరా ఉన్నాయని, అప్పులు చేసి ఇబ్బందుల్లో కూరుకుపోయిన యదవులకు ఎలక్షన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని యాదవ కురుమ సోదరులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తూ, వెంటనే స్పందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, వివిధ మండలాల ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు

కేరళ రెవెన్యూ శాఖ మంత్రితో పొంగులేటి భేటీ

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 03(జనంసాక్షి) : కేరళ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి రాజన్, ప్రిన్సిపల్ సెక్రెటరీ సాంబశివరావులతో శనివారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు ధరణికి సంబంధించిన పలు అంశాలపై తో పాటు భూమాత పోర్టల్ ఏర్పాటులో చేపట్టవలసిన పలు కీలక అంశాలపై చర్చించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భూ సంబంధిత సమస్యల పరిష్కారాల కోసం అనువైన సాంకేతిక పద్ధతులపై వారు సుదీర్ఘంగా చర్చించారు.

మహమ్మద్ అలీ షబ్బీర్‌కు ముజీవ్ శుభాకాంక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 3 (జనంసాక్షి) : టీఎన్జీవోస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ఎమ్.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీస్ ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైన మహమ్మద్ అలీ షబ్బీర్‌ని సాదరంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ వర్గానికి న్యాయం చేసి ఏకైక వ్యక్తి మహమ్మద్ అలీ షబ్బీర్ అని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిజాముద్దీన్, మిత్రులు ఉస్మాని అలీ ఉస్మాని, మొహమ్మద్ జమాల్, రామకృష్ణారెడ్డి, రోహిత్ పాల్గొన్నారు.

ఐవీఎఫ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ల పంపిణీ

హైదరాబాద్, ఫిబ్రవరి 3 (జనంసాక్షి) : హైదరాబాద్, నాగోల్ ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంప్ కార్యాలయంలో ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని నాగోల్ డివిజన్ కి చెందిన ఇద్దరు మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త చేతుల మీదుగా నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన ఎల్.సరితకు, లింగాయత్‌కు చెందిన యూ.సరితలకు ఉచితంగా కుట్టు మిషన్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో.. అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ మహిళా విభాగం జనరల్ సెక్రటరీ ఐ.మంజుల, ఐవిఎఫ్ మహిళా సభ్యులు గీత, సీత, కాచం సుస్మా, జగతి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వరంగ సంస్థలో ఉద్యోగాలకు రాచబాట 'గేట్'

పటాన్‌చెరు, ఫిబ్రవరి3(జనంసాక్షి) : గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ (గేట్) అనేది ప్రతిష్టాత్మక సంస్థలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు చదవడానికి మార్గం మాత్రమే కాదు, ఇది ప్రభుత్వ రంగ సంస్థలు (పీఎస్ యూ), పరిశోధనా కేంద్రాలు, ఇతర సాంకేతిక విభాగాలలో విస్తృత శ్రేణి ఉపాధి అవకాశాలకు బాటలు వేస్తుందని హైదరాబాద్ లోని ఏస్ (ఏసీఈ) ఇంజనీరింగ్ అకాడమీ అధ్యాపకుడు ఎం. ఎం. త్రినాథ్ అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని, కెరీర్ గైడెన్స్ కేంద్రం ఆధ్వర్యంలో 'ప్రభుత్వ రంగ సంస్థలలో ఉపాధి అవకాశాలు' అనే అంశంపై శనివారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఇంజనీరింగ్ పట్టభద్రుల భవిష్యత్తును రూపొందించడంలో గేట్ ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. గేట్ నుంచి మార్కులను సాధించడం ద్వారా భారతదేశంలోని ఐఐఎసీసీ, ఐఐటీలు, ట్రిబుల్ ఐటీలు, ఎన్ఐటీల వంటి ప్రముఖ సాంకేతిక విద్యా సంస్థలలో మాస్టర్స్ (సీజీ)ని అభ్యసించడమే గాక, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగం పొందడానికి ఉపకరిస్తుందన్నారు. మనదేశంలోని ప్రధాన పీఎస్ యూలలో తాజా ఇంజనీరింగ్ పట్టభద్రులకు ఉద్యోగావకాశాలు పుష్కలంగా ఉన్నాయని, ఇక్కడ ప్రాథమిక అర్హత కోసం గేట్ తప్పనిసరి పరీక్షగా పనిచేస్తుందని చెప్పారు. దీనికి అదనంగా, భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో), భారత అంతరిక్ష సంస్థ (ఇస్రో), బాబా అణు పరిశోధనా కేంద్రం (బార్క్) వంటి నాన్-పీఎస్ యూ కేంద్ర ప్రభుత్వ సంస్థలు కూడా గేట్ స్కోర్ ల : ఆధారంగా అభ్యర్థులను నియమించుకుంటాయని త్రినాథ్ నివరించారు. అంతేకాక, గేట్ అర్హత కలిగిన విద్యార్థులకు సగటున రూ.12,400 నుంచి 28,000 వరకు ఉపకార వేతనాన్ని పలు ప్రభుత్వ రంగ సంస్థలు అందజేస్తాయన్నారు. ఔత్సాహిక ఇంజనీర్లు తమ మాస్టర్స్ డిగ్రీని భారతదేశంలో లేదా విదేశాల్లోని అత్యుత్తమ విద్యా సంస్థలలో అభ్యసించాలని త్రినాథ్ సూచించారు. గేట్-అర్హత కలిగిన విద్యార్థులు కేవలం ఒక లక్ష (స్టయిఫండ్ తీసివేసిన తరువాత) ఖర్చు చేయడం ద్వారా మనదేశంలోని అత్యున్నత విద్యా సంస్థలలో మాస్టర్స్ డిగ్రీని అభ్యసించవచ్చని, విదేశాలలో వచ్చే వేతనానికి సమానమైన మొత్తాన్ని మనదేశంలోనే పొందవచ్చని చెప్పారు. అటువంటప్పుడు విదేశీ మాస్టర్స్ కోసం 40 నుంచి 50 లక్షలు ఖర్చుచేసి అదే వేతనాన్ని పొందడం వల్ల ఒనగూనే అదనపు ప్రయోజనం ఏమిటో ప్రతిఒక్కరూ ఆలోచించాలన్నారు. ఏస్ ఇంజనీరింగ్ అకాడమీ అందించే సేవలు, శిక్షణ, స్వల్ప వ్యవధి సర్టిఫికేట్ కోర్సులను త్రినాథ్ వివరించడమే గాక, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

జడ్పీ చైర్మన్ హత్యలపై మాట్లాడటం హాస్యాస్పదం!

- పెద్దపల్లి డీసీసీ అధికార ప్రతినిధి ఇనుముల సతీష్

మంథని, (జనంసాక్షి) మంథని నియోజకవర్గంలో హత్య రాజకీయాలు గుండాగిరి దౌర్జన్యం ప్రోత్సహిస్తూ ప్రజలను, ప్రతిపక్ష నాయకులను, భయభ్రాంతులకు గురిచేసిన జెడ్పి చైర్మన్ పుట్ట మధుకు గన్ మెన్‌లు ఎందుకని డిసిసి అధికార ప్రతినిధి మంథని డివిజన్ మీడియా కన్వీనర్ ఇనుముల సతీష్ అన్నారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్‌లో మంథని ఎంపీపీ కొండా శంకర్, మంథని మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంవత్సరాల నుండి మంథని నియోజకవర్గంలో హత్యా రాజకీయాలు ప్రోత్సహిస్తూ, గుండాగిరి చేస్తూ, కోట్లల్లో ఆస్తులు కూడబెట్టుకొని అక్రమంగా భూములు సేకరించి చేసిన పుట్ట మధుకు నేడు ప్రాణ భయం ఉందనడం హాస్యాస్పదమన్నారు. నమ్మిన వారిని మోసం చేయడం వెన్నతో పెట్టిన విద్యలాగా వ్యవహరిస్తూన్నాడని అన్నారు. నమ్మిన వారిని వెన్నుపోటు పొడిచే విద్య టిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు అతనిపైననే అది ప్రయోగిస్తున్నారని అన్నారు. విశ్వాసం కోల్పోయిన జడ్పీ చైర్మన్ పైన అవిశ్వాసం పెడితే తప్పేంటి అన్నారు..?. ఆనాడు తమ నాయకుడు దుద్దిల్లా శ్రీధర్ బాబుకు వెన్నుపోటు పొడిచిన విషయం గుర్తు లేదా అని అన్నారు. మంథని లో టిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పుట్ట మధు మాట్లాడినవన్నీ అబద్ధాలేనని వాటిని కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ పైన విశ్వాసం కోల్పోయిన టిఆర్ఎస్ కౌన్సిలర్లు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరి మున్సిపల్ చైర్మన్ అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెట్టారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.ఆర్ గత నెల 15న నాగర్ కర్నూలు జిల్లా పెద్ద కొత్తపల్లి మండలంలో మాట్లాడుతూ.. పదేండ్ల టిఆర్ఎస్ పాలన లో ఎలాంటి హత్యలు జరగలేదని చెప్పడం హాస్యాస్పదమన్నారు. మంథని ప్రాంతంలో అనేక దళితులు, బీసీలు బ్రాహ్మణులు ఎంతోమంది హత్యలకు గురయ్యారని, అక్రమ కేసులు బనాయించారని, ఈ హత్యల వెనుక ఎవరు ఉన్నారన్న విషయం ప్రతి ఒక్కరికి తెలుసని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంథని ఎంపీపీ కొండా శంకర్, మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీపతి బానయ్య, వి కే రవి, చొప్పకట్ల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులపై చర్యలు చేపట్టండి

- వైద్యారోగ్య శాఖ మంత్రికి, చీఫ్ సెక్రెటరీకి, డీఎంహెచ్‌వోకు సామాజిక కార్యకర్త షేక్ సాబీర్ అలీ ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు

హైదరాబాద్, ఫిబ్రవరి 3 (జనంసాక్షి) : కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులపై చర్యలు చేపట్టాలని వైద్యారోగ్య శాఖ మంత్రికి, చీఫ్ సెక్రెటరీకి, డీఎంహెచ్‌వోకు సామాజిక కార్యకర్త షేక్ సాబీర్ అలీ ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేశారు. హుజురాబాద్ నకు చెందిన ఆసియా, జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన పద్మ గర్భిణులు వైద్య పరీక్షల నిమిత్తం, ప్రసవం నిమిత్తం హుజూరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లారని, వైద్యులు సకాలంలో స్పందించకపోవడంతో బాధితురాల్లు ప్రయివేటు వైద్యాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతేడాది జూలై 6న సైదాపూర్ మండలం గుడిషాల గ్రామానికి చెందిన మిడిదొడ్డి బక్కయ్య హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కోసం వెళ్ళగా సంబంధిత వైద్యులు తనకు సకాలంలో వైద్యం అందించకపోగా కమీషన్లకు కక్కుర్తి పడి జమ్మికుంట లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి పంపించడం కారణంగా సదరు రోగి ఆసుపత్రిలో ప్రాణాలను కోల్పోయాడని తెలిపారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు మాత్రమే జిల్లా వైద్య ఉన్నత అధికారులు హడావుడిగా విచారణల పేరిట నామమాత్రపు తనిఖీలు నిర్వహిస్తూ సంబంధిత ఆసుపత్రి లేదా వైద్యులకే మేలు చేకూర్చేలా ఉన్నత అధికారులకు తప్పుడు నివేదికలను అందించడం మూలంగా సదరు వైద్యులు వివిధ కారణాలను సాకుగా చూపిస్తూ రోగుల వైద్యం పట్ల నిర్లక్ష్యం కారణంగా రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కోల్పోయి ప్రైవేటు వైద్యాన్ని ఆశ్రయించటంతో లక్షరాది రూపాయలు కొల్లగొట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఈ సందర్భంగా వెంటనే రాష్ట్ర ప్రభుత్వము జిల్లా వైద్య ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి శాఖపరమైన చర్యలు చేపట్టకపోయినట్లయితే పేద, మధ్య తరగతి ప్రజల ప్రాణాలు అనారోగ్యంతో గాలిలో కలిసిపోయే ప్రమాదం ఉంది కాబట్టి వెను వెంటనే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఇందుకోసం మెడికల్ విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేసి ప్రతిరోజు ఆయా ఆసుపత్రుల్లో తనిఖీలు నిర్వహిస్తు బాధ్యులపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

అద్వానీకి అందివచ్చిన భారతరత్న

ఆధునిక భారతదేశ చరిత్రలో ప్రముఖ పాత్ర వహించిన రాజకీయ తాత్వికుడు రెండు దశాబ్దాల మధ్యకాలంలో అంటే 20వ శతాబ్దపు మధ్యకాలం నుండి 21వ శతాబ్దపు ప్రారంభ కాలం వరకు భారత రాజకీయాలలో కీలకపాత్ర పోషించిన ప్రజా హృదయుడు ఎలికే అద్వాణీ.

భారతదేశంలో స్వతంత్ర ఉద్యమం జరుగుతున్న తరుణంలో 1927 సైమన్ గో బ్యాక్ ఉద్యమంలో ఎందరో స్వతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాటం చేస్తున్న తరుణంలో నాటి భరత్ ఖండమైన ప్రస్తుత పాకిస్తాన్ కరాచీలో 1927 వ సంవత్సరం నవంబర్ 8న కిసాన్ చంద్ అద్వానీ మరియు జిజియా దేవి దంపతులకు సింధు ప్రాంతంలో ఉదయించిన భారత్ భవిష్యత్తు రాజకీయ ప్రజ్ఞుడు లాలకృష్ణ అద్వానీ.కరాచీలోని సెయింట్ పాట్రిక్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యనూ ప్రారంభించి పాక్‌లోని హైదరాబాద్‌లో డీజీ నేషనల్ కాలేజీలో న్యాయవిద్యనూ అభ్యసించారు. 1947లో ఆరెస్సెస్ కరాచీ విభాగం కార్యదర్శిగా అద్వానీ విధులు చేపట్టి దేశ విభజన తర్వాత 1947 సెప్టెంబర్ 12న భారత్ కు అద్వానీ వలస వచ్చారు. 1957లో ఆరెస్సెస్ పిలుపుతో ఢిల్లీకి వలస వచ్చిన అద్వానీ 1960లో ఆర్గనైజర్ పత్రికలో జర్నలిస్టుగా అద్వానీ విధులు నిర్వహించారు. 1966లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ మధ్యంతర ఎన్నికలో విజయం దించి 1967లో ఢిల్లీ మెట్రోపాలిటిన్ కౌన్సిల్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి అద్వానీ 1970-72లో భారతీయ జనసంఘ్ ఢిల్లీ విభాగం అధ్యక్షుడిగా అద్వానీ పాత్ర పోషించారు. 1970లో రాజ్యసభ సభ్యుడిగా తొలిసారి ఎన్నికైన అద్వానీ 1973-76లో జన్‌సంఘ్ అధ్యక్షుడిగాను 1974-76లో రాజ్యసభలో ప్రతిపక్ష నేతగానూ పోషించి 1975 వ సంవత్సరంలో భారత గణతంత్ర దేశం చీకటి మయమైన గాడ అంధకారంలో కూలికిపోయింది ఎమర్జెన్సీ పేరుతోటి మీసా చట్టం కింద అరెస్టు అయినటువంటి అద్వానీ తన యొక్క జైలు జీవితాన్ని ది ప్రీజనేర్స్ స్క్రాఫ్ అనే గ్రంథాన్ని రచించారు. ఆ తర్వాత1977-80లో జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా జనతా పార్టీ ప్రభుత్వంలో సమాచార, ప్రసార శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి మొదటి కాంగ్రెస్ ఇతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో సమాచార శాఖ మంత్రి గాను రెండు విభాగాలలో కీలక పాత్ర పోషించినటువంటి అద్వానీ1980 ఏప్రిల్ 6న అటల్ బిహారీ వాజ్పేయి తో కలిసి భారతీయ జనతా పార్టీ స్థాపించారు. 1982 ఎన్నికలలో రెండే లోక్సభ స్థానాలను గెలుచుకున్న బిజెపి 1986లో జాతీయ బిజెపి పార్టీ అధ్యక్షుడిగా ఎల్కే అద్వానీ ఎన్నికైన 1989లో జరిగిన లోక్సభ ఎన్నికలలో 86 లోక్సభ స్థానాలను బిజెపి పార్టీ గెలుచుకోవటం ఎంతో గర్వకారణం ఇదంతా కూడా వాజ్పేయి మరియు ఎల్కే అద్వానీలకే దగ్గుతుంది అనటంలో ఆశ్చర్యం లేదు. 1990వ సంవత్సరంలో అయోధ్య రథయాత్రను ప్రారంభించి 10,000 %ఎఎ% రథయాత్ర చేసి అప్పటి బీహార్ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ బీహార్లో అడ్డుకోవడం తోటి పాదయాత్రను ఆఫ్ చేసినటువంటి అద్వానీ 1991 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి 120 లోక్సభ స్థానాలను తీసుకొచ్చి ఆ తర్వాత 1992 డిసెంబర్ 6న అయోధ్య కరసేన సంఘ అధ్యక్షుడుగా పనిచేస్తూ అరెస్టు రావడం జరిగింది. అప్పటి వీపీ సింగ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 80వ రాజ్యాంగ సవరణ బిల్లు ప్రజా ప్రాతినిధ్య చట్ట సవరణ బిల్లు నిరసనగా 1993 సంవత్సరంలో జన దేశ యాత్రను ప్రారంభించారు.ఆ ప్రాంతీయ పార్టీలతో కలిసి నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ తో కేంద్రంలో వాజ్పేయి ప్రధానమంత్రి గా అద్వానీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీ 1996లో 13 రోజులకే కుప్పకూలిన బీజేపీ ప్రభుత్వని తిరిగి అధికారంలోకి తీసుకురావడం కోసం 1997 స్వర్ణజయంతి రథయాత్రను ప్రారంభించారు అద్వానీ 1997 మే 5 నుంచి 1997 జులై 15 వరకు 59 రోజులు ఈ రథయాత్ర విజయవంతంగా కొనసాగింది ఆ తర్వాత 1998లో మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు 1999 ఎన్నికల్లో గెలిచి వాజ్‌పేయీ సర్కార్ కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది ఆ ప్రభుత్వంలో అద్వానీ కేంద్ర హెూంమంత్రిగా, దేశ ఉపప్రధానిగా విధులు నిర్వహించారు. కేంద్ర గనులు, బొగ్గు శాఖ మంత్రిగా అద్వాణీకి అదనపు బాధ్యతలు, కేంద్ర సిబ్బంది, శిక్షణా మంత్రిత్వగా అద్వానీకి అదనపు బాధ్యతలు పట్టారు 2004లో ప్రతిపక్ష నాయకుడిగా పనిచేసిన అద్వానీ భారత్ ఉదయాత్రను ప్రారంభించి దేశ ప్రజలలో కొత్త రాజకీయ చైతన్యాన్ని తీసుకువచ్చారు. తర్వాత నాటి యూపీఏ ప్రభుత్వం తీవ్రవాదులను నిరోధించడంలో విఫలమైందని చెప్పి 2006వ సంవత్సరంలో తీవ్రవాద వ్యతిరేక యాత్రను ప్రారంభించారు. 2009 ఎన్నికల్లో బీజేపీ ప్రధాని అభ్యర్థిగా అద్వానీ పోటీచేసనపటికి ఎన్నికల్లో విజయం సాధించలేకపోయారు 2009లో యూపీఏ తన మిత్రపక్షలతో కలిసి మళ్ళీ ప్రభుత్వాన్ని ఏర్పాటు అయినప్పటికీ అద్వానీ తన రాజకీయ యాత్రను తిరిగి ప్రారంభించి 2011 అక్టోబర్ లో చైతన్య యాత్రను ప్రారంభించారు విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని స్వదేశానికి తీసుకువచ్చి దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఈ చైతన్య యాత్ర ముఖ్య ఉద్దేశం.2014 ఎన్నికల్లో మోదీ ప్రధాని అభ్యర్థిగా బీజేపీ గెలుపుకు ఎల్కే అద్వానీ కీలక పాత్ర వహించారు. 2014 ఎన్నికల్లో గాంధీనగర్ నుంచి గెలిచిన అద్వానీ 2019లో క్రియాశీల రాజకీయాలకు పూర్తిగా దూరమైనపటికి. అద్వానీ రథయాత్ర మాత్రం అప్పటికీ ఇప్పటికీ విజయవంతంగా కొనసాగింది అనుటలో 2019 నుంచి 2024 మధ్యలో జరిగిన రామ మందిర నిర్మాణమే దీనికి ప్రత్యక్ష సాక్ష్యం. ఏమైనాప్పటికీ 120 సంవత్సరాల చరిత్ర ఉన్న భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ కుటుంబ పరిపాలన వ్యవస్థ నుంచి దేశాన్ని విముక్తి చేసి. భారతదేశ హిందుత్వ సిద్ధాంతాన్ని రాముడు పరిపాలించిన ఈ భారత దేశంలో తిరిగి రామరాజ్యాన్ని స్థాపించే ఉద్దేశంతో దేశ ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని పురికొల్పి భారతీయ జనతా పార్టీ ద్వారా కొత్త ప్రభుత్వాన్ని నిర్మాణానికి పురుడు పోషినటువంటి అద్వానీ గారికి భారతరత్న అందించటం దేశానికే గర్వకారణంగా చెప్పుకోవచ్చు. నేడు భారతదేశంలో రాజకీయాలకు అతీతంగా అద్వానీకి భారతరత్న రావటం దేశంలోని అన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పార్టీల నాయకులు వర్షం వ్యక్తం చేశారు. అద్వానీని ఆధునిక చానికుడిగా కొనియాడుతూ ఇలాంటి రాజకీయ పరిపక్వత చెందిన నాయకులు భవిష్యత్తు భారతానికి అవసరమని రాజకీయ విశ్లేషకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయటం గమనాహంగా భావించొచ్చు. రాబోయే భారత భవిష్యత్తు రాజకీయాలలో అద్వానీ లాంటి నాయకులు ఉద్భవిస్తారని ఆశిద్దాం.

పూసపాటి వేదాద్రి
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

మగ్దుమ్ యాదిలో తెలంగాణ!

మగ్దుం యాది లో తెలంగాణ ఉంటుంది. ప్రధానంగా నల్ల నేల జ్ఞాపకాల్లో మగ్దూమ్ ఉంటారు.సింగరేణి లో ఆయన చాలా కాలం ఏఐటీయూసీ బాధ్యుడు,యూనియన్ అధ్యక్షుడి గా ఉన్నారు.అయన కుమారుడు కూడ ఉద్యోగం చేసేవాడు.సింగరేణి తో అయన అనుబంధం విడరానిది.బొగ్గు బావుల్లో దిగి కార్మికుల సమస్యలను అయన తెలుసు కునే వారు.ఆయన కవితలు ఇక్కడ ఇప్పటికీ పలు కార్యక్రమం లలో వినిపిస్తుంటాయి.ప్రముఖ కార్మిక నాయకుడు, ఉర్దూ కవి, హైదరాబాదు సంస్థానంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ఒకడైన మగ్దూం మొహియుద్దీన్ తెలంగాణ లోని మెదక్ జిల్లా ఆందోల్లో 1908, ఫిబ్రవరి 4 న జన్మించాడు. ఆయన పూర్తిపేరు అబూ సయీద్ మహ్మద్ మఖ్దూమ్ మొహియొద్దీన్ ఖాద్రి (మహ్మద్ మగ్దూం మొహియుద్దీన్ హుజ్రీ). వీరి పూర్వీకులు ఉత్తర ప్రదేశ్ లోని ఆజంగఢ్‌లో ఉండేవాడు. ఆయన తాత (తల్లితండ్రి) రషీదుద్దీన్ ఔరంగజేబు సైన్యాలతో పాటు దక్కన్ పీఠభూమికి వచ్చాడు. అలాగే, మరో తాత (తండ్రి) సయ్యద్ జాఫర్ అలీ కూడా ఉత్తరపూపదేశ్ షాజహానాబాద్ నుండి 1857లోనే దక్షిణానికి వచ్చాడు.

ఆ రకంగా ఆ కుంటుంబమంతా హైద్రాబాద్ దక్కన్ పరిసరాలకు చేరింది. ఆయన తండ్రి గౌస్ మొహియొద్దీన్ నిజాము ప్రభుత్వంలో సూపరింటెండెంటుగా పనిచేసేవాడు. మగ్దూం చిన్నతనంలోనే నాలుగేళ్ళయినా రాకముందే తండ్రి చనిపోయాడు. తల్లి మరో పెళ్ళి చేసుకోవడంతో మగ్దూం తన బాబాయి బషీరుద్దీన్ వద్ద పెరిగాడు. ప్రాథమిక విద్య హైదరాబాదు లోని ధర్మవంత హైస్కూల్లోను, మెట్రిక్యులేషను సంగారెడ్డిలోను చదివాడు. మఖ్దూం తండ్రి పరమ భక్తుడు- మహమ్మద్ గౌస్ మొహియుద్దీన్. తల్లి- ఉమ్దా బేగం. భర్త మరణానంతరం ఆమె వేరే వివాహం చేసుకుంది. పినతండ్రి బషీరుద్దీన్ పెంచాడు. 1929లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చేరాడు. పిన తండ్రి కొడుకు నిజాముద్దీన్ మఖ్దూమ్‌ను వెన్నంటి ఉన్నాడు. పినతండ్రి బషీరుద్దీన్ పెంపకంలో మఖ్దూమ్ సూఫీ మత సాంప్రదాయంలో క్రమశిక్షణతో పెరిగాడు.

బతకడానికి పెయింటింగ్స్, సినిమా తారల ఫొటోలు అమ్మాడు. ట్యూషన్లు చెప్పాడు, పత్రికల్లో పనిచేశాడు. ఆయన రాసిన 'గోథే ప్రేమ లేఖలు' 'మక్తబా' అనే స్థానిక ఉర్దూ పత్రిక అచ్చేసింది. (ఆ పత్రిక సంపాదకుడు అబ్దుల్ ఖాదరీ సర్వరీ తర్వాతి కాలంలో కాశ్మీర్ వెళ్ళిపోయి అక్కడ ఉర్దూ ప్రొఫెసర్‌గా పనిచేశాడు). ఉస్మానియా యూనివర్సిటీలో మఖ్దూమ్ (1934-37) హాస్టల్‌లో ఉండేవాడు. అక్కడ తన తొలి కవిత 'టూర్' 1934లో రచించాడు. మఖ్దూమ్, కవి గా, నాటక రచయితగా, నటుడిగా ప్రసిద్ధుడయ్యాడు. 1934లో బెర్నార్డ్ షా నాటకానికి 'హెూష్ కె నా ఖూన్' అనే ఉర్దూ అనుసరణ రాసి హైద్రాబాద్‌లో రవీంద్రనాథ్ ఠాగూర్ సమక్షంలో ప్రదర్శించాడు. గురుదేవులు ఆ నాటకం చూసి ఆనందం పట్టలేక, నాటక ప్రదర్శన అయిపోగానే స్టేజిపైకి వెళ్ళి మఖ్దూమ్‌ని అభినందించి, తన శాంతినికేతన్‌కు వచ్చి చదువుకోవాల్సిందిగా ఆహ్వానించాడు. మఖ్దూమ్ 'మర్షదే కామిల్' అనే మరో నాటకం రాశాడు. 1937లో మఖ్దూమ్ తన 29వ యేట ఎం.ఎ. డిగ్రీ తీసుకున్నాడు. 'ఉర్దూ నాటకం'పై ఒక పరిశోధన పత్రం కూడా రాశాడు. హైకోర్టు పక్కన గల సిటీ కాలేజీలో అధ్యాపకుడిగా ఉద్యోగం దొరికింది. కమ్యూనిస్టు రహస్య పత్రిక 'నేషనల్ ఫ్రంట్' సంపాదించి చదివేవాడు. నాగపూర్ కామ్రేడ్ల సహాయంతో 1930-40లలో హైద్రాబాద్‌లో 'స్టూడెంట్స్ యూనియన్' ప్రారంభించాడు. 1940లో తన సహచరులతో కలిసి కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. చంద్ర రాజేశ్వరరావు, గులాం హైదర్, రాజ బహుదూర్ గౌర్, హమీదలీ ఖాద్రీ లాంటి నాయకులతో కలిసి పనిచేస్తుండేవాడు."రైతుకు రొట్టె నివ్వని పొలమెందుకు, కాల్చేయండి ప్రతి గోధుమ కంకిని!" అనే ఇక్బాల్ కవితను నినదించేవాడు. అక్తర్ హుస్సేన్ రాయ్‌పురి, సిబ్తె హసన్‌లతో కలిసి హైద్రాబాద్‌లో 'అభ్యుదయ రచయితల సంఘం' స్థాపించాడు.

సరోజినీ నాయుడు నివాసమైన గోల్డెన్ త్రెషోల్డ్లో డాక్టర్ జయసూర్య, జె.వి.నరసింగరావులతో కలిసి సాహిత్య, సామాజిక, రాజకీయ అంశాలపై చర్చలు జరుపుతుండేవాడు. చార్మినార్ సిగరెట్ ఫ్యాక్టరీ, బట్టల గిర్నీ, అల్విన్, షాబాద్ సిమెంట్, ఎన్ ఎస్సార్ రైల్వే ఎంప్లాయిస్, ఎలక్ట్రిసిటీ, సి.డబ్ల్యు.డి. మున్సిపాలిటీ, బటన్ ఫ్యాక్టరీ వంటి వందల కంపెనీల్లోని కార్మిక సంఘాలకు మఖ్దూమ్ అధ్యక్షుడయ్యాడు. అహెూ రాత్రులు వారి సంక్షేమం కోసం కృషి చేశాడు. స్టేట్ అసెంబ్లీలో మాట్లాడినా, బయట కార్మిక సంఘాలలో మాట్లాడినా ఆయన వాగ్ధాటికి ఎదురుండేది కాదు. విషయం సూటిగా, స్పష్టంగా, దృఢంగా, బలంగా చెప్పేవాడు. నల్లగొండ జిల్లా హుజూర్ నగర్ నుండి శాసనసభకు ఎన్నికయ్యాడు. 1957లో మెదక్ నుండి పార్లమెంట్‌కు పోటీ చేసి ఓడిపోయాడు. శాసనమండలికి ఎన్నికై 1969లో కన్నుమూసే దాకా కమ్యూనిస్టు నేతగా ఆ పదవిలో కొనసాగాడు. తన జూనియర్, హాస్టల్ మేట్ ఒకతను ఎప్పుడూ పచ్చ శాలువా కప్పుకుని తిరుగుతూ ఉండేవాడు. ఓ రోజు అతని శాలువాను ఎవరో దొంగిలించాడు. అది తెలిసి అతణ్ణి ఆట పట్టించడానికి మఖ్దూమ్ 'పిలా దుశాల' అనే పాట రాశాడు. హాస్యోక్తులు చిందిస్తూ, లయబద్ధంగా సాగే ఆ పాట హైద్రాబాద్ విద్యార్థి లోకంలో ఎంతో ప్రాచుర్యం పొందింది. ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ సరదాగా, మంచి స్నేహితుడిలా ఉండే మఖ్దూమ్ విద్యార్థులందరికీ ఆత్మీయుడిగా ఉండేవాడు. హైద్రాబాద్ రాష్ట్ర అసెంబ్లీలో బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఫూల్‌చంద్ గాంధీ ఆరోగ్యశాఖ మంత్రి. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడైన మఖ్దూమ్ ఆ శాఖలోని అవకతవకలు ఎత్తి చూపుతూ "ఫూల్ చన్ద్ - కాంటే బహుత్" (పువ్వులు కొంచెం - ముళ్ళేమో ఎక్కువ) అని చలోక్తి విసిరాడు.ఎంతటి గాఢమైన విషయాన్నైనా సున్నితమైన హాస్యాన్ని జోడించి, టూకీగా చెప్పేవాడు. మఖ్దూం బాల్యమంతా మతవిశ్వాసాలకు అనుగుణంగానూ, కష్టాల కడలిగానూ సాగింది. మజీద్‌ను శుభ్రంచేయడం, నీళ్ళు పట్టడం, క్రమం తప్పకుండా ఐదుసార్లు నమాజు చేయడం మఖ్దూం ప్రతీ ఉదయం ఒక్కపైసాతో తాందూరీ రొట్టె తిని సాయంత్రంవరకు గడిపేవాడు. ఈయన చదివే ఉర్దూకవితలను దాశరథి తెలుగులో అనువదిస్తూ గానం చేసేవాడు. బెర్నార్డ్ షా నాటకానికి ఉర్దూ అనువాదాన్ని టాగోర్ సమక్షంలో ప్రదర్శించగా రవీంద్రుడు వేదికపైకివచ్చి మఖ్దూంను అభినందించాడు. సొంత ఇల్లులేని మఖ్దూం మజీదులోనే జీవించాడు. మఖ్దూం "సారా సంసార్ హమారాహై/ పూరబ్, పశ్చిమ్, ఉత్తర్, దక్కన్/ హం అమెరికీం/ హం ఆఫ్రింగీ/ హం చీనీ/ జాం బజాన్ వతన్" అంటూ అంతర్జాతీయ వాదాన్ని ప్రకటించాడు. మఖ్దూం మతాన్నీ, మత విశ్వాసాలనూ గౌరవించాడు. మత దురహంకారాన్ని నిరసించాడు. తన చిన్ననాటి కష్టాలను గుర్తుంచుకొని ఆబాధలు మరెవరికీ రాకూడదనీ, శ్రమజీవుల రాజ్యంతోనే అది సఫలమౌతుందనీ భావించాడు. మఖ్దూం కార్మిక నాయకుడు, శాసన మండలి సభ్యుడు. ఫాసిజానికి వ్యతిరేకంగా సమసమాజ స్థాపనకోసం క్రియాశీలంగా రాజకీయాల్లో పాల్గొన్నాడు. అందరూ కలిసి భోజనం చేసే దస్తర్‌ఖాన్ల గురించి కల గన్నాడు. ప్రగతిశీల భావాలతో పీడితుల పక్షాన కలమెత్తి నమ్మిన సిద్ధాంతానికి జీవితాన్నంకితం చేసి అమరుడైనాడు. కమ్యూనిస్టు అయిన మఖ్దూం. మతాన్ని దూషించలేదు అనుసరించలేదు. హైద్రాబాద్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ శాఖకు తొలి కార్యదర్శి. నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన ప్రపంచ ప్రసిద్ధ తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్య పాత్రధారి. సాయుధ పోరాటానికి ముందు కారాగార శిక్షలు, పోరాటం తర్వాత అజ్ఞాత వాసం.హైద్రాబాద్ రాష్ట్ర శాసనసభ్యుడు (1952) శాసనమండలి సభ్యుడు, ప్రతిపక్ష నేత (1956-1969), భారత కార్మిక వర్గ విప్లవ చరిత్ర పుటల్లో ఆయన పాత్ర గొప్పది. ఎఐటియుసికి జాయింట్ సెక్రటరీ.నిజాముకు వ్యతిరేకంగా తెలంగాణా సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించాడు.

ఢిల్లీలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ (ఎ.ఐ.టి.యు.సి.) జాయింట్ సెక్రటరీగా కొంత కాలం ఢిల్లీలో ఉన్నాడు. 1952-55 మధ్య చైనా, సోవియట్ యూనియన్, తూర్పు యూరప్ దేశాలు, ఆఫ్రికన్ దేశాలు తిరిగి వచ్చాడు. ప్రపంచ ట్రేడ్ యూనియన్ సమాఖ్య ప్రధాన కార్యాలయం వియాన్నాలో (1953-54) పనిచేశాడు. 1969, ఆగష్టు 25 తేదీన గుండెపోటుతో ఢిల్లీలో మరణించినాడు. హైద్రాబాద్ లోని హిమాయత్‌నగర్‌లో సి.పి.ఐ. రాష్ట్ర కార్యాలయం మఖ్దూమ్ భవన్ అయన పేరిట నే ఉంది.సింగరేణి లో ఏఐటీయూసీ అనుబంధంగా యూనియన్ నిర్మించడంలో మగ్దూమ్ కీలకంగా వ్యవహరించారు.మరో యోధుడు దేవూరి శేషగిరి,రాజ్ బహద్దూర్ గౌర్,తదితరులతో కలిసి ఎర్రజెండా యూనియన్ నిర్మించారు. మగ్దూమ్ సేవలు చిర స్మరణీయం..

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

(ఈ నెల 4 న మగ్దూమ్ జన్మదినం సందర్భంగా..)

తెలంగాణవాదానికి కేరాఫ్ బీఆర్ఎస్!

మనోడు మనకైతడుగా, పక్కొడు మనకు అయితడా? అన్న సామెత తెలంగాణ జిల్లాల్లో అందరం వింటాం. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ కూడా ఒక సందర్భంలో మాట్లాడుతూ.. దేశ రాజధాని ఢిల్లీ గడ్డ మీద తెలంగాణ దళం.. గళం.. బలం బీఆర్ఎస్ పార్టీయే అని చెప్పారు. తెలంగాణకు టార్చ్‌బేరర్ బీఆర్ఎస్ పార్టీయే అన్నది కూడా అందరికీ తెలిసిందే. తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం తెగించి కొట్లాడిన పార్టీ బీఆర్ఎస్సేనని ఎన్నో చారిత్రక ఆధారాలు సాక్షిభూతంగా నిలుస్తున్నాయి.

జాతీయ పార్టీలుగా చలామణి అవుతున్న రాజకీయ పక్షాలేవీ జాతీయ భావాలను కల్గిలేవన్నది సుస్పష్టం. తెలంగాణ ప్రజల పట్ల కాంగ్రెస్, బీజేపీలకు ఏమాత్రం పట్టింపులేదు. అందుకు 2014-19 (16వ లోక్‌సభ), 2019-2024 (17వ లోక్‌సభ)లో రాష్ట్రం నుంచి పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు లోక్‌సభలో అడిగిన ప్రశ్నలే నిలువెత్తు సాక్ష్యం. బీఆర్ఎస్ అభ్యర్థులను పార్లమెంట్ ఎన్నికల్లో ఎందుకు గెలిపించాలి? ఏ కారణం చేత ఓటు వేయాలి? రాష్ట్రంలో అంటూ బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఒక ప్రాపగాండను తెరపైకి తీసుకొచ్చారు. ఈ అంశాన్ని నమ్మిన కొంతమంది సోకాల్డ్ రాజకీయ విశ్లేషకులు కూడా అసలు బీఆర్ఎస్ పార్టీ ఏ నరేటివ్(వాదన)తో ఎన్నికల్లోకి వెళుతుందంటూ ప్రజల్లోకి అసత్య ప్రచారాలను వదులుతున్నారు. దీన్ని తిప్పికొట్టి అసోటొళ్లకు బుద్ధి చెప్పాల్సిన అవసరం, ఆవశ్యకత నేటి తెలంగాణ పౌరసమాజం ముందుంది.

పదేండ్లలో తెలంగాణ హక్కుల కోసం, రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై పార్లమెంట్ సాక్షిగా మోడీ సర్కార్‌ను నిలేసి కడిగిపారేసింది బీఆర్ఎస్ ఎంపీలే. తెలంగాణ అనే మాట పార్లమెంట్‌లో ప్రతిధ్వనించిందంటే అది బీఆర్ఎస్ ఎంపీలు ఉండటం వల్లనే సాధ్యమైంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీలు రాష్ట్ర హక్కుల కోసం పార్లమెంట్ వేదికగా ఏనాడైనా బరిగీసి కొట్లాడారా? అసలు తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై గొంతెత్తారా? లేదే. బీజేపీ ఎంపీలకు మోడీ జపం చేయడానికే టైం సరిపోలేదు. నలుగురు ఎంపీలుంటే నలుగురు నాలుగు బాటల్లో నడుస్తున్న మాట జగమెరిగిన సత్యం. కాంగ్రెస్ కు ముగ్గురు ఎంపీలుంటే వారు ఆ పార్టీలో పదవుల కోసం కొట్లాడుకోవడానికే సమయం సరిపోలేదు. కొండంత నమ్మకంతో మల్కాజిగిరి నుంచి రేవంత్‌రెడ్డిని గెలిపిస్తే ఆ నియోజకవర్గ ప్రజలనే పట్టించుకోలేదు. ఇగ, తెలంగాణ ప్రయోజనాల గురించి యాడ గొంతెత్తిండు. బీఆర్ఎస్ ఎంపీలుగా మేం మాత్రం తెలంగాణే ఉద్వేగంగా%ొ% ఊపిరిగా పని చేశాం. చేస్తున్నం. చేస్తూనే ఉంటాం.

మరోసారి అంతర్గతంగా అవగాహన?

పార్లమెంట్ ఎన్నికల్లో చూసుకున్నా గడచిన రెండు సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ దాదాపు 10 శాతం ఓట్లను ఎక్కువగా పొందింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 120 మున్సిపాలిటీల్లో 105 బీఆర్ఎస్ పార్టీ చేతిలోనే ఉన్నాయి. కేవలం ఐదింటిలోనే కాంగ్రెస్ ఉంది. బీజేపీ కేవలం 4 మున్సిపాలిటీలలో ప్రభావం చూపగలిగింది. ఏఐఎంఐఎం ఖైంసా మాత్రం సొంతం చేసుకోగలిగింది. ఇక తొమ్మిది కార్పొరేషన్లకు ఆరు కార్పొరేషన్లు బీఆర్ఎస్ చేతిలో ఉన్నాయి. 2019లో జరిగిన జడ్పీ ఛైర్మన్ల ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ తిరుగులేని విజయాన్ని నమోదు చేసింది. మొత్తం 32 జిల్లాల్లోనూ విజయ ఢంకా మోగించి ఔరా అనిపించింది. ఇంత బలంగా ఉన్న పార్టీ అసలు పార్లమెంట్లో ఎన్నికల్లో బీఆర్ఎస్తో అవసరం ఏమిటని ప్రశ్నిస్తున్న వారిని అవివేకాన్ని చూసి నవ్వాలని అనిపిస్తున్నది. మత విద్వేషం తప్ప రాష్ట్రానికి బీజేపీ చేసిందేమిటి? కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగానైనా, మోదీకి వ్యతిరేకంగానైనా పోరాడే దమ్మున్న నేతలు మన కేసీఆర్, కేటీఆర్ మాత్రమే. గత లోక్‌సభ ఎన్నికల్లో మాదిరిగానే కాంగ్రెస్, బీజేపీ మరోసారి అంతర్గతంగా అవగాహనకు వచ్చినట్టు కనిపిస్తోంది. అందుకే బీజేపీ ఎంపీ బండి సంజయ్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని పొగుడుతున్నారని బహిరంగంగానే రాజకీయ విశ్లేషణలు కొనసాగుతున్నయి. తెలంగాణలో రెండు జాతీయ పార్టీలు తమ స్వప్రయోజనాల కోసం పని చేస్తున్నాయి తప్ప వారికి ఏనాడూ తెలంగాణ ప్రయోజనాలు గుర్తుకురావు.

బ్రాండ్ ఇమేజ్‌ని దెబ్బతీసేలా కాంగ్రెస్

తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ని దెబ్బతీసేలా కాంగ్రెస్ వ్యవహరిస్తున్నది. అబద్ధాలతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ, అదే ప్రచారాన్ని మరోసారి తెలంగాణపై ప్రయోగించాలని చూస్తున్నది. కాంగ్రెస్ పార్టీ గోబెల్స్ ప్రచారాన్ని తెప్పికొట్టి ప్రజలను ఓటు అడుగుతాం, లోక్‌సభ మాత్రమే కాకుండా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా పార్టీని సమాయత్తం చేస్తాం. బీఆర్ఎస్‌కు ఉద్యమాలు, పోరాటాలు కొత్త కాదని, ప్రతిపక్షం అంటే ఎలా ఉంటుందో గతంలో చూపించాం. ప్రస్తుతం కూడా చూపిస్తాం. ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నేరవేర్చేందుకు ఏమాత్రం వెనకాడినా వారి తరపున కొట్లాడి అవసరమైతే జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాం. కాంగ్రెస్ ఇచ్చిన రూ.2 లక్షల రైతు రుణమాఫీ హామీని అమలు చేస్తేనే లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు అడగాలి.

వైఫల్యాలుగా చిత్రీకరించేందుకు..

తెలంగాణ విజయాలను వైఫల్యాలుగా చిత్రీకరించేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తున్నది. వ్యవసాయానికి వెన్నుదన్నుగా నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టును కూడా విఫల ప్రాజెక్టుగా చూపించే ప్రయత్నం చేస్తున్నది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు పూర్తి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన రూ. 5 వేల కోట్ల టెంటర్లను రద్దు చేసేందుకు ఎత్తుగడలు వేస్తున్నది. తెలంగాణ పుట్టుకను కూడా అవమానించిన నరేంద్రమోదీని, బీజేపీని లోక్‌సభ ఎన్నికల్లో అడ్డుకోవాల్సిన అవసరం ఉన్నది. మత విద్వేషం తప్ప ఒక మంచి పని చేయని బీజేపీతో పోరాడాలంటే కేసీఆర్ లాంటి బలమైన నాయకుడు కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని అనేక స్థానాల్లో ఓడించింది బీఆర్ఎస్ మాత్రమేనని ఎన్నికల ఫలితాలు, ఈసీ గణాంకాలు చెబుతున్నాయి. బీజేపీలో హేమాహేమీలుగా చలామణి అయిన%ొ% ఇంకా అవుతున్న బండి సంజయ్, ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్, సోయం బాపురావును ఓడగొట్టింది బీఆర్ఎస్ అనే విషయాన్ని కాంగ్రెస్ గుర్తించుకోవాలి. బీఆర్ఎస్ దెబ్బకు అంబర్‌పేటలో కిషన్

తెలంగాణ రాకుంటే రేవంత్ ఎక్కడ?

- తెలంగాణ కోసం కెసిఆర్ చేసిన త్యాగాలు మరిచారా
- దేశంలో అత్యంత సంస్కారహీనమైన నేత రేవంత్
- భద్రాచలం బిఆర్ఎస్ సమీక్షలో హరీష్ రావు విమర్శలు

భద్రాచలం, ఫిబ్రవరి 3 (జనంసాక్షి): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెనకడుగు వేస్తే తెలంగాణ వచ్చేదా అని బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే టీ హరీశ్ రావు అన్నారు. తెలంగాణ రాకపోతే రేవంత్ సీఎం అయ్యేవాడా అని ప్రశ్నించారు. శనివారం ఆయన భద్రాచలం పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. దేశంలోనే అత్యంత సంస్కారహీనమైన సీఎం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు నోరు తెరిస్తే అబద్ధమేనని హరీశ్ రావు ఆరోపించారు. అసెంబ్లీలోనూ అబద్దాలే.. ఆదిలాబాద్ లోనూ అబద్దాలేనని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు నాలుగు మెడికల్ కాలేజీలు ఇచ్చింది బీఆర్ఎస్సే అని గుర్తు చేశారు. కాంగ్రెస్ తెచ్చిన మార్పు సున్నా అని హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలకు తిట్ల పురాణం తప్ప చేసిందేమీ లేదన్నారు. ఇదేనా కాంగ్రెస్ పార్టీ తెచ్చిన మార్పు అని నిలదీశారు. రాష్ట్రంలో తిరోగమనం మొదలైందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ మిలాఖత్ అయ్యాయని చెప్పారు. అదానీతో కాంగ్రెస్ పార్టీ ఒప్పందాలు చేసుకున్నదని ఆరోపించారు. దాసోజ్ శ్రవణ్, సత్యనారాయణ లను ఎమ్మెల్సీలుగా తమ ప్రభుత్వం నామినేట్ చేస్తే గవర్నర్ తిరస్కరించారని హరీశ్ రావు ఆక్షేపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించగానే ఆమోదించారు. ఎవరు ఎవరు కుమ్మక్కయ్యారని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతలు బండి సంజయ్, ఈటల రాజేందర్ లను బీఆర్ఎస్ పార్టీ ఓడించిందని గుర్తు చేశారు. సీనియర్ సిటిజన్లకు ప్రకటించిన పెన్షన్ రూ.4000 కాదు కదా.. ఇప్పటి వరకూ ఇచ్చిన రూ.2000 పెన్షన్ కూడా ఇవ్వలేదని హరీశ్ రావు గుర్తు చేశారు. రోజూ కరంట్ ఆరుసార్లు పోతున్నదని ప్రజలు చెబుతున్నారని అన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలు అన్నీ ఇన్నీ కాదని, ఆరు లక్షల మంది ఆటో డ్రైవర్లను రోడ్ల మీదకు ఈడ్చారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రుణ మాఫీ హామీ సంగతేమిటని హరీశ్ రావు ప్రశ్నించారు. తిట్ల పురాణం తప్ప మీరు చేసిందేమిటని నిలదీశారు. రైతులకు రుణ మాఫీ హామీ ఏమైందన్నారు. ఈ నెల నుంచే రూ.4000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.7 లక్షల కోట్ల అప్పు ఉందని సీఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు చెబుతున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ఆదిలాబాద్ జిల్లాకు వెళ్లి రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పారని అన్నారు. కానీ మన్యాన్ని విష జ్వరాల నుంచి కాపాడింది బీఆర్ఎస్ అని గుర్తు చేశారు. అంతకుముందు హరీష్ రావు భద్రాచల రామయ్యను దర్శించుకున్నారు.

వైభవంగా శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

ఉత్సవాలసౌ అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం

కరీంనగర్,ఫిబ్రవరి 3 (జనంసాక్షి): కరీంనగర్ పట్టణం టీటీడీ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శనివారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 14 నుంచి 21 వరకు జరిగే శ్రీ లక్ష్మీ, పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత పారదర్శ కంగా, రాజకీయా లకు అతీతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని ప్రతి ఇంటికి బ్రహ్మోత్సవాల వేడుకల ఆహ్వానం పత్రిక అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడ ఎటువంటి సమస్యలకు తావు లేకుండా సజావుగా బ్రహ్మోత్సవాలు జరగాల న్నారు. బ్రహ్మోత్సవాలలో ఆయా శాఖల అధికారులు వారి ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాలను ముందుగానే సమీక్షించుకోవాలని వెల్లడించారు. 14వ తేదీ నాటి అధ్యయనోత్సవం నుంచి 21 నాటి శోభాయాత్రలో ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. ఖచ్చితమైన ప్రోటోకాల్ ను పాటించాలని సూచిం చారు. సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు మార్కెట్ రోడ్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు రూ.5 లక్షలను విరాళంగా అందించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

షబ్బీర్ అలీకి శుభాకాంక్షలు తెలిపిన జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 03 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంక్షేమ విభాగం ప్రభుత్వ సలహాదారుగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి షబ్బీర్ అలీ నియమితులైన నేపథ్యంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వాళిదాసు జగదీశ్వర్ గౌడ్ శనివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా ఆయన ఒక ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శేరిలింగంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఆశయాల ఫలాలను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తుందని, ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలను, మూల స్తంభాలను గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించడం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర రాజకీయాలలో ఎంతో అనుభవం, మంచి పరిపాలనా దక్షత కలిగిన సీనియర్ కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ కి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ విభాగం సలహాదారుగా పదవి లభించడం ప్రభుత్వం తీసుకున్న ఒక గొప్ప అడుగుగా జగదీశ్వర్ గౌడ్ అభివర్ణించారు. షబ్బీర్ అలీ నేతృత్వంలో రాష్ట్రంలోని నిరుపేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమం మరింత వేగంగా ముందుకు సాగుతుందని, తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఒక గొప్ప రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని జగదీశ్వర్ గౌడ్ ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రిని కలిసిన మేయర్ జక్కా

మేడిపల్లి జనంసాక్షి: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల. చంద్రశేఖర్ రావును ఆయన నివాసంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.. పీర్జాదిగూడ కార్పొరేషన్ అభివృద్ధి పనుల గురించి కెసిఆర్ అడిగి తెలుసుకున్నట్లు జక్కా వెంకటరెడ్డి తెలిపారు..

డాటా ఎంట్రీ ఉద్యోగాల పేరుతో మోసం

నలుగురు సభ్యుల ముఠా అరెస్ట్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 03 (జనంసాక్షి) : ఆన్లైన్ డాటా ఎంట్రీ ప్రైవేట్ ఉద్యోగాల పేరుతో పలువురిని మోసం చేసిన పబ్బం గడుపుకుంటున్న నలుగురు సభ్యుల ముఠాను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసు విభాగం అధికారులు అదుపులోకి తీసుకొని రిమాండ్ తరలించిన ఘటన శనివారం కమిషనరేట్ పరిధిలో చోటు చేసుకుంది. సైబర్ క్రైమ్స్ డిసిపి వెల్లడించిన వివరాల ప్రకారం... గుజరాత్ రాష్ట్రం సూరత్ కు చెందిన రాహుల్ అశోక్ బాయ్ భావిస్కార్(25), ఒక ఫేక్ ఐటీ కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు నటిస్తూ గుజరాత్ కి చెందిన సాగర్ పాటిల్ (24), కల్పేష్ తోరత్ (26), నీలేష్ పాటిల్(24) తన ముఠాలో సభ్యులుగా చేర్చుకొని దేశంలోని 25 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆన్లైన్ ద్వారా ' ఫ్లోరా సొల్యూషన్స్' కంపెనీ పేరుతో ప్రైవేటు ఉద్యోగాలను, డాటా ఎంట్రీ, టైపింగ్ ఉద్యోగాలను కల్పిస్తామని నిరుద్యోగులకు ఆశ చూపి ముందుగా కొంత మొత్తం వారి వద్ద నుండి ఫీజుల రూపంలో వసూలు చేసి వారికి ఉద్యోగం పేరుతో ఒక చిన్న అవకాశాన్ని కల్పించి దానిని తప్పుగా టైప్ చేశారని చెబుతూ ఉద్యోగం నుండి తొలగించినట్టు నాటకమాడి పైగా మీరు చేసిన తప్పిదం వల్ల తమకు నష్టం జరిగిందని లీగల్ నోటీసు పంపి అధిక మొత్తం వసూలు చేస్తూ ఇలా ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్న ముఠాను గూర్చి సైబరాబాద్ పోలీసులకు ఓ బాధిత మహిళ ఫిర్యాదు చేసింది. తనను మోసం చేసిన తీరును, తన వద్ద నుండి 6.17 లక్షల నగదును అసలు చేసిన విధానాన్ని ఫిర్యాదులో పొందుపరచగా.. సవాలుగా తీసుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు సమాచారం మేరకు కేసును దర్యాప్తు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కాగా నిందితులు ఇప్పటి వరకు 358 కేసులలో భాగస్వాములుగా ఉన్నట్టు, బాధితుల వద్ద నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్టు డిసిపి పేర్కొన్నారు. ప్రజలు, నిరుద్యోగులు చిన్న చిన్న ఆశలకు మోసపోవద్దని, పెద్ద మొత్తంలో డబ్బులు ఆశగా చూపి నిందితులు ఇలాంటి ఉచ్చులు బిగిస్తారని డిసిపి తెలిపారు.

దేవుల నాయక్ కు ప్రభుత్వం బాసటగా నిలవాలి

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 03 (జనంసాక్షి) : రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఆటో డ్రైవర్ల పాలిట శాపంగా మారిందని, ఎంతోమంది ఆటో రంగాన్ని నమ్ముకున్న డ్రైవర్ లు ఉపాధి లేక ఆత్మహత్యలకు పూనుకుంటున్నారని, ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యలేనని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ స్పష్టం చేశారు. శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ఉపాధి లేక ప్రజాభవన్ ముందే ఆటోను తగలబెట్టుకున్న ఆటో డ్రైవర్ మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండాకి చెందిన గిరిజన సామాజిక వర్గానికిచెందిన దేవ్లా నాయక్ అని, ఆయన కుటుంబాన్ని ఆదు కోవాల్సిన బాధ్యత ముమ్మాటికి రాష్ట్ర ప్రభుత్వం పైనే ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఈ మేరకు మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శనివారం పరామర్శించి ధైర్యంగా ఉండాలని హితవు పలికారు. దేవ్లా నాయక్ కుటుంబానికి అన్ని విధా లుగా అండగా ఉంటానని, ధైర్యంగా ఉండాలని, మనో ధైర్యంతో ముందుకు వెళ్లాలని, కుటంబం, పిల్లలను ఇబ్బంది పెట్టుకోకూడదని ఎమ్మెల్యే దేవ్లా నాయక్ కు సూచించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే తాము అడ్డుకోమని, ఇదే సమయంలో అదే మహిళలను, ఇతరులను నమ్ముకుని ఆటో రంగంలో కొనసాగుతున్న ఆటో డ్రైవర్ భవిష్యత్తును కూడా దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మంచి నిర్ణయం తీసు కోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఆటోడ్రైవర్ల ఆత్మ హత్యలకు వెంటనే అడ్డుకట్ట వేయాలని, ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించడంతోపాటు ఉపాధి కోల్పోయిన ప్రతి ఆటో డ్రైవర్ కుటుంబానికి నెలకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని యుద్ధ ప్రాతిపదికన ప్రకటించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ప్రజాపాలన తెస్తామని అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతి రేకిగా మారిపోయిందని, అనాలోచిత విధానాలతో, ఒక హామీని అమలుచేసే హడావుడిలో మరో వర్గాన్ని తీవ్రంగా దెబ్బతీయడం సరికాదన్నారు. ప్రజాభవన్ ముందే ఆటోకు ఒక డ్రైవర్ నిప్పు పెట్టుకున్నా.. ముఖ్యమంత్రి ఇప్పటివరకు దీనిపై స్పందించకపోవడం అత్యంత దురదృష్టకరమని ఎమ్మెల్యే గాంధీ దుయ్యబట్టారు. గత పదేళ్లు తెలంగాణలో సబ్బండవర్గాలు సంతోషంగా ఉండగా కేవలం 55 రోజుల కాంగ్రెస్ పరిపాలనలో సమాజంలోని అనేక వర్గాలు అతలాకుతలం అవుతున్నాయని, ఇది రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత రాహిత్యానికి నిదర్శనమని ఎమ్మెల్యే ఆరోపించారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, పార్టీ నాయకులు స్వామి నాయక్, హన్మంత్ నాయక్, తిరుపతి నాయక్, గోపి నాయక్, సుధాకర్, కమలాకర్, మోహన్ నాయక్, జితేందర్ నాయక్, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పల్లెను ప్రగతికి తార్కాణంగా తీర్చిదిద్దాం

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

తాజా మాజీ సర్పంచులకు ఘన సత్కారం

పటాన్చెరు, ఫిబ్రవరి3 (జనంసాక్షి) ప్రజాస్వామ్యంలో పదవులు అత్యంత బాధ్యతతో కూడుకున్నవని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తే ప్రజల ఆశీర్వాదం పొందవచ్చని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో.. తాజా మాజీ సర్పంచులకు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులను శాలువా, మేమొంటో తో సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాటా ్లడుతూ.. ప్రజల ఆశీర్వాదంతో ఐదు సంవత్సరాల పాటు గ్రామాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి మరో ఐదు, ఆరు నెలల పాటు స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించే ఆలోచన లేదని, అప్పటివరకు గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి బాధ్యతతో పనిచేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దశాబ్ది కాలంలో ప్రతి పల్లెను ప్రగతికి ప్రతీకగా తీర్చిదిద్దామని తెలిపారు. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా జనాభా సంఖ్య కు అనుగుణంగా ప్రతినెల నిధులు విడుదల చేస్తూ మౌలిక కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న చర్యల మూలంగా జాతీయస్థాయి అవార్డులు సైతం తెలంగాణ పల్లెలు అందుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీలు దేవానందం, సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసిలు సుప్రజా వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సెవెన్ సీటర్ ఆటో డ్రైవర్లకు న్యాయం చేస్తా : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, ఫిబ్రవరి 3 (జనంసాక్షి) ఎల్బీనగర్ సెవెన్ సీటర్స్ ఆటో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సెవెన్ సీటర్స్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలను సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.దానిలో బాగంగా బి.ఎన్.రెడ్డి.నగర్ నుంచి సంతోష్ నగర్,ఎల్.బి.నగర్ నుంచి సంతోష్ నగర్ వరకు గతంలో ఆటోలో నడపడం జరిగేది. ప్రస్తుతం ట్రాఫిక్ పోలీస్ అధికారులు సంతోష్ నగర్ వరకు రాకుండా కేవలం ఆర్.టీ.సీ.కాలనీ వరకు మాత్రమే అనుమతించడం జరుగుతుందని, దింతో ప్రయాణికులు ఎవరు మా ఆటో ఎక్కడం లేదని ఆవేదనతో తెలిపారు. అలాగే ఒకవేళ వెళ్లినట్లు అయితే చాలన్లు రాయడం జరు గుతుంది అని తెలిపారు. మీరే మా యందు దయతలచి పోలీస్ ఉన్నత అధికారులచే మాట్లాడి మమ్మల్ని ఆదుకో వాలని కోరారు. దీనికి స్పందించిన సుధీర్ రెడ్డి వెంటనే సంబంధించిన సంతోష్ నగర్, ఎల్బీనగర్ ట్రాఫిక్ ఏ.సీ. పీ.లతో ఫోన్లో మాట్లాడడం జరిగింది.ఆటో డ్రైవర్ల ఇబ్బందులు వారికి వివరించడం జరిగింది.దానిలో బాగంగా రెండు రోజుల్లో సంబంధించిన పోలీస్ అధికారులచే సమావేశం ఏర్పాటు చేసి తగు న్యాయం చేస్తామని సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు.దానికి ఆటో డ్రైవర్స్ యూనియన్ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో సెవెన్ సీటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సంతుయాదవ్,ఉపాదక్షులు ఛాన్ పాషా,అజీమ్,జనరల్ సెక్రటరీ మహేం దర్,జాయింట్ సెక్రటరీ నర్సింహ,కోశాధికారి లింగం,సభ్యులు లింగమయ్య,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేళ్లకు అక్రమ నిర్మాణం కూల్చివేత

- శ్రీనగర్ కాలనీలో అక్రమ నిర్మాణంపై చర్యలు
- అక్రమ నిర్మాణాలు నిర్మిస్తే కఠిన చర్యలు తప్పవు
- జిహెచ్ఎంసి అధికారులు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 03 (జనంసాక్షి): చట్టాలు ఎన్ని వచ్చినా కొందరికి చుట్టంగా మారుతు న్నాయి. అక్రమ నిర్మాణాలను నిర్మించేందుకు గత ప్రభుత్వం తీసుకువచ్చిన టి ఎస్ బి పాస్ అబ్బాస్ ఫాల్ అవుతుంది. గత ప్రభుత్వంలో టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అక్రమ నిర్మాణదారులకు అండగా ఉండడంతో అధికారులు ఏమి చేయలేక పోయారు. రాజకీయ ఒత్తిడితో డీలపడ్డ టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రస్తుత ప్రభుత్వం స్వేచ్ఛ ఇవ్వడంతో అక్రమ నిర్మాణాలపై కొరడా చూపిస్తు న్నారు. ఈ నేపథ్యంలో సర్కిల్ -18 లోని శ్రీనగర్ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అంతస్తులను శనివారం అధికారులు నేలమట్టం చేశారు. అక్రమ నిర్మాణదారులకు అధికారులు నోటీసులు ఇచ్చిన ఇవి ఏమి తమకు పట్టనట్టు అధికారులని బెదిరించే స్థాయికి నిర్మాణదారులు వెళ్లడం వెనక స్థానిక ప్రజా ప్రతినిధులు, అమాత్య లు అండగా ఉండడమే కారణం. జిహెచ్ఎంసి కి గుండెకాయ లాంటి ఖైరతాబాద్ జోన్ సర్కిల్ -18 లో ఎవరికైనా నోటీసు ఇవ్వగానే గత ప్రభుత్వ ఎమ్మెల్యే, కార్పోరేటర్లు, అమాత్యులు జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫోన్ చేసి ఒత్తిడి తెచ్చేవారు. అక్రమ నిర్మాణదారులు వారి అండతో రెచ్చిపోయేవారు. అక్రమ నిర్మాణాలను నిర్మూలిం చేందుకు గతంలో జిహెచ్ఎంసి లో పనిచేసిన కమీషనర్ లోకేష్ కుమార్ జిహెచ్ఎంసి ఖజానా నింపడమే కాక అక్రమ నిర్మాణాలు అక్రమ నిర్మాణాలు నిర్మూలించేందుకు టిడిఆర్ పద్ధతిని తీసుకువచ్చారు. బంజారా హిల్స్, జూబ్లీహిల్స్, షేక్పేట్ ఇక్కడ స్థలం ఖరీదు లక్షల్లో ఉండడంతో నిర్మాణదారులు, బిల్డర్లు టి డి ఆర్ తీసుకోకుండా జిహెచ్ఎంసి అనుమతులకు విరుద్ధంగా అధిక అంతస్తులను నిర్మిస్తున్నారు. గత ప్రభుత్వం లో తీసుకువచ్చిన టి ఎస్ బి పాస్ చట్టాన్ని స్వయంగా బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులే తుంగలో తొక్కేవారు. అక్రమ నిర్మాణదారుల వద్ద లక్షల్లో వసూలు చేస్తూ జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులపై జులుమ్ చెలాయించేవారు. ఎవరికైనా నోటీసులు జారీ చేయగానే అమాత్యుల నుంచి ఫోన్ వెళ్ళేది. వారిని ఏకంగా ఫోన్లోనే బెదిరించిన చరిత్ర టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులదే గత ప్రభుత్వ హయాంలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని చూస్తే బెదిరింపులకు పాల్పడేవారు. ప్రభుత్వం మారడంతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక హైదరాబాద్ పై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. అధికారులకు శాఖపరమైన చర్యలు తీసుకునేలా ఫ్రీడం ఇవ్వడంతో టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్నారు. సదరు నిర్మాణదారుడు నిబంధనలకు నిర్మించడమే కాక అదనంగా మూడు అంతస్తులు టెంట్ హౌస్ నిర్మించడంతో జిహెచ్ఎంసికి రావలసిన మూడు కోట్ల ఆదాయం కోల్పోయింది. డి డి ఆర్ తో అంతస్తులు కొనుగోలు చేయాల్సి ఉన్న అమాద్దుల అండతో అక్రమ నిర్మాణాన్ని చేపట్టారు. ఇట్టి భవనాన్ని అధికారులు కూల్చివేసి కూల్చివేసి చేశారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

సర్కిల్ - 18 పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని టౌన్ ప్లానింగ్ అధికారులు హెచ్చరించారు. శ్రీనగర్ కాలనీలో అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన భవన యజమానికి గత ఆరు నెలలుగా నోటీసులు ఇచ్చిన స్పందించడం లేదని చెప్పారు. ఉన్నత అధికారుల ఆదేశాలతో అక్రమ నిర్మించిన మూడు అంతస్తులతో పాటు భవనాన్ని సీజ్ చేస్తున్నట్టు చెప్పారు.

పంచాయతీ ప్రత్యేక అధికారులు

తక్షణమే విధులకు హాజరు కావాలి

జిల్లా కలెక్టర్ జి రవి నాయక్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా విధులకు నియమించబడిన అధికారులందరూ తక్షణమే విధులకు హాజరై రిపోర్టు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ ఆదేశించారు. శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి ,మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క), పంచాయతీరాజ్ ,గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా లు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆయన కలెక్టర్ కార్యాలయం నుండి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులందరూ వారికి కేటాయించిన గ్రామాలన్నింటిని వెంటనే

సందర్శించి గ్రామంలో పారిశుద్ధ్యం, తాగునీరు ,మౌలిక సదుపాయాలను విశ్లేషణ చేయాలని, గ్రామపంచాయతీ చట్టాన్ని పూర్తిగా అవగాహన చేసుకోవాలని కోరారు. సోమవారం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులందరికీ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సర్పంచుల స్థానంలో ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులుగా నియమించబడినందున ఇకపై పంచాయతీ కార్యదర్శులు అందరూ గ్రామాలలోనే అందుబాటులో ఉండాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీల నిర్వహణ విషయంపై ఏలాంటి ఫిర్యాదు వచ్చిన తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామపంచాయతీలలో విద్యుత్ బిల్లులు, ఇతర బిల్లులన్నీ సకాలంలో చెల్లింపులు చేయాలని ,ఈ నెల 7 నుండి 15 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవను నిర్వహించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈఓ జ్యోతి, మిషన్ భగీరథ ఎస్ ఈ వెంకటరమణ, డిఆర్‌డిఓ యాదయ్య, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, తదితర శాఖ అధికారులు హాజరయ్యారు.

కురుమల అన్ని రంగాల్లో ముందుండాలి

ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

చేర్యాల ఫిబ్రవరి 03 (జనం సాక్షి) :

కురుమల అన్ని రంగాల్లో ముందుండాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం యాదగిరి గుట్ట దేవాలయం ఆవరణలో కురుమ సంఘం క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కురుమలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా విద్య పరంగా అన్ని రంగాలలో ముందుకు సాగుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కురుమల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కురుమల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు అందె బీరయ్య, అందె అశోక్, అందె నాని బాబు, మీస పార్వతి- సత్యనారాయణ, కామల్ల అనిల్, జంగిలి యాదగిరి, మీస సత్యనారాయణ, చిగుళ్ల రాములు, మేక యాదగిరి, బండారి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

కొల్చారం జనం సాక్షి:

మండల కేంద్రమైన కొల్చారం లోతు వాగు శివారులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొల్చారం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు మహమ్మద్, ఆరిఫ్‌ల కుటుంబ సభ్యులను శనివారం నరసాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉమా రాజ గౌడ్ సర్పంచ్ మాజీ చెన్నయ్య, సహకార సంఘం చైర్మన్ మనోహర్, మాజీ సిడిసి చైర్మన్ నరేందర్ రెడ్డి, టిఆర్ఎస్ జిల్లా నాయకులు, ప్రవీణ్, నాయకులు ప్రభాకర్, ఏడుపాయల ఆలయ కమిటీ సభ్యులు బాగా రెడ్డి, సోమ నర్సింహులు, మాజీ సర్పంచ్ ఇందిరా ప్రియదర్శిని సందీప్, మోహినొద్దిన్, దుర్గాప్రసాద్ గౌడ్, కృష్ణ పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించి పేరు ప్రతిష్టలు పెంచాలి

పద్మశ్రీ అవార్డు గ్రహీత కొందన్న

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

క్రీడాకారులు క్రీడల్లో రాణించి జన్మభూమి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత దాసరి కోందన్న అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో అండర్ 8,10,12,14 ఏళ్ల అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు తాను చిన్నప్పుడు ఆటలు అడానని పాటలు పాడానని అన్నారు. తాను పాడిన పాటను సంగీతాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించింది అన్నారు. అది తనకు ఎంతో గర్వ కారణం అన్నారు.మీరు కూడా క్రీడల్లో రాణించి జన్మభూమి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, డి వై ఎస్ ఓ వెంకటేష్, ఎచ్ ఎం.వెంకటయ్య, కోచ్ లు జగదీష్, శ్రీలత, అరవింద్, పి ఇయిలు రాజేష్, రాధిక, శిల్ప, అజిత్ గౌడ్, రమేష్, పర్వీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే అభివృద్ధిలోకి వస్తాం

బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలి

జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి టౌన్ జనం సాక్షి:

విద్య అన్నది అత్యంత ప్రధానమైనదని, విద్యతోనే అన్ని విధాల అభివృద్ధిలోకి వస్తామని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రిన్స్ పైప్స్ ఇండస్ట్రీ సహకారంతో మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆడపిల్లలకు అండగా ఉన్నత చదువులకు ఆర్థిక చేయూత (స్కాలర్షిప్స్) అందించే కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ విద్య అన్నది అత్యంత ప్రధానమైనదన్నారు. అందులో అమ్మాయిలు తప్పని సరిగా చదువుకోవాలన్నారు. తమకంటూ ఓ ఆశయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. తమ ఆశయాన్ని సాధించేలా చదువుకోవాలని ఉద్భోదించారు. ఈ సందర్భంగా ప్రిన్స్ పైప్స్ యజమాన్యాన్ని, మహిత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. సదాశివపేట మండలంలోని వెంకటాపూర్, కోనాపూర్, వెల్టూర్, నిజాంపూర్, నంది కంది, పెద్దాపూర్, కోల్కూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులలో చదువులో చురుకైన 50 మంది బాలికలను గుర్తించి, వారు పదవ తరగతి తదుపరి చదువు కొనసాగించడానికి ప్రిన్స్ పైప్స్ వారు ఆర్థిక చేయూతగా ఒక్కొక్కరికి పదివేల రూపాయల స్కాలర్షిప్ ను అందిస్తున్న ట్లు జిల్లా విద్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. సంబంధిత స్కాలర్షిప్ ను ఆయా విద్యార్థుల ఖాతాలలో జమ చేస్తారని తెలిపారు. అదేవిధంగా సంబంధిత (7) పాఠశాలల్లోని 8, 9వ తరగతి చదువుతున్న 412 మంది విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్, జామెంట్రీ బాక్స్, పెన్నులు, తదితర కిట్స్‌ను అందజేస్తున్నట్లు తెలిపారు.

అనంతరం ఏడు పాఠశాలల్లో గుర్తించిన 50 మంది పదవ తరగతి విద్యార్థులకు సంబంధించిన ఐదు లక్షల రూపాయల చెక్కును, 8 ,9వ తరగతి విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, కిట్స్‌ను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వర్లు, ఎంఈఓ, ప్రిన్స్ పైప్స్ ఇండస్ట్రీ ప్రతినిధులు, మహిత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ జుడిషియల్ అధికారుల సమావేశానికి విచ్చేసిన హైకోర్టు జడ్జి ఎన్.వి శ్రవణ్ కుమార్

మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్, ఎస్పీ

ఘన స్వాగతం పలికిన జిల్లా జడ్జీలు

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

జ్యుడీషల్ అధికారుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం శనివారం జిల్లాకు వచ్చిన రాష్ట్ర హైకోర్టు జడ్జి మరియు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి ఎన్.వి .శ్రవణ్ కుమార్‌ను జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్, జిల్లా జడ్జి పాపిరెడ్డిలు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలను అందజేశారు. ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా కోర్ట్ జడ్జిలు హైకోర్టు జడ్జికి ఆర్‌అండ్‌బి అతిథి గృహం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు, డిఎస్పి మహేష్, రెవిన్యూ అధికారులు, కోర్ట్ ధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనీ నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ అన్నారు.జాతీయ న్యాయ సేవాధికార ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ దినోత్సవంపై నారాయణపేట టౌన్ గవర్నమెంట్ హాస్పిటల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి జి శ్రీనివాస్ మాట్లాడుతూ చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. కాన్సర్ గురించి అవగాహన పెంపొందించడానికి, దాని నివారణ, గుర్తింపును, చికిత్సను ప్రోత్సహించేందుకు ప్రతీయేట ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంగా గుర్తిచారు. మన దేశంలో క్యాన్సర్ బారిన పడుతున్న వారిసంఖ్య ఏటా పెరుగుతూ వస్తోంది. చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ముఖ్యంగా ఏడు రకాల క్యాన్సర్లతో ఎక్కువగా బాధపడుతు

న్నారు. ఊపిరితిత్తులు, బ్రెస్ట్, నోటి, గర్భాశయ, కడుపు, అన్నవాహిక, లివర్ క్యాన్సర్లతో బాధపడుతున్నారు. స్మోకింగ్ వల్ల ఊపిరితిత్తులు, నోరు, గొంతు, ప్యాంక్రియాస్, మూత్రాశయం, గర్భాశయం, మూత్రపిండాల క్యాన్సర్‌తో సహా వివిధ రకాల క్యాన్సర్లు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. క్యాన్సర్ చాలా రకాలు ఉన్నాయి.. మగవారిలో ఎక్కువగా ఊపిరితిత్తులు, ప్రోస్టేట్, కొలొరెక్టల్, కడుపు, లివర్ క్యాన్సర్లు ఎక్కువగా వస్తాయి. మహిళలలో బ్రెస్ట్, కొలొరెక్టల్, ఊపిరితిత్తులు, గర్భాశయ, థైరాయిడ్ క్యాన్సర్‌తో బాధపడే ప్రతి ఒక్కరికి.. వివిధ లక్షణాలు కనిపిస్తాయి. మనం ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారం తీసుకోవడం చాలా ముఖ్యం. మన డైట్‌లో మొక్కల అధారత ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. బ్రకలీ, చిక్కుళ్లు, బీన్స్, క్యారెట్, గ్రీన్ టీ, వెల్లుల్లి, అల్లం, పసుపు, మిరియాలు, సాల్మన్, దానిమ్మ, నారింజ వంటి ఆహార పదార్థాలు వీటికి క్యాన్సర్ ముప్పును తగ్గించే సామర్థ్యం ఉందని న్యాయమూర్తి ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు అవగాహన కల్పించారు. ఈ క్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సెల్స్ కే లక్ష్మిపతి గౌడ్, దత్తాత్రేయ, నాగేశ్వరి, డిస్ట్రిక్ట్ హెల్త్ ఆఫీసర్ సౌభాగ్య లక్ష్మి, హాస్పిటల్ సుపేరింటేడెంట్ రంజిత్ హాస్పిటల్ సిబ్బంది పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎన్నికల సర్వేలకు కేరాఫ్ 'జనంసాక్షి'

నిజాలు నిర్భయంగా రాయడంలో "జనంసాక్షి" కీలక పాత్ర

క్యాలెండర్ ఆవిష్కరణలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

చేర్యాల ఫిబ్రవరి 03 జనం సాక్షి:

ఎన్నికల సర్వేలకు కేరాఫ్‌గా నిలుస్తూ నిజాలను నిర్భయంగా రాయడంలో జనంసాక్షి కీలక పాత్ర పోషిస్తుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం యాదగిరి గుట్ట దేవాలయం ఆవరణలో చేర్యాల మండల రిపోర్టర్ అందె అశోక్ తో కలిసి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రభుత్వ విప్ అయిలయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాలను నిర్భయంగా రాయడంలో ముందుంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తుందని, కరోనా విపత్కర పరిస్థితుల్లో పేపరు పేజీలు పెంచి ప్రత్యేక కథనాలు ప్రచురించిందని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా సమస్యల పరిష్కారానికి మీడియా ద్వారా కృషి చేస్తూ ఎన్నికల సర్వేలకు కేరాఫ్ గా ముందుగా తుది ఫలితాలు ప్రకటిస్తుందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో పత్రికా, ఎలక్ట్రానిక్ మీడియా మరింత ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు అందె బీరయ్య, మీస పార్వతి-సత్యనారాయణ, అందె నాని బాబు, కామల్ల అనిల్, జంగిలి యాదగిరి, బాల రాం, మీస సత్యనారాయణ, చిగుళ్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే క్యాన్సర్‌ను శాశ్వతంగా నిర్మించగలం

వనపర్తి ప్రిన్సి పల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి. రవి కుమార్

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 03(జనం సాక్షి)

వనపర్తి పట్టణ శివారులో గల మాతా శిశు ఆరోగ్య కేంద్రం నందు నేడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమా నికి బి రవికుమార్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి

ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరికి క్యాన్సర్ పై అవగాహన కల్పించినప్పుడే దానిని శాశ్వతంగా నిర్మించగలమని తెలియజేశారు. క్యాన్సర్‌ను నిర్మూలించడంలో ముఖ్య భూమిక డాక్టర్లదేనని వైద్యులకు మరొక పేరు వైద్యో నారాయణుడు అంటారని తెలియజేశారు. సమాజంలో స్మోకింగ్, గుటుక, పొగాకు నమలడం, సెకండ్ హ్యాండ్ స్మోకింగ్, ఆల్కహాల్, ఒబేసిటీ, వ్యాయామం చేయకపోవడం, డ్రగ్స్, దీర్ఘకాలంగా మందులు వాడడం తదితర కారణాల మూలాన క్యాన్సర్ రావడానికి అవకాశం ఉందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి ఈ క్యాన్సర్ మహమ్మారిని గురించి సామాన్యులకు అవగాహన కల్పిస్తే శాశ్వతంగా నిర్మూలించవచ్చని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జి. ఉత్తరయ్య, డిప్యూటీ లీగలేడు డిఫెన్స్ కౌన్సిల్, ఎం శ్రీదేవి, అసిస్టెంట్ డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్, డాక్టర్లు సి ఎస్ ఆర్ ఎమ్ ఓ, రవిశంకర్ ఆర్ఎంఓ, బంగారయ్య, ప్రొఫెసర్లు అరుణ కుమారి, కిరణ్మై , జేరూహ, అరుణ్ జ్యోతి మరియు డాక్టర్లు, న్యాయవాదులు నరేందర్ బాబు, శంకర్, త్రినాథ్, చిరంజీవి, రేణుక, ప్రవీణ్ సఖి సెంటర్ నిర్వాహకురాలు కవిత, స్టాఫ్ నర్సులు,హాస్పటల్ సిబ్బంది లోకా దాలత్ సిబ్బంది నాగరత్నమ్మ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి ఎమ్మెల్యే మేఘన్నను పొగడ్తలతో ముంచెత్తిన మంత్రి పొంగులేటి

వనపర్తి బ్యూరో, ఫిబ్రవరి 03(జనం సాక్షి)

వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం మంత్రి పోంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలవటానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్థానిక నాయకులతో కలిసి తెలంగాణ సచివాలయానికి శనివారం వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నా దత్తత నియోజకవర్గం నుండి ఒక వీరుడిని గెలిపించారంటూ నాయకులతో హర్షం వ్యక్తం చేస్తూ..వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ చేశారు.

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి బ్యూరో,ఫిబ్రవరి 03(జనం సాక్షి)

గ్రామ పంచాయతీకి నియమించబడిన ప్రత్యేక అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ములుగు జిల్లా నుండి రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డి.అనుసూయ (సీతక్క) గ్రామ పంచాయతీకి నియామకైన ప్రత్యేక అధికారుల బాధ్యతలు, విధుల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఫిబ్రవరి, 7 నుండి 15 వరకు వారం రోజుల పాటు ఆయా జిల్లాలలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య వారొత్సవాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ప్రత్యేక అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామస్థాయిలో ఏ ఒక్క ఇంటికి తాగు నీటి సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. పారిశుధ్య వారోత్సవంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ఎక్కడ. ఏమి సమస్యలు ఉన్నాయి, తాగు నీటికి పైప్ లైన్ లు ఎక్కడ లేవు, ఎక్కడైనా లీకేజీ లు ఉన్నాయా నీరు రాకపోవడానికి గల కారణాలు ఎంటి అనేది గుర్తించి పనుకు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలన్నారు. ఇందుకోసం నియోజకవర్గానికి 10 కోట్ల చొప్పున కేటాయించిన నిధులను సైతం ఖర్చు చేసుకోవచ్చన్నారు.ఇప్పటి వరకు తాగు నీటికి మిషన్ భగీరథ శాఖ వారు పర్యవేక్షించేదని,ఇక నుండి గ్రామ పంచాయతీ నుండి ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో వెళుతుందన్నారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు, నర్సరీల పర్యవేక్షణ, సెగ్రిగేశన్ షేడ్, ఉపాధిహామీ వంటి అన్ని కార్యక్రమాలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని జిల్లాల్లో ప్రత్యేకాధికారులకు ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించి పంచాయతీ రాజ్ యాక్తుపై అవగాహన కల్పించాలని సూచించారు.ఉపాధిహామీలో ప్రతి లేబర్‌కు పని కల్పించటం,వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని వారికి పనిచేసెచోట తాగు నీరు, కనీస వైద్య సదుపాయం, నీడ కల్పించటం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 255 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించటం జరిగిందన్నారు. వారు బాధ్యతలు సైతం తీసుకున్నారని, సోమవారం ఫిబ్రవరి 5వ తేదీన ఒకరోజు ప్రత్యేకాధికారులకు ఒరియంటేషన్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి పంచాయతీ రాజ్ యాక్ట్‌పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సల్తనియ, పంచాయతీరాజ్ కమిషనర్ హనుమంత్ రావు, జిల్లా నుండి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ప్రత్యేకాధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండల కేంద్రంలో మాజీ మంత్రి , జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి కేక్ తినిపిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.
మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

గ్యాస్ పథకం ప్రారంభానికి ప్రియాంకను ఎలా ఆహ్వానిస్తారు

ఇంద్రవెల్లి సభతో ఎంత ఖర్చు పెట్టారో చెప్పాల్సిందే

ఛార్టెడ్ ఫ్లైట్లతో తిరుగుతూ ప్రజాధనం వృదా చేస్తున్న సిఎం

పూలే విగ్రహం కోసం 12న ఇందిరాపార్క్ వద్ద ధర్నా

మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి 3 (జనంసాక్షి):
రూ.500లకే గ్యాస్ పథకం ప్రారంభానికి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంకాగాంధీని ఆహ్వానించడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభ్యంతరం వ్యక్తంచేశారు. ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంకా గాంధీని ఏ హోదాలో ఆహ్వానిస్తారని ఆమె ప్రశ్నించారు. శనివారం కవిత మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలకు పార్టీ నేతలను ఆహ్వానిస్తే నల్ల బెలూన్లు ఎగరేస్తామని స్పష్టం చేశారు. ఇంద్రవెల్లిలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం అని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు. అమర వీరులకు కూడా కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంద్రవెల్లిలో ఉదయం ప్రభుత్వ కార్యక్రమం జరిగితే సాయంత్రం పార్టీ సభ నిర్వహించారని పేర్కొన్నారు. ఇదంతా ప్రజాధనం దుర్వినియోగం కాదా అని ప్రశ్నించారు. శుక్రవారం ఇంద్రవెల్లిలో జరిగిన సభ ఖర్చెంత అని నిలదీశారు. 'సీఎం రేవంత్ రెడ్డి చార్టర్డ్ ఫ్లైట్లలో ఢిల్లీకి వెళుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనల ఖర్చు ఎంతని ప్రశ్నించారు. తనకు కాన్వాయ్ అక్కర్లేదని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఆయన కాన్వాయ్ హైదరాబాద్ నగరంలో వెళుతుంటే ట్రాఫిక్ జామ్ అవుతున్నదని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. 'మేం పాలనను వికేంద్రీకరించాలని కోరుకున్నాం. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పేరుతో కేంద్రీకరణ కోరుకుంటున్నది. ప్రజా దర్బార్ ఒక రోజు మురిపమే. సీఎం రేవంత్ రెడ్డి ఒక్కరోజే ప్రజా దర్బార్‌కు వచ్చారు. రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పిన బాటనే కోరుకుంటున్నారు' అని అన్నారు.'ప్రతి రోజూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంపై ఏడ్చే సీఎం రేవంత్ రెడ్డి.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో 22 కుటుంబాలకు పార్టీ టికెట్లు ఇచ్చారు. అటువంటప్పు కాంగ్రెస్ పార్టీది కుటుంబ పాలన కాదా?' అని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో సీఎం రేవంత్ రెడ్డి 'యూటర్న్ సీఎం' అని రాష్ట్ర ప్రజలంతా అంటున్నారని అన్నారు. ప్రభుత్వ హామీలపై 100 రోజుల తర్వాత ప్రజా క్షేత్రంలో ఖచ్చితంగా నిలదీస్తాం అని కవిత స్పష్టం చేశారు. కాంగ్రెస్‌పార్టీ ఇప్పటికైనా తప్పులు తెలుసుకోవాలన్నారు. అమరవీరులకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రూ. 500 గ్యాస్ పథకం ప్రారంభ కార్యక్రమానికి ప్రియాంక గాంధీని పిలుస్తామని అంటున్నారని, ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంక గాంధీని ఏ హోదాలో పిలుస్తారని ప్రశ్నించారు. కనీసం సర్పంచ్‌గానైనా గెలిచారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంక గాంధీని పిలిస్తే నల్ల బెలూన్లతో నిరసన తెలుపుతామని కవిత స్పష్టం చేశారు. కుటుంబ పాలన అని కేసీఆర్‌పై ఏడ్చిన కాంగ్రెస్ 22 కుటుంబాలకు టికెట్ ఇచ్చిందని కవిత ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి నోటా ఇప్పటి వరకు జై తెలంగాణ అన్న మాట రాలేదని, అమరులకు కనీసం నివాళులు కూడా అర్పించలేదన్నారు. అమర జ్యోతి వద్దకు వెళ్ళే తీరిక కూడా లేదని విమర్శించారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో పెడతారా లేదా? అని ప్రశ్నించారు. బీసీ జనగణన చేయకుండా బీసీలకు రిజర్వేషన్లు ఎలా ఇస్తారన్నారు. ఇప్పటి వరకు మీరు చేసిన నియామకాల్లో ఎస్సీ, బీసీల వాట ఎంత అని నిలదీశారు.

అందరినీ పిలిచినట్లే కంచ ఐలయ్యను తమ రౌండ్ టేబుల్ సమావేశానికి పిలిచామని కవిత అన్నారు. సీఎం దగ్గర మార్కులు కొట్టేయడానికి కంచ ఐలయ్య అలా మాట్లాడారని అన్నారు. అసెంబ్లీలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా చేస్తామని కవిత స్పష్టం చేశారు. ఇకపోతే గత అరవై రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని కవిత అన్నారు. ముఖ్యమంత్రి నోట ఇప్పటివరకూ జై సోనియమ్మ అనే తప్ప జై తెలంగాణా అని ఒక్కసారి కూడా రాలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ సభల కోసం ప్రభుత్వ నిధులను ఖర్చు చేస్తున్నారని, ప్రభుత్వ కార్యక్రమాలకు పార్టీ నేతలను ఆహ్వానిస్తున్నారని ఇది ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సోదరులు జిల్లా సమీక్షా సమావేశాల్లో ఏ హోదాతో పాల్గొంటున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీలో జ్యోతీరావు పూలే విగ్రహాన్ని పెడతారా పెట్టరా ముఖ్యమంత్రి తేల్చి చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి తరచూ ఢిల్లీకి ప్రత్యేక విమానాల్లో వెళ్తున్నారని, వీటిని డబ్బులు ఎక్కడినుంచి వస్తున్నాయో చెప్పాలని కవిత ప్రశ్నించారు.

ఆరు గ్యారెంటీల అమలుకై
కృషి చేస్తున్నాం..

- గత ఎమ్మెల్యేలు కబ్జాలు, రౌడీయిజం కే పరిమితమయ్యారు
- కవితకు దమ్ముంటే మళ్ళీ నిజాంబాద్ లో పోటీ చేసి గెలవాలి
- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- గ్రేటర్ వరంగల్ అభివృద్ధిపై సమీక్ష సమావేశం

వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 03 (జనంసాక్షి):
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గ్రేటర్ వరంగల్ లో పలు అభివృద్ధి పనుల పై సమీక్షా కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలో జరిగింది ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ గత ప్రభుత్వ ఎమ్మెల్యే లు కబ్జాలకు, రౌడీయిజం కే పరిమితం అయ్యారు అన్నారుగతంలో ఎం పనులు జరిగినాయో ఎమ్మెల్యే నిధులులను కూడా వాడుకోలేక పోయారు, సిఎంఎఫ్, సీడీఫ్ ఫండ్ లను వాడుకోలేకపోయారు.కేంద్ర ప్రభుత్వం వరంగల్ పై సవతి తల్లి ప్రేమ చూపెట్టిందని విమర్శించారు.
వరంగల్ ఎమ్మెల్యే 3కోట్ల నిధులు కూడా వాడుకోలేదు అన్నారు. వరంగల్ ను రెండో అతి పెద్ద సిటీగా తయారు చేస్తాం.వర్ధన్నపేట లో నూతనంగా గ్రౌండ్ ను నిర్మిస్తాము.వరంగల్ బస్టాండ్ ను నూతనంగా నిర్మిస్తాం అన్నారు.ఇంద్రవెల్లి సభ పై కవిత ప్రభుత్వం డబ్బులు వినియోగించారాని మాట్లాడుతుంది. మాలిదశ ఉద్యమకారులకు ఏమి చేస్తారు అని మాట్లాడుతుంది.ప్రియాంక గాంధీ తో రెండు గ్యారెంటీలు ఏవిదంగా అమలు చేస్తారు. అని అంటుంది. హిమన్ష్ ఏ హోదా తో రాములవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు అని మంత్రి విమర్శించారు. గతంలో అమెరికా లో అంట్లు తోముకునే మీరు మాట్లాడుతారా...?
లిక్కర్ రాణి నువ్వు మాట్లాడితే ప్రజలు నవ్వుతారు. మమ్ములను విమర్శించే ముందు మీ విపులను చూసుకోవాలి.మమ్ములను విమర్శించే అర్హత మీకు లేదు.కవిత దమ్ముంటే నిజామాబాదు లో మళ్ళీ పోటీ చేసి గెలువాలి అని సురేఖ అన్నారు. జ్యోతి రావు పూలె మీద మాట్లాడుతుంది.తొమ్మిదిన్నర సంవత్సరాలనుండి లేని ప్రేమ ఇప్పుడే వచ్చిందా అని అని మంత్రి అన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాష తో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, రాధిక గుప్తా తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో నిర్మల్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి
జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి03,జనంసాక్షి,,
శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని అన్ని యాజమాన్య ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, మండల నోడల్ అధికారులు మరియు మండల విద్యాధికారులతో పదవ తరగతి పరీక్షల నిర్వహణ , సన్నదత పై జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని, మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో గతంలో లాగా నిర్మల్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా గత సంవత్సరం రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచినందుకు అందరినీ అభినందించారు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా అదే స్ఫూర్తితో జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం లో నిలపాలని, అందుకు అందరూ బాధ్యతతో కృషి చేయాలని తెలియజేశారు. ఉత్తమ ఫలితాలు సాధనకు ఏర్పరచిన 45 రోజుల ప్రత్యేక ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక్కొక్క యాజమాన్యాల వారీగా రెసిడెన్సీయల్, సోషల్ వెల్ఫేర్, మోడల్ స్కూల్, ఆశ్రమ, బీ సీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, కే జీ బీ వి, జిల్లా పరిషత్ ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో గత సంవత్సర ఫలితాలు, 10 కి 10 జీ పి ఏ సాధించిన వారి వివరాలు, సీట్లు పొందిన వివరాలు, మెరుగైన ఫలితాల సాధనకు వారు అమలు చేస్తున్న విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి ప్రగతిని విషయాల వారీగా పర్యవేక్షించాలన్నారు. ఉపాధ్యాయులు, వెనుకబడిన విద్యార్థులను దత్తత తీసుకొని, వారు ఉత్తీర్ణులయ్యే విధంగా ప్రత్యేక కార్యక్రమాలను అవలంబించాలన్నారు. ప్రతి రోజు స్లిప్ టెస్ట్ నిర్వహించాలని, వాటిని మూల్యాంకనం చేసి, విద్యార్థుల వెనుకబాటును గుర్తించి, తగిన అభ్యాసాలు కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా గణితం ఆంగ్లము విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని తెలియజేశారు. ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల ప్రగతిని పరిశీలించి, గ్రేడులు వారీగా విభజించి, ఈ సం. పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి జరగనున్నాయని, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల నుండి మొత్తం 8923 మంది ఈ పరీక్షలు రాయనున్నారని,

అందుకోసం జిల్లాలో 47 పరీక్ష కేంద్రాలు ఏర్పరిచామని, పరీక్షలకు అన్నీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు గోపీచంద్, రాజేశ్వర్ గౌడ్, అంభాజి, గంగాధర్, సెక్టోరల్ అధికారులు నర్సయ్య, శ్రీదేవి, ప్రవీణ్ కుమార్, లింబాద్రి, మండల విద్యాధికారులు శంకర్, సుభాష్, మైసాజీ, మధుసూధన్, చంద్రకాంత్, ముత్యం, మండల నోడల్ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, అన్నీ యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాను అభివృద్ధిలో ముందుంచాలి..
జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా..

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):
ఉద్యోగులందరూ నూతన సంవత్సరంలో ఉత్సాహంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి దిశగా పయనింప చేయాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. కలెక్టరేట్‌లో శనివారం టీఎన్జీవోస్ యూ నియన్ జిల్లా అధ్యక్షులు బూరుగు రవి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి కలెక్టర్ విచ్చేసి, డైరీలను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేసి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి దశరథ రామారావు, సెంట్రల్ యూనియన్ సభ్యులు షఫీ, ఠాగూర్ జ్ఞానేశ్వర్ సింగ్, కోశాధికారి అన్వర్ల బీర్, వైస్ ప్రెసిడెంట్ సాగర్, గౌసుద్దిన్, శ్రీనాథ్, జాయింట్ సెక్రెటరీ సత్యనారాయణ, ఆఫీస్ సెక్రటరీ భార్గవ్, పబ్లిసిటీ సెక్రటరీ శ్రీదేవి, ఈసీ మెంబర్ సుజాత, శ్రీకాంత్, భూపాలపల్లి సిటీ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, కార్యదర్శి విజయబాబు, కాళేశ్వరం యూనిట్ సెక్రటరీ అరుణ్ కుమార్, ట్రెజరర్ రఘు, చిట్యాల యూనిట్ సెక్రటరీ ఎం రమణ కుమార్, కిరణ్ కుమార్, సతీష్, మహేందర్ రెడ్డి, శివకృష్ణ, అచ్యుత్, చందర్, భాస్కరాచారి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడే సిఓఈ సెట్..

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు..

బెల్లంపల్లి లో 3 పరీక్షా కేంద్రాలు..

తాళ్ళగురిజాల రోడ్ లో బాలుర గురుకులం,

ఏఆర్ హెడ్ క్వార్టర్స్ రోడ్ లో మరో రెండు సెంటర్స్..

త్రాగునీరు మరియు ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు..

ఆదిలాబాద్ రీజియన్ లోని 14 పరీక్షాకేంద్రాలను పర్యవేక్షిస్తున్న ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి

బెల్లంపల్లి, ఫిబ్రవరి 3, (జనంసాక్షి) :
తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల సిఓఈ (సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ) ప్రవేశ పరీక్ష కు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు బెల్లంపల్లి సిఓఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. బెల్లంపల్లిలోని తాళ్ళ గురిజాల రోడ్ లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర సిఓఈ, ఏఆర్ హెడ్ క్వార్టర్స్ రోడ్ లో గల బాలికల గురుకులం, అదే రోడ్ లో శివాలయ దగ్గర నున్న కాసిపేట బాలుర గురుకులం లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాలను ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు సంబంధిత పరిక్షా కేంద్రాలలకు సంబంధించిన చీఫ్ సూపరింటిండేంట్ ఫోన్ నంబర్ హాల్టికెట్ లో ఉంటుందని వివరాలకు సంప్రదించవచ్చునన్నారు. ఈ రోజు ఉదయం 10:00 గంటల నుండి 1:00 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందు చేరుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రానికి వచ్చేటప్పుడు విద్యార్థులు హాల్ టికెట్ బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ను, ఎగ్జామ్ ప్యాడ్ తప్పకుండా తీసుకొని రావాలన్నారు. దరఖాస్తు చేసేటప్పుడు ఏమైనా తప్పులు దొర్లిఉంటే దానికి సరైన ఆధారాలను జిరాక్స్ కాఫీలు తీసుకొస్తే సరిచేయనున్నట్లు తెలిపారు. దీనికోసం పరీక్షాకేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసామన్నారు. పరీక్ష హాల్ లో ఇన్విజిలేటర్స్ సహాయంతో ఓయంఆర్ లో బబ్లింగ్ చేసే విధానంపై అవగాహన కల్పిస్తామన్నారు.

మల్యాల సమ్మక్క, కొండాయి గోవిందరాజుల, నాగులమ్మ దేవాలయాలను

దర్శించుకున్న మంత్రి సీతక్క..

ఏటూరునాగారం,ఫిబ్రవరి 03(జనంసాక్షి):
మాల్యాల సమ్మక్క, కొండాయి గ్రామంలోని గోవింద రాజుల, నాగులమ్మ దేవాలయాలను శనివారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క దర్శించుకున్నారు. ఈ సందర్భగా మంత్రి మాట్లాడుతూ మేడారం మహా జాతర కు అందరినీ మనస్ఫూర్తిగా ఆహ్వానం పలుకుతున్నాం అని కోటి మందికి పైగా భక్తులు వచ్చే జన జాతర కు ప్రభుత్వం 105 కోట్ల రూపాయిలు కేటాయించి సలక సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరారు. మేడారం జాతరకు వచ్చే రహదారుల పనుల దాదాపు పూర్తి అయ్యాయని, కొండాయి నుంచి ఊరాట్టం వచ్చే రహదారి విషయం అటవీ అధికారుల అనుమతి కొరకు మంత్రి కొండా సురేఖ తో చర్చించి తొందరలోనే అటవీ ఉన్నత అధికారులతో మాట్లాడి రహదారి పూర్తి చేస్తామని అన్నారు.జాతర పనుల విషయం లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని నాణ్యత లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. క్వాలిటీ కంట్రోల్ చేసిన తరువాతే బిల్లుల చెల్లింపు జరుగుతుందని తెలిపారు. వరదల సమయంలో కొండాయి, మల్యాల, దొడ్ల గ్రామాలు ముంపుకు గురి అయ్యాయి ఇక్కడి గ్రామాలను జాతర అనంతరం వరద ముంపు ప్రాంతాలను వేరే ప్రాంతాలకు తరలించడామా, గ్రామ చుట్టూ వరద రాకుండా కరకట్ట నిర్మించాలా విషయంపై ఇంజనీరింగ్ అధికారులతో పూర్తి నివేదిక తెప్పించి, ప్రత్యేక దృష్టి పెడతానని మంత్రి అన్నారు. అంతకుముందు దొడ్ల బిడ్డిని మంత్రి సందర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐ టి డి ఎ పి ఓ అంకిత్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి శ్రీజ, ఏటూరు నాగారం ఏఎస్పీ సిరిషెట్టి సంకీర్త్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మంచి అలవాట్లే కాన్సర్ నుండి కాపాడతాయి..

● జిల్లా సీనియర్ సివిల్ జడ్జి జయరాంరెడ్డి..

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):
మన దగ్గర ఉన్న మంచి అలవాట్లే కాన్సర్ నుండి కాపాడతాయని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాంరెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ కాన్సర్ వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మునిసిపల్ కమీషనర్ ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి జడ్జి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూప్రతి ఒక్కరికీ ఆరోగ్యకరమైన మంచి అలవాట్లు ఉండాలని, ఆరోగ్యం పట్ల అవగాహనతో ఉండి నియమాలు పాటిస్తే కాన్సర్ బారి నుండి బయట పడుతారని అన్నారు. గ్రామ స్థాయిలో వ్యాధుల పట్ల, ముఖ్యంగా కాన్సర్ పట్ల అవగాహన కల్పించడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎం లు క్షేత్ర స్థాయిలో అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు రోజువారీ జీవితంలో ఎటువంటి వ్యసనాలకు, దురలవాట్లకు అలవాటు పడకుండా తమయొక్క శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చెప్పారు. వయసుతో సంబంధం లేకుండా, మనిషి శరీరంలో ఏ భాగంలోనైనా కాన్సర్ వ్యాపించే అవకాశం ఉంటుందని, ప్రాథమిక దశలోనే దాన్ని గుర్తించి వైద్యం చేయించుకోవాలని కోరారు. దవాఖానాల్లో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని, ప్రజలకు అవగాహన కల్పించడంలో, న్యాయ సహాయాన్ని అందించడంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని జడ్జి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి సి.హెచ్. మధుసూదన్, డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ శ్రీదేవి, అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏదులాపురం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పగడాల ఆనంద రావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మెరుగు రవీందర్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ రేగుల రాకేష్, న్యాయవాది సురేందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఓనపాకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

చెల్లని నాణెం మాజీ ఎమ్మెల్యే రాజయ్య

కాంగ్రెస్ లోకి రానివ్వం వస్తే అడ్డుకుంటాం

స్టేషన్ ఘన్పూర్ , ఫిబ్రవరి 03 , (జనంసాక్షి) :
చెల్లని నాణెం మాజీ ఎమ్మెల్యే రాజయ్య అని, అతను కాంగ్రెస్ లోకి వస్తున్నారని వార్తలు కాంగ్రెస్ పార్టీ తర ఫున ఖండిస్తున్నామని, కాంగ్రెస్ లోకి రానివ్వం, వస్తే అడ్డుకుంటామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ రాజయ్య ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కార్యకర్తలను నాయకులను మోసం చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నా రు. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని ఇష్టానుసారంగా తిట్టి ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్లోకి వస్తానంటేచూస్తూ ఊరుకోమని అన్నారు. దళిత బంధు పేరుతో లక్షల రూపాయలు దోచుకున్న రాజయ్య కాంగ్రెసులో చేరితే కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు వస్తుందని అన్నారు.2009లో కాంగ్రెస్ పార్టీని నాశనం చేసింది రాజయ్యే అని, బిఆర్ ఎస్ పార్టీలో చెల్లని రాజయ్య కాంగ్రెస్ పార్టీలో ఎలా చెల్లుతాడని,కాంగ్రెస్ పార్టీలో చేరుతానని లీకులిస్తున్న రాజయ్యమాటలను ఖండిస్తున్నామనిఅన్నారు.నియో జకవర్గంలో దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్, బిసి బంధుల పేరిట కోట్ల రూపాయల కమిషన్లు తీసుకున్న చరిత్ర రాజయ్యదని, లబ్ధిదారులు నిలదీస్తారనే భయం తో అధికార పార్టీ వైపు

చూస్తున్నాడని, జైలుకు పంపుతారని భయంతో నే మంత్రి పొంగులేటిని కలిశాడని అన్నారు. గత ఎన్ని కల్లో టిఆర్ఎస్ అభ్యర్థులు పల్ల రాజేశ్వరెడ్డి, కడియం శ్రీహరిలా గెలుపుకు కృషి చేశాడని,ఇప్పుడు అధికారం లోఉన్న కాంగ్రెస్లో చేరుతానడం హాస్యాస్పదంఅన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి రాజయ్య వస్తే గ్రామ గ్రామాన అడ్డు కుంటామని,ఎట్టి పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీలోకి రావ ద్దని, దయచేసి రాజయ్య కాంగ్రెస్ లోకి రాకు,లేదంటే ఇంట్లో పండుకో అని కోరారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, నాగరబోయిన శ్రీరాములు,గాదె రమేష్,రఘునాథ్ పెళ్లి ఎంపీపీమేకల వరలక్ష్మి నరేందర్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, గడ్డమీది సురేష్ కుమార్, నా యకులు కోరుకొప్పుల మహేందర్,సంపత్, చింత ఎల్ల య్య,సింగపురం వెంకటయ్య, సింగపురం నాగయ్య, చింత జ్యోత్స్న, నీల శ్రీధర్,మారపాక వసంత్, శ్రీనివా స్, మధు, వేణు, వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
04 ఫిబ్రవరి 2024

గ్రామపంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)

- ప్రత్యేక అధికారుల పాలన ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుంది
- రానున్న వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా పూర్తి స్థాయిలో త్రాగునీరు అందించాలి

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 3 (జనంసాక్షి): రాష్ట్రంలోని గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందించి ప్రత్యేక అధికారుల పాలన ద్వారా అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం ములుగు జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్ నుండి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తో కలిసి జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో గ్రామపంచాయతీల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, ఇందులో భాగంగా ప్రత్యేక అధికారుల పాలన ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రానున్న వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా పూర్తి స్థాయిలో త్రాగునీరు అందించడంతో పాటు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పారిశుధ్య కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు.

రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ గ్రామ పంచాయితీలలో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైన నేపథ్యంలో నూతన పంచాయితీరాజ్ చట్టం, గ్రామ పంచాయి విధి నిర్వహణ విధానాలు వంటి అంశాలపై ప్రత్యేక అధికారులకు అవగాహన కల్పిస్తూ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా ముందస్తు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. గ్రామంలో త్రాగునీటి కనెక్షన్లపై సర్వేనిర్వహించి, ఇంకా నల్లా కనెక్షన్ లేని ఇండ్లు గుర్తించాలన్నారు. త్రాగునీటి సరఫరాకు సంబంధించి ఆర్థిక సంఘం నిధులను వినియోగంచుకునే అవకాశం ఉందని, అవసరమైన చోట నీటి లీకేజీ మర్మత్తు పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామంలో అంతర్గత నీటి సరఫరా, నూతన నల్ల కనెక్షన్ పనుల ప్రాతిపాదనలు రూపొందించి జల్ జీవన్ మిషన్ ద్వారా నిధులు పొందాలని తెలిపారు. నూతన కలెక్టరేట్ స్ఫూర్తి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ ఈ నెల 1వ తేదీన సర్పంచ్‌ల పదవీకాలం ముగిసినందున జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఈ నెల 2వ తేదీ నుండి ప్రత్యేక అధికారులు బాధ్యతలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీకి మండల స్థాయి అధికారు లను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని, గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులను సిబ్బందితో సమన్వయం చేసుకొని పనిచేసే విధంగా ప్రత్యేక అధికారులకు బాధ్యతలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కార్యాచరణ రూపొందించి ప్రణాళికాబద్ధంగా అమలు చేసే విధంగా గ్రామీణ మంచినీటి సరఫరా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతి కుటుంబానికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

కింద మంజూరైన పనులను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ఉపాధి హామీ కూలీల శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్రాగునీరు, పారిశుద్ధ్యం, నర్సరీల నిర్వహణ, మొక్కల సంరక్షణ, డంపింగ్ యార్డుల నిర్వహణ, వైకుంఠధామాల అభివృద్ధిపై సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ఈనెల 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి వి.వి.అప్పారావు, జిల్లా పంచాయితీ అధికారి హరికిషన్, ఎస్ఈ పి.ఆర్ చంద్రమౌళిశ్వరరావు, ఏ.పి.డి శిరీష, మిషన్ భగీరథ ఇ.ఇ పుష్పలత, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 3 (జనంసాక్షి): యువత మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకుని, ఉద్యోగావకాశాలు పొందాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో తెలంగాణ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. మెగా జాబ్ మేళాను కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేలాదిమంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు వివిధ కంపెనీలు మెగా జాబ్ మేళా ను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, మెగా జాబ్ మేళాకు వచ్చినవారు ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. హైదరాబాద్, వరంగల్ తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన 65 పైగా కంపెనీలు, 5000 పైగా ఉద్యోగావకాశాలను కల్పించేందుకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 45 వేల నుండి 50 వేల వేతనం గల ఉద్యోగాలు 500 ఉండగా, 25 వేల నుండి 45 వేల మధ్యలో 3 వేలకు పైగా ఉద్యోగాలున్నట్లు ఆయన అన్నారు. ఒక ఫ్రెషర్ కి ఆఫ్ క్యాంపస్ ద్వారా ఇది మంచి అవకాశమని అన్నారు. ఎక్కడ అవకాశాలు ఉంటే, అక్కడకి వెళ్ళడానికి సిద్ధంగా ఉండాలని, వచ్చిన ఏ చిన్న అవకాశమైనా విడిచి పెట్టక, ఒక్కో మెట్టు ఎదుగుతూ, లక్ష్యం చేరాలన్నారు. ప్రతి ఉద్యోగం ఒక పాఠం వంటిదని, ప్రతి ఉద్యోగం లో ఎంతో నేర్చుకోవచని, నైపుణ్యం, అనుభవం పొంది కెరీర్ పరంగా ఎదగాలన్నారు. ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగకల్పన చేయనుందని, ఇప్పుడు పొందే ఉద్యోగాలతో ఉపాధి పొందుతూ, మన కాళ్ళ మీద మనం నిలబడి, ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధం కావాలన్నారు. యువత, విద్యార్థులు అర్హతలను బట్టి ఉద్యోగావకాశాలను పొందాలన్నారు. ఉద్యోగావకాశం ఎక్కడ వచ్చిన చేయడానికి సిద్ధం కావాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందికర వాతావరణం లేకుండా అభ్యర్థుల ఇంటర్వ్యూలు సాఫీగా సాగేవిధంగా నిర్వహించాలని జాబ్ మేళా చేపట్టిన కంపెనీ ప్రతినిధులకు సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా మెగా జాబ్ మేళా లో ఆర్డర్ పొందిన ఇద్దరికి ఆఫర్ లేటర్లను అందజేశారు. ఇట్టి జాబ్ మేళా కు జిల్లాలో 11530 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, వివిధ కంపెనీలకు 1122 మంది యువత ఎంపిక కాగా, 2698 మంది యువత షార్ట్ లిస్టెడ్ అయినట్లు కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులకు వివిధ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేసిన వారికి ఆఫర్ లెటర్స్ అందజేస్తారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉద్యోగార్థులకు శుభాభినందనలు తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన ఎమ్మెల్యే బాలునాయక్

శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలకు ప్రభుత్వ నిధులు పెంచి,సెలవు దినముగా ప్రకటించాలి

దేవరకొండ ఫిబ్రవరి 03 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ సేవాలాల్ జయంతి ఉత్సవాలకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు పెంచి, జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని ముఖ్యమంత్రికి తెలిపారు.

ప్రమాదాల నివారణ లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నల్గొండటౌన్, ఫిబ్రవరి 03 (జనంసాక్షి): మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. శనివారం నాడు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 44 మందిని జెసిఎఫ్ ఎం కోర్టు మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా వీరిలో ఒకరికి రెండు రోజులు జైలు, ముగ్గురికి ఒక రోజు జైలు మరియు 2000 వేల చొప్పున జరినామా విధించడం జరిగింది. మిగిలిన 40 మంది వ్యక్తులకు గాను 34000 వేల రూపాయల జరిమానా విధించారని తెలి పారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహిం చడంతో పాటు రోడ్డు అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తున్నా మని ఎవరైనా తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్ష తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ డానియల్ మరియు సిబ్బంది ఉన్నారు.

సాగు త్రాగు నీటికి అధిక ప్రాధాన్యత

జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్ రావు

జిల్లా అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి : జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): జిల్లాలో సాగు,త్రాగునీటికి అధిక ప్రాధాన్యత కల్పించాలని జడ్పీ చైర్ప పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్ రావు అన్నారు. శనివారం జడ్పీ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఈ యాసంగిలో 3 లక్షల 67 వేల ఎకరాలలో వరి పంట సాగు ఉందన్నారు. సాగునీటి కొరకు రైతాంగం ఇబ్బంది పడకుండా పంట చేతికి అందే వరకు సాగునీరు అందించాలన్నారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా త్రాగునీరు అందక ఇబ్బందులు రావద్దని ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ, పంచాయతీ అధికారులను ఆదేశించారు. తదుపరి సభ్యులతో కలిసి 2024-25 సంవత్సరా నికి సంబంధించిన జడ్పి బడ్జెట్ ను ఆమోదించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా అన్ని శాఖలు దృఢసంకల్పంతో పనిచేయాలన్నారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం పది కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి అత్యవసర పనులకు కోటి రూపాయల వరకు ఖర్చు చేసుకోవచ్చని తెలిపారు. జిల్లాలలో రైతు బంధు పథకంలో భాగంగా రైతాంగానికి పెట్టుబడి సహాయం కింద 2023 వానాకాలం పంటకు గాను 2,76,764 మందికి రూ. 310.82 కోట్లు అందించామని, అలాగే ఇప్పటి వరకు ఈ యాసంగికి 1,19,965 రైతులకు రూ. 46.28 కోట్లు ఖాతాల్లో జమ చేసామని అన్నారు. రైతుబంధు నిధులు మూడెకరాల వరకు ఇచ్చిందని, త్వరలో దాదాపు ఎనభై వేల మందికి ప్రభుత్వం అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. వేసవికాలం దృష్ట్యా త్రాగు,సాగు తాగునీటి కొరతను తీర్చేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసి అందిస్తామని అన్నారు. ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, కళాశాలలు అలాగే వసతి గృహాలకు విద్యుత్ కొరత లేకుండా నిరంతరాయంగా సరఫరా చేయనున్నట్లు చెప్పారు. ఇటీవల గ్రామ పంచాయతీ సర్పంచుల పదవీకాలం పూర్తయిన సందర్భంగా జిల్లా యంత్రాంగం తరపున వారు అందించిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. నియమించబడిన ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ముఖ్యంగా త్రాగునీరు, లైటింగ్, పారిశుధ్యం, ఎన్ఆర్ఈజీఎస్ కి సంబంధించిన వివిధ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలలో పేదలకు మెరుగైన వైద్యంతో పాటు గర్భిణులకు సాధారణ ప్రసవం జరిగేలా వైద్యాధికారులు ప్రత్యేక కృషి చేస్తున్నారని అన్నారు. వచ్చే వేసవి దృష్ట్యా ప్రతి అవాసానికి త్రాగునీరు

అందించడం జరుగు తుందని తెలిపారు. మండల సమావేశాలకు అధికారులు తప్పకుండా హాజరు కావాలని ప్రజా ప్రతినిధుల సూచనలను పరిగణలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ కెఆర్ఎంబి పరిధిలోకి తెలంగాణ నీటి ప్రాజెక్టులను తీసుకుని పోవద్దని మన ప్రాజెక్టులపై మన హక్కులు ఉండాలని అన్నారు. నాగార్జున సాగర్ లో నీటి లభ్యత లేకపోవడం వలన వచ్చే వేసవికాలంలో త్రాగు నీటి సమస్య వచ్చే ప్రమాదం ఉందని, సాగర్ ఎడమ కాలువ నుండి నీటిని వదిలి చెరువులను నింపాలని అన్నారు. పాలేరుకు వెళుతున్న నీటిని సాగర్ ఎడమ కాలువ పరిధిలోని మిర్యాలగూడ, హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గంలోని గ్రామాలలో చెరువులు నింపాలని అన్నారు. పనుల నిమిత్తం ప్రతి నియోజకవర్గానికి ఎక్కువ మొత్తంలో నిధులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. శ్రీశైలం నుండి సాగర్ కు నీటిని విడుదల చేయాలని, కర్ణాటక ప్రభుత్వం తో మాట్లాడి ఆలమట్టి నుండి నీటి విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని తెలిపారు. కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు పరిధిలోకి నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు వెళ్లడం వలన తెలంగాణ రాష్ట్రం తన హక్కులను కోల్పోతుందని, కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రాజెక్టు లను కెఆర్ఎంబి పరిధిలోకి తీసుకుని వెళ్లవద్దని ప్రతిపాదించిన తీర్మానాన్ని జడ్పి సమావేశంలో ఆమోదించారు. శ్రీశైలం నుండి సాగర్ కు నీటి విడుదల చేసి త్రాగునీటి అవసరాలకు నీళ్లు విడుదల చేయాలని అన్నారు. అనంతరం జడ్పీటీసీలు, ఎంపీపీలు అడిగిన పలు పనులకు సంబంధించిన వివరాలను సంబంధిత శాఖల అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గోపాగాని వెంకటనారాయణ గౌడ్, జడ్పీ సిఈఓ సురేష్, డిఆర్డీఓ పీడీ కిరణ్ కుమార్, డిడబ్ల్యుఓ జ్యోతి పద్మ,డిఎఫ్ఓ సతీష్ కుమార్, జడ్పీటీసీలు, ఎంపీపీలు,ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

షర్మిలపై అసభ్య పోస్టులపై స్పందించరా

షర్మిల సేవలను విస్మరించిన జగన్

మండిపడ్డ కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్

హైదరాబాద్, ఫిబ్రవరి 3 (జనంసాక్షి): షర్మిల రాజశేఖర్ రెడ్డి కూతురు కాదు' అని ఆరోపణలు చేస్తూ వచ్చిన పోస్టర్లపై కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ తల్లిని, చెల్లిని జగన్ దూరం పెట్టారని.. సొంత చెల్లికి అవమానం జరుగుతుంటే జగన్‌కు బాధ్యత లేదా అని ప్రశ్నించారు. షర్మిల, సునీతలపై జగన్‌కు గౌరవం లేదన్నారు. సొంత చెల్లెళ్ళపై ప్రేమ లేని జగన్ మహిళా సాధికారత అని ముచ్చట్లు చెబుతారని మండిపడ్డారు. షర్మిలపై విష ప్రచారం చేస్తున్నారని అన్నారు. తనని బెదిరిస్తున్నారని వివేకా కూతురు బాధపడుతోందన్నారు. కాంగ్రెస్ లేకపోతే జగన్ ఎక్కడ ఉండేవారని వి.హనుమంతరావు ప్రశ్నించారు. షర్మిల రాజశేఖర్ రెడ్డి కూతురు కాదని ఆరోపణలు చేస్తూ పోస్టర్స్ వేస్తుంటే జగన్ సైలెంట్‌గా ఉండడం ఏంటని నిలదీశారు. జగన్ జైల్లో ఉన్నప్పుడు షర్మిల అన్నకి

సపోర్ట్ చేశారని.. ఆయన సిఎం కావడానికి తనవంతుగా ప్రచారంతో కృషి చేశారని అన్నారు. అయితే రాజకీయాల కోసం జగన్ ఇంత దిగజారుతారా అంటూ విమర్శించారు. షర్మిలపై ఇలాంటి పోస్టర్స్ వేస్తుంటే బాధగా ఉందన్నారు. ఇప్పటికైనా చెడు సంప్రదాయాలని జగన్ పక్కన పెట్టాలని హితవుపలికారు. పవర్ ఉందని జగన్ ఎగిరెగిరి పడితే ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. జగన్ తన సొంత చెల్లెలిపై కక్ష సాధింపు మానుకోవాలన్నారు. సునీత న్యాయం కోసం పోరాడుతోందని తెలిపారు. షర్మిలపై పోస్టర్స్ వేసిన వాళ్లపై జగన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈరోజు చెల్లికి అవమానం జరుగుతున్నా జగన్ పట్టించుకోవడం లేదని.. రేపు తల్లికి అవమానం జరిగినా పట్టించుకోరని ఆగ్రహం వ్యక్తం చేశారు. షర్మిల ఏపీకి వెళ్ళగానే జగన్‌కు భయం పట్టుకుందన్నారు.

అభివృద్ధి అంటే బిఆర్ఎస్ తోనే సాధ్యం

- చిన్న తప్పులతో పెద్ద మూల్యం చెల్లించుకున్నాం..
- పినపాక నియోజకవర్గం 100 కోట్లు తెచ్చిన ఘనత రేగాదే..
- అబద్ధాలు దుష్ప్రచారాలతో ఓటమిపాలైంది..
- పనిచేసి ప్రచారం చేయకపోతే ప్రయోజనం లేకుండా పోయింది..

మణుగూరు, ఫిబ్రవరి 03 (జనంసాక్షి): నిజాన్ని చర్చలో పెట్టకపోతే అబద్ధం రాజ్యమేలు తుందని చేసిన పనిని ప్రచారం చేయకపోతే ప్రయోజనం లేకుండా పోతుందని మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు అన్నారు. శనివారం మణుగూరు హనుమాన్ గార్డెన్ నందు రేగా కాంతారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ పినపాక నియోజక వర్గం స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తుందన్న కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేక పోయిందన్నారు. 7 వేల నర్సింగ్ ఆఫీసర్ల ఉద్యోగాలను కెసిఆర్ ఉద్యోగ నోటిఫికేషన్ వేసి పరీక్ష పెట్టి ఫలితాలు వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చి మేమిచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారు. నిజంగా ఉద్యోగాలు ఇచ్చే వారైతే మీరే నోటిఫికేషన్ వేసి ఉద్యోగాలు ఇస్తే ప్రజలు నమ్ముతారన్నారు. పదిహేను వేల పోలీసు ఉద్యోగాలకు బిఆర్ఎస్ హయాంలోనే నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. అది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని చెప్పుకుంటుంది. అధికా రంలోకి వచ్చి మూడు నెలల్లో ఎప్పుడు నోటిఫికేషన్ ఇచ్చారు ఎప్పుడు పరీక్షలు నిర్వహిం చారో ప్రజలే తెలుసుకోవాలన్నారు. మూడు నెలలు గడిచిన ఇప్పటివరకు రైతుబంధు పింఛన్లు ఇవ్వలేకపోయారు. డిసెంబర్ 9న రైతుబంధు ఇస్తామని ఫిబ్రవరి 9 అవుతున్న ఇవ్వలేకపోయారన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి సంక్షేమ పథకాలను అమలు చేసింది. అయినా ప్రజలు నిజాయితీని నమ్మ లేదు. నిజం గడప దాటక ముందే అబద్ధం ఊరు దాటుతుందని సామెత నిజమైంది అన్నారు.

మార్పు రావాలి.: ప్రజలు మార్పు రావాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారు. ప్రజల్ని నేను అడుగుతున్నాను 24 గంటల కరెంటుకు 14 గంటలు ఇవ్వడం లోన, ప్రతి నెల ఇచ్చే పింఛన్ నెలలు గడుస్తున్న పింఛన్ రాకపోవడమా, ఆటో డ్రైవర్ల జీవితాలతో ఆడుకోవడమా, మూడు నెలలు గడిచిన రైతుబంధు ఇవ్వకపోవడం లోన మార్పు చెందిందా అని ఎద్దేవ చేశారు. కరోనా కష్టకాలంలో ఎమ్మెల్యేల జీతాలు ఉద్యోగుల జీతాలు నిలిపివేసి రైతుబంధు వేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత 12 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. ఆరు లక్షల మంది జీవనోపాధి లేక రోడ్డున పడ్డారు. ఇదేనా కాంగ్రెస్ తెచ్చిన మార్పు ప్రజలారా ఒకసారి ఆలోచించండి. రేగా కాంతారావు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడి ఎన్నో నిధులను మంజూరు చేస్తే ఈనాడు ఈ ప్రభుత్వం వాటిని రద్దు చేసింది. అభివృద్ధి చేయడమంటే గత ప్రభుత్వం కంటే ఎక్కువగా నిధులు తెచ్చి తనకంటే ఎక్కువ అభివృద్ధి చేస్తేనే గొప్పగా చెప్పుకుంటారు. ఉన్న వాటిని రద్దు చేయడంలో అభివృద్ధి అంటారా ప్రజలే ఆలోచించండి. నిజాయితీ ఎప్పుడైనా గెలుస్తుంది ఎంపీ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించే దిశగా కార్యకర్తలు పని చేయాలని అన్నారు.

రేగా కాంతారావు మాట్లాడుతూ.. చిన్న తప్పులు చేసి పెద్ద మూల్యం చెల్లించుకున్నాం అలాంటి తప్పిదం జరగకుండా గతంలో ఎంపీ ఎన్నికలలో 26 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందాము. అబద్ధ మాటలతో అసత్య ప్రచారాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ హయాంలో వందల కోట్లు నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నిలబెట్టాను. అభివృద్ధి కోసం మంజూరైన నిధులను ఈ ప్రభుత్వం రద్దు చేసింది అభివృద్ధి అంటే అంతకుమించి చేస్తేనే అభివృద్ధి ఉన్న వాటిని రద్దు చేయడంలో అభివృద్ధి కనిపిస్తుందా ప్రజలారా ఆలోచించండి. వారిచ్చిన ఉచిత పథకమే మనం ఆయుధంగా మలుచుకోవాలి మహిళా కార్యకర్తలు నియోజకవర్గంలో జరిగే అన్ని కార్యక్రమాలకు హాజరుకావాలని సూచించారు. పినపాక నియోజకవర్గం తో పాటు అశ్వరావుపేట, ఇల్లందు, భద్రాచలం, కొత్తగూడెం లోని కార్యకర్తలు గెలుపు కోసం శ్రమించి మహిబాద్ ఎంపీ ని ముచ్చటగా మూడోసారి గెలిపించి బి ఆర్ ఎస్ సత్తా ఏంటో మరోసారి నిరూపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో. సమావేశంలో హరీష్ రావు ఎంపీ కవిత, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర, రేగా కాంతారావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

35 శాతం తగ్గిన ఎస్బీఐ నికర లాభం..

దేశంలోనే అతిపెద్ద రుణదాత బ్యాంక్ ఎస్బీఐ మూడో త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ఎస్బీఐ డిసెంబర్ త్రైమాసికానికి నికర లాభం 35 శాతం పడిపోయి రూ. 9,164 కోట్లకు చేరుకుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత ఏడాది ఇదే సమయంలో రూ. 14,205 కోట్ల నికర లాభాన్ని పొందింది.బ్యాంకు మొత్తం ఆదాయం ప్రస్తుత ఫైనాన్షియల్ ఇయర్ మూడో త్రైమాసికంలో రూ. 1,18,193 కోట్లకు పెరిగిందని.. ఇది గతేడాది ఇదే కాలంలో రూ. 98,084 కోట్లుగా ఉందని బ్యాంకు రెగ్యులేటరీ ఫైలింగ్ లో వెల్లడించింది. ఈ త్రైమాసికంలో బ్యాంక్ రూ. 1,06, 734 కోట్ల వడ్డీ ఆదాయాన్ని సంపాదించింది. అంతకుముందు 2023లో ఇదే కాలంలో రూ. 86,616 కోట్లుగా ఉంది.బ్యాంకు స్థూల నాన్ ఫెర్ఫార్మింగ్ అసెట్స్ గతేడాది (2023) మూడో త్రైమాసికం చివరి నాటికి 3.14 శాతం నుంచి డిసెంబర్ చివరి నాటికి 2.42 శాతానికి తగ్గింది. నికర నిరర్థక ఆస్తులుకూడా ఏడాది క్రితం ఇదే కాలం ముగింపులో 0.77 శాతం నుంచి 0.64 శాతానికి తగ్గాయి.కన్సాలిడేటెడ్ ప్రకారం.. ఎస్ బీఐ గ్రూప్ నికర లాభం 29 శాతం క్షీణించి రూ. 11,064 కోట్లకు పడిపోయింది. 2023 ఇదే త్రైమాసికంలో రూ. 15,477 కోట్లుగా ఉంది. అయితే గత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో రూ. 1,27,219 కోట్లతో పోలిస్తే ఆదాయంరూ. 1,53,072 కోట్లకు పెరిగింది.

ఎంపీగా బరిలోకి రఘురామ్ రాజన్..!

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ ఇప్పటికే పలుమార్లు తన స్వరం వినిపించారు. దేశ ప్రస్తుత ప్రగతి వేగం భవిష్యత్తు అవసరాలకు సరిపోదని పలుమార్లు హెచ్చరించారు. గతంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నిర్వహించిన 'భారత్ జోడో యాత్ర' సందర్భంగా రాజన్ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని కూడా ఇంటర్వ్యూ చేశారు. అయితే ఇప్పుడు మహారాష్ట్ర నుంచి రఘురామ్ రాజన్ రాజ్యసభకు నామినేట్ కావచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇటీవల రాజన్ ఠాక్రే వర్గానికి చెందిన శివసేన పార్టీ అధినేత ఉద్ధవ్ థాకరేను బాంద్రాలో కలిశారు. అప్పటి నుంచి రాజన్ కాంగ్రెస్ లేదా మహావికాస్ అఘాడీ ఉమ్మడి అభ్యర్థి కావచ్చునని చర్చలు ఊపందుకున్నాయి.

ఈ చర్చకు సంబంధించి రఘురామ్ రాజన్ లింక్డ్‌ఇన్‌లో పోస్ట్ చేస్తూ.. తన పర్యటనతో రాజ్యసభ సీట్లపై మీడియాలో చర్చ జరుగుతోందని, తాను ఏపార్టీతోనూ చర్చించలేదని పేర్కొన్నారు. తాను రాజకీయ నాయకుడిని కాదని అన్నారు. అయితే ఫిబ్రవరి 27న రాజ్యసభ ఎన్నికలకు ముందు జరగనున్న సమావేశం కావడంతో రాజకీయ వర్గాల్లో ఆందోళన వాతావరణం నెలకొంది. మహారాష్ట్రలో ఆరు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానుండగా.. ఎన్నికల్లో కొత్త అభ్యర్థులను ఎన్నుకోనున్నారు. ప్రతి అభ్యర్థి గెలవడానికి కనీసం 42 అసెంబ్లీ సభ్యుల ఓట్లు అవసరం ఉంది. కొన్నేళ్లుగా బీజేపీ మహారాష్ట్ర కేంద్రంగా చేసిన రాజకీయ అలజడిని సృష్టించింది. ప్రస్తుతం పార్టీ చీలిన తర్వాత కాంగ్రెస్‌కు 44 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. మహారాష్ట్రలోని ఆరు రాజ్యసభ స్థానాలకు ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుండగా రాజన్ ఎంట్రీపై ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోవటం ఉత్కంఠకు దారితీస్తోంది.

ప్రస్తుతం ఉన్న ఎంపీలు ప్రకాష్ జవదేకర్, అనిల్ దేశాయ్, కుమార్ కేత్కర్, వి మురళీధరన్, నారాయణ్ రాణే, వందనా చవాన్ సభ్యత్వం గడువు ఏప్రిల్ 2తో ముగుస్తోంది. రిజర్వు బ్యాంక్ మాజీ గవర్నర్, ఆర్థిక వేత్త, ప్రముఖ ప్రొఫెసర్ రాజకీయ అరంగేట్రం చేస్తారా లేక ఇవన్నీ కేవలం ఊహాగానాలేనా అనే విషయానికి కొద్ది రోజుల్లో తెరపడనుంది.

అమ్మకానికి అమెజాన్ షేర్లు!

అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రానున్న 12 నెలల కాలంలో ఏకంగా 50 మిలియన్ల అమెజాన్.కామ్ షేర్లను అమ్మేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. తద్వారా బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుల జాబితాలో 3వ స్థానంలో ఉన్న ఆయన ప్రథమ స్థానాన్ని దక్కించుకునే అవకాశం ఉందని ఆర్థిక నిపుణుల అంచనా. మహమ్మారి ప్రారంభంతో అమెజాన్‌లో అమ్మకాలు జోరందుకున్నాయి. ఆ సంస్థ షేర్లు సైతం భారీగా లాభపడ్డాయి. దీంతో దాదాపు 8 శాతం లాభపడి షేర్ ధర 172 డాలర్లకి చేరింది. ఈ క్రమంలో జెఫ్‌బెజోస్ అమెజాన్ షేర్లు అమ్మాలని నిర్ణయించుకున్నట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. బెజోస్ నిర్ణయం అనంతరం బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం బెజోస్ సంపద శుక్రవారం 12.1 బిలియన్ డాలర్లు లాభపడింది. బిలియనీర్ల జాబితాలో తొలి స్థానంలో ఉన్న ఎలాన్ మస్క్ అధిగమించాలంటే బెజోస్‌కు 8.1 బిలియన్ డాలర్లకు కావాల్సి ఉంది. కాగా, బెజోస్ 2021 నుండి బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ నెంబర్ వన్ స్థానం కోసం పోటీపడుతూ వస్తున్నారు. కానీ అదెప్పుడ సాధ్యపడలేదు.

అందుకే ఇన్కమ్ టాక్స్ రేట్లు మార్పు చేయలేదు: నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి3(ఆర్ఎన్ఎ):
గత ఏడాది కొత్త పన్ను విధానంలో దేశ ప్రజలకు శుభవార్త చెబుతు పన్ను రహిత ఆదాయ పరిమితిని రూ.7 లక్షలకు పెంచటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.అయితే ఈ సారి పాతపన్ను విధానంలో మినహాయింపు పెంచుతారని అందరూ భావించారు.

కానీ ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ఇంటెరిమ్ బడ్జెట్ ప్రసంగంలో ఎలాంటి పన్ను రేట్లలో మార్పులు ఉండబోవని ప్రకటించటం చాలా మందిని నిరాశకు గురిచేసింది. మధ్యంతర బడ్జెట్ 2024 తనకు ఆదాయపు పన్ను రాయితీ లేదా పన్ను శ్లాబ్‌ల సవరణపై పిలుపునిచ్చే సమయం కాదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం దీనిపై వివరణ ఇచ్చారు. పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రకటనను సమర్పించిన రెండు రోజుల తర్వాత సీతారామన్ ఒక ఇంటర్వ్యూలో దీనిపై స్పష్టతను ఇచ్చారు.ఆదాయపు పన్ను రేట్లను దేశంలో తగ్గించటానికి ఇది సరైన సమయం కాదని ఆమె అభిప్రాయపడ్డారు. దిగుమతి సుంకాలతో సహా ప్రత్యక్ష మరియు పరోక్ష పన్నులకు ఒకే పన్ను రేట్లను కొనసాగించాలని ఫిబ్రవరి 1న సీతారామన్ ప్రతిపాదించడం గమనించదగ్గ విషయం. అలాగే క్యాపిటల్ గెయిన్స్ స్ట్రక్చర్‌పై యథాతథ స్థితిని కొనసాగించాలని ఆర్థిక మంత్రి నిర్ణయించారు.

ప్రస్తుత పాత పన్ను విధానం ప్రకారం రూ.2.5 లక్షల కంటే తక్కువ వార్షిక ఆదాయం పన్ను విధించబడదు. అయితే రూ.2.5 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఆదాయ బ్రాకెట్‌పై 5% పన్ను వర్తించబడుతుంది. అంతేకాకుండా.. రూ.5 నుంచి రూ. 10 లక్షల మధ్య ఆదాయాలు 20% పన్ను రేటుకు లోబడి ఉంటాయి. చివరిగా వార్షిక ఆదాయం రూ.30 లక్షలు దాటిన వారికి విధించిన పన్ను 30% గణనీయమైన స్థాయిలో కొనసాగుతోంది. వీటిలో మార్పులు ఉంటాయని చాలా మంది భావించినప్పటికీ ఎలాంటి మార్పులు రాకపోవటం పెద్ద నిరాశకు దారితీసింది.

నెక్ గుడ్ల ధరలు

	ఫామ్‌గేట్	డజన్
హైదరాబాద్	₹ 530	₹ 64
వరంగల్	₹ 532	₹ 64

బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్
₹63,380 (24 క్యారెట్లు)
₹58,100 (22 క్యారెట్లు)
చెన్నై
₹58,700 (22 క్యారెట్లు)
₹47,540 (18 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹80,700

రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టలేషన్‌పై సబ్సిడీ పెంపు

కేంద్ర పునరుత్పాదక శాఖ మంత్రి ఆర్కే సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి3(ఆర్ఎన్ఎ):
దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రధాన మంత్రి సూర్యోదయ్ యోజన పథకం కింద రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టాలేషన్‌కు ఇస్తున్న సబ్సిడీని భారీగా పెంచేందుకు సిద్ధమైనట్లు ప్రకటించింది. ఇప్పుడు 40 శాతం సబ్సిడీ ఇస్తుండగా.. దానిని 60 శాతం పెంచేందుకు సిద్ధమైనట్లు కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ఆర్కే సింగ్ ప్రకటించారు. దేశంలో విద్యుత్ వినియోగం నానాటికి పెరిగిపోతుంది. దీంతో.. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా పునరుత్పత్తి ఇంధనాన్ని వినియోగించుకునేలా.. సౌర వ్యవస్థ ద్వారా విద్యుత్ పొందేందుకు వీలుగా సోలార్ సిస్టమ్‌ను అందిస్తోంది కేంద్ర ప్రభుత్వం. అయితే, సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలంటే.. భారీగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. సామాన్య ప్రజలు అంత మొత్తం వెచ్చించలేని స్థితి ఉంటుంది. అందుకే.. ప్రజలకు రుణ భారం లేకుండా భారీగా సబ్సిడీ ఇస్తూ సోలార్ సిస్టమ్‌ను అందజేసేందుకు ప్రధాన మంత్రి సూర్యోదయ్ యోజన పథకాన్ని తీసుకువచ్చింది. ఈ పథకం కింద.. సోలార్ సిస్టమ్ ఇన్‌స్టాల్ చేసుకునే వారికి 40 శాతం సబ్సిడీ అందించేది కేంద్ర ప్రభుత్వం. ప్రస్తుతం ఇస్తున్న 40 శాతం సబ్సిడీని 60 శాతానికి పెంచే యోచనలో ఉన్నట్లు కేంద్ర మంత్రి ఆర్కే సింగ్ ప్రకటించారు. 300 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వినియోగం ఉన్న వినియోగదారులు సోలార్ సిస్టమ్ కోసం దరఖాస్తు చేసుకుంటే.. కేంద్రం 60 శాతం సబ్సిడీతో సోలార్ సిస్టమ్‌ను అందిస్తుంది. మిగిలిన 40 శాతం రుణాన్ని లబ్దిదారులు చెల్లించాల్సి ఉంటుంది.

కాగా, ఈ పథకం ప్రతి రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు(సీపీఎస్ఈ) ఏర్పాటు చేసిన స్పెషల్ పర్పస్ వెహికల్స్ (ఎస్‌పీవీ) ద్వారా ఈ పథకం అమలు చేయడం జరుగుతుంది. ఇక రుణాలు చెల్లింపు కాల పరిమితి 10 సంవత్సరాల వరకు ఉంటుందని కేంద్ర మంత్రి తెలిపారు. అయితే, 40 శాతం డబ్బులు ఎప్పుడైతే చెల్లిస్తారో.. అప్పుడే రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్‌స్టాలేషన్ చేస్తారు. ఒకవేళ మీ అవసరానికి మించి విద్యుత్ ఉత్పత్తి అయినట్లయితే.. దానిని డిస్కమ్‌లకు విక్రయించవచ్చునని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. కాగా, కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో ఈ పథకానికి సంబంధించిన వివరాలను కూడా వెల్లడించింది. ఈ పథకం ద్వారా 10 మిలియన్ల మంది లబ్దిదారులు రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్ ఇన్‌స్టాలేషన్‌ల ద్వారా 300 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను పొందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. దీనిద్వారా సంవత్సరానికి రూ. 15,000 నుంచి 1,80,000 వరకు ఆదా అవుతుందని చెప్పారు. ఇక కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి టీవీ సోమనాథన్ మాట్లాడుతూ.. రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్ కోసం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 10 వేల కోట్లను

మరింత పటిష్టంగా భారత నావికా దళం

- ఐఎన్ఎస్ సంధాయక్ జాతికి అంకితం
- లాంఛనంగా ప్రారంభించిన రక్షణమంత్రి రాజ్‌నాథ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 3 (జనంసాక్షి) :
భారత నావికాదళం రోజురోజుకూ మరింత పటిష్టంగా మారుతుందని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. హిందూ మహాసముద్రం, ఇండియన్ పసిఫిక్ ప్రాంతంలో ఏదైనా సంభవిస్తే, మొదటగా స్పందించేది మన ఇండియన్ నేవీ అని వెల్లడించారు. విశాఖపట్నంలో పర్యటి స్తున్న సందర్భంగా ఐఎన్ఎస్ సంధాయక్ ను రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితమిచ్చారు. నావల్ డాక్‌యార్డ్‌లో రాజ్‌నాథ్ సింగ్ ఐఎన్ఎస్ సంధాయక్‌ను శనివారం ప్రారంభించారు. అనంతరం రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఇండియన్ నేవీ సామర్థ్యాన్ని, వాటి ప్రతిభను, ధైర్య సాహసాలను మెచ్చుకున్నారు. హిందూ మహాసముద్రం, ఇండో పసిఫిక్ ప్రాంతంలో భారత నావికాదళం ఇప్పుడు మరింత పటిష్టంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కెప్టెన్ ఆర్.ఎం.థామస్ సంధాయక్ నౌకకు కమాండింగ్ అధికారిగా వ్యవహరించనున్నారు.ప్రపంచ వాణిజ్యం గురించి చెప్పాలంటే.. హిందూ మహాసముద్రం ఎప్పటికీ ప్రధాన కేంద్రంగా, హాట్‌స్పాట్‌గా పరిగణిస్తారని పేర్కొన్నారు. హిందూ మహాసముద్రంలో గల్ఫ్ ఆఫ్ ఏడెన్, గల్ఫ్ ఆఫ్ గినియా మొదలైన చౌక్ పాయింట్లు ఉన్నాయి. వీటి ద్వారా పెద్ద మొత్తంలో అంతర్జాతీయ వ్యాపార లావాదేవిలు జరుగుతున్నాయి. అదే సమయంలో అక్కడ ప్రమాదాలు, బెదిరింపులు, దోపిడీలు జరిగే అవకాశం ఉందని.. కానీ వాటిని తిప్పికొట్టే సామర్థ్యం భారత నేవీకి ఉందన్నారు. భారత నావికాదళం ఇటీవల ఎన్నో రెస్క్యూ ఆపరేషన్‌లను విజయవంతంగా నిర్వహించిందన్నారు. సముద్ర దొంగల్ని, స్మగ్లింగ్‌కు పాల్పడే చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని మరోసారి హెచ్చరించారు. ఈ విషయంపై భారత నేవీ ప్రతిజ్ఞ చేస్తోందన్నారు. ఇటీవల 80 మంది మత్స్యకారులను రక్షించామని ఐఎన్ఎస్ సంధాయక్ ను ప్రారంభించిన సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ గుర్తుచేశారు. వైజాగ్ నేవల్ డాక్‌యార్డులో జరిగిన కార్యక్రమంలో రాజ్‌నాథ్‌తో పాటు భారత నేవీ అధిపతి అడ్మిరల్ ఆర్.హరికుమార్, తూర్పు నౌకాదళ ప్రధాన అధికారి వైస్ అడ్మిరల్ రాజేశ్ పెందార్క, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ల్గ÷డ్రోగ్రాఫిక్ సర్వే జరిపేందుకు 'ఐఎన్ఎస్ సంధాయక్'ను రూపొందించారు. కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ ఆదేశాలు ఇవ్వడంతో కోల్‌కతాలోని గాడన్‌రీచ్ షిప్ బిల్డింగ్ ఇంజినీర్స్ సంస్థ తాజాగా జాతికి అంకితం చేసిన ఐఎన్ఎస్ సంధాయక్ ను నిర్మించింది. 2019లో ఐఎన్ఎస్ సంధాయక్ నిర్మాణం పనులు చేపట్టగా.. 2021 డిసెంబరు 5న జలప్రవేశం చేయించారు. క్రమంగా పూర్తి స్థాయిలో నిర్మాణం పనులు కొనసాగించి తక్కువ సమయానికే ప్రాజెక్టు కంప్లీట్ చేసింది బీఆర్ఎస్ఈ. ఐఎన్ఎస్ సంధాయక్ 3,800 టన్నుల సామర్థ్యం కలిగి ఉంది. దీని పొడవు 110 మీటర్ల పొడు కాగా.. దీనిపై హెలిపాడ్, సర్వే టెక్నికల్ ఈక్విప్‌మెంట్స్, రెండు డీజిల్ యంత్రాలు అమర్చారు.

పదేళ్ల తరవాత అద్వానీకి గుర్తింపు

భారతరత్న ప్రకటనపై కాంగ్రెస్ నేత ఆల్కా లాంబా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 (జనంసాక్షి) : బీజేపీ అగ్రనేత, దేశ మాజీ ఉప ప్రధాని ఎల్‌కే అద్వానీకి భారతరత్న ఇవ్వనున్నట్లు ప్రధాని మోదీ ప్రకటిండంపై కాంగ్రెస్ ప్పందించింది.. దీనిపై మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా స్పందించారు. ఎల్‌కే అద్వానీకి అభినందనలు తెలిపిన ఆమె, త్వరలోనే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు కూడా భారతరత్న ఇస్తారేమోనన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ రాజకీయ లబ్ది కోసం ప్రతిదీ చేస్తారని ఎద్దేవా చేశారు. చాలా కాలానికి ఎల్‌కే అద్వానీకి ప్రభుత్వ గౌరవం దక్కిందని, అయితే పదేళ్లలో అసలు గౌరవం దక్కలేదని కాంగ్రెస్ నేత ఉదిత్ రాత్ అన్నారు. ప్రతి కార్యక్రమంలో ప్రధాని మోదీ ఆయనను విస్మరిస్తూనే ఉన్నారన్నారు. ఆయనను కనీసం రాష్ట్రపతిగా కూడా చేయలేదన్నారు. ఏదైతేనేం చివరికి భారతరత్నతో సత్కరించడం సంతోషమన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పదేళ్ల పదవీకాలంలో ఇప్పటివరకు 7 మంది వ్యక్తులకు వారి విశిష్ట సేవలకు భారతరత్న అవార్డును ప్రదానం చేసింది. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయితో ప్రారంభించారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రదానం చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. ప్రముఖ భారతీయ జనతా పార్టీ నాయకుడు, దేశ మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీకి భారతరత్నను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా ప్రకటించారు. మోడీ ప్రభుత్వంచే భారతరత్న అవార్డు పొందిన ఏడుగురు వ్యక్తులలో ముగ్గురు భారతీయ జనతా పార్టీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌తో సంబంధం కలిగి ఉన్నారు. వారిలో అటల్ బిహారీ వాజ్‌పేయి, నానాజీ దేశ్‌ముఖ్, లాల్ కృష్ణ అద్వానీలు ఉన్నారు. అదే సమయంలో, దేశ మాజీ రాష్ట్రపతి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రణబ్ ముఖర్జీకి కూడా ఈ గౌరవం లభించింది. సోషలిస్టు నేతగా పనిచేసిన కర్పూరీ ఠాకూర్‌కు కేంద్ర ప్రభుత్వం ఇటీవల భారతరత్న ప్రకటించింది. ప్రణబ్ ముఖర్జీకి కూడా భారతరత్నను ఇచ్చారు. ఇది కాకుండా, సంగీత రంగంలో చేసిన కృషికి గాను నరేంద్ర మోదీ ప్రభుత్వం భూపేన్ హజారికాకు భారతరత్న ఇచ్చింది. అదే సమయంలో, పండిట్ మదన్ మోహన్ మాలవ్య స్వాతంత్ర్య ఉద్యమంలో సాటిలేని కృషి చేశారు.

జాతీయం అంతర్జాతీయం

ట్రక్కులు, లారీ డ్రైవర్లకు శుభవార్త

- జాతీయ రహదారుల వెంట రెస్ట్ రూమ్‌ల నిర్మాణం
- ప్రధాని మోడీ కీలక ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 (జనంసాక్షి) : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. ట్రక్కు, టాక్సీ డ్రైవర్లకు జీవన సౌలభ్యం, ప్రయాణ సౌలభ్యం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని.. దాని కోసం కొత్త పథకాన్ని తీసుకోస్తున్నట్లు వెల్లడించారు. అన్ని జాతీయ రహదారులపై డ్రైవర్లకు ఆహారం, స్వచ్ఛమైన తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, విశ్రాంతి సౌకర్యాలతో కూడిన ఆధునిక భవనాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కొత్త పథకం కృషి చేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మొదటి దశలో ఇటువంటి 1,000 ప్రాంతాల్లో మోడరన్ రెస్ట్ హౌసెస్, ఆధునిక సౌకర్యాలను అభివృద్ధి చేయనున్నట్లు ప్రధాన మంత్రి భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2024లో చెప్పారు. కొత్త సౌకర్యాలు ట్రక్కు, టాక్సీ డ్రైవర్లకు జీవన సౌలభ్యం, ప్రయాణ సౌలభ్యం రెండింటికి ప్రోత్సాహాన్ని ఇస్తాయని, తద్వారా వారి ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రమాదాలను నివారించడంలో కూడా సహాయపడుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ట్రక్ డ్రైవర్లు, వారి కుటుంబాల ఆందోళనను ప్రభుత్వం అర్థం చేసుకుందంటూ.. వారి కష్టాల గురించి ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. రాష్ట్ర సరిహద్దుల్లోని చెక్‌పోస్టులను రద్దు చేయడంతోపాటు వాణిజ్యాన్ని వేగవంతం చేయడంలో వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) రూపాంతర ప్రభావాన్ని కూడా మోదీ ఎత్తిచూపారు. ఫాస్ట్‌ట్యాగ్ టెక్నాలజీ పరిశ్రమలో ఇంధనం, సమయాన్ని ఆదా చేస్తుందని తెలిపారు. ఇటీవలి అధ్యయనాన్ని ఉటంకిస్తూ.. ఫాస్ట్‌ట్యాగ్ టెక్నాలజీ ఆర్థిక వ్యవస్థకు రూ. 40,000 కోట్ల వార్షిక ప్రయోజనానికి దోహదం చేస్తోందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. 2047 నాటికి 'అభివృద్ధి చెందిన భారతదేశం' లక్ష్యాన్ని చేరుకోవడంలో మొబిలిటీ రంగం భారీ పాత్ర పోషిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారతదేశం ఇప్పుడు ప్రపంచ ఆర్థిక శక్తి కేంద్రంగా అవతరిస్తుందని.. దీనిలో ఆటో, ఆటోమోటివ్ కాంపోనెంట్ పరిశ్రమ గణనీయమైన పాత్ర పోషిస్తోందని చెప్పారు. గ్లోబల్ ఆటోమోటివ్ మార్కెట్‌లో భారతదేశం ఔన్నత్యాన్ని ఎత్తిచూపిన మోడీ.. ఈ రోజు, భారతదేశం ప్రయాణీకుల వాహనాలకు ప్రపంచంలో మూడవ అతిపెద్ద మార్కెట్ అని.. ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య వాహనాలను తయారు చేస్తున్న మొదటి మూడు దేశాలలో ఒకటి అని చెప్పారు. ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పిఎల్ఐ) పథకం వంటి కార్యక్రమాల ద్వారా వివిధ రంగాలకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వ నిబద్ధతను మోదీ పునరుద్ఘాటించారు. 'పరిశ్రమ కోసం, ప్రభుత్వం రూ. 25,000 కోట్ల కంటే ఎక్కువ ఉత్పత్తి లింక్డ్ ప్రోత్సాహక పథకాన్ని ప్రవేశపెట్టింది,' అని మోదీ వివరించారు.

పంజాబ్ గవర్నర్ అనూహ్య నిర్ణయం

గవర్నర్ పదవికి రాజీనామా సమర్పణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 (జనంసాక్షి) : పంజాబ్ గవర్నర్, ఛండీగఢ్ అడ్మినిస్ట్రేటర్ బన్వరిలాల్ పురోహిత్ ఆకస్మికంగా రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలు, కొన్ని ఇతర కమిట్‌మెంట్ల రీత్యా పంజాబ్ గవర్నర్ పదవికి, ఛండీగఢ్ అడ్మినిస్ట్రేటర్ పదవికి రాజీనామా చేస్తున్నానని, తన రాజీనామాను అంగీకరించాలని ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాసిన లేఖలో పేర్కొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను ఆయన శుక్రవారంనాడు కలుసుకున్నారు. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో బీజేపీ ఇటీవల అనూహ్య విజయం సాధించింది. తక్కిన మూడు పదవులను కూడా నిలుపుకొంది. దీంతో కాంగ్రెస్-ఆప్ కూటమికి ఎదురుదెబ్బ తగిలింది. ప్రిసైడింగ్ అధికారి బ్యాలెట్ పేపర్ల ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారంటూ ఇరు పార్టీలు ఆరోపించాయి. ఈ క్రమంలో బన్వరిలాల్ పురోహిత్ రాజీనామా చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

షర్మిలపై అసభ్య పోస్టులపై స్పందించరా?

- షర్మిల సేవలను విస్మరించిన జగన్
- మండిపడ్డ కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్

హైదరాబాద్, ఫిబ్రవరి 3 (జనంసాక్షి) :
షర్మిల రాజశేఖర్ రెడ్డి కూతురు కాదు' అని ఆరోపణలు చేస్తూ వచ్చిన పోస్టర్లపై కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... తల్లిని, చెల్లిని జగన్ దూరం పెట్టారని.. సొంత చెల్లికి అవమానం జరుగుతుంటే జగన్‌కు బాధ్యత లేదా అని ప్రశ్నించారు. షర్మిల, సునీతలపై జగన్‌కు గౌరవం లేదన్నారు. సొంత చెల్లెళ్ళపై ప్రేమ లేని జగన్ మహిళా సాధికారత అని ముచ్చట్లు చెబుతారని మండిపడ్డారు. షర్మిలపై విష ప్రచారం చేస్తున్నారని అన్నారు. తనని బెదిరిస్తున్నారని వివేకా కూతురు బాధపడుతోందన్నారు. కాంగ్రెస్ లేకపోతే జగన్ ఎక్కడ ఉండేవారని వి.హనుమంతరావు ప్రశ్నించారు. షర్మిల రాజశేఖర్ రెడ్డి కూతురు కాదని ఆరోపణలు చేస్తూ పోస్టర్స్ వేస్తుంటే జగన్ సైలెంట్‌గా ఉండడం ఏంటని నిలదీశారు. జగన్ జైల్లో ఉన్నప్పుడు షర్మిల అన్నకి సపోర్ట్ చేశారని.. ఆయన సిఎం కావడానికి తనవంతుగా ప్రచారంతో కృషి చేశారని అన్నారు. అయితే రాజకీయాల కోసం జగన్ ఇంత దిగజారుతారా అంటూ విమర్శించారు. షర్మిలపై ఇలాంటి పోస్టర్స్ వేస్తుంటే

బాధగా ఉందన్నారు. ఇప్పటికైనా చెడు సంప్రదాయాలని జగన్ పక్కన పెట్టాలని హితవుపలికారు. పవర్ ఉందని జగన్ ఎగిరెగిరి పడితే ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. జగన్ తన సొంత చెల్లెలిపై కక్ష సాధింపు మానుకోవాలన్నారు. సునీత న్యాయం కోసం పోరాడుతోందని తెలిపారు. షర్మిలపై పోస్టర్స్ వేసిన వాళ్లపై జగన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈరోజు చెల్లికి అవమానం జరుగుతున్నా జగన్ పట్టించుకోవడం లేదని.. రేపు తల్లికి అవమానం జరిగినా పట్టించుకోరని ఆగ్రహం వ్యక్తం చేశారు. షర్మిల ఏపీకి వెళ్ళగానే జగన్‌కు భయం పట్టుకుందన్నారు.

ప్రభుత్వ సలహాదారుగా షబ్బీర్ బాధ్యతలు

అభినందించిన మంత్రులు జూపల్లి, పొంగులేటి

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (జనంసాక

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
04.02.2024

క్యాన్సర్‌పై కార్మికులకు అవగాహన

గోదావరిఖని ఫిబ్రవరి 3 (జనంసాక్షి): సింగరేణి ఆర్‌జీ-1 పరిధి జీడీకే.11వ గని ఆవరణలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు.జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆదేశాలతో సింగరేణి ఏరియా ఆసుపత్రి డీవైసీఎంఓ డాక్టర్ కిరణ్‌రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో సింగరేణి వైద్య ఆరోగ్యశాఖ వైద్యపరీక్షలు చేపట్టారు. సింగరేణి హెల్త్ ఆఫీసర్ సుమన్ ఉద్యోగులకు కాన్సర్‌పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ సుమన్ మాట్లాడుతూ దీర్ఘకాలంగా నయంకానీ పుండ్లు,గడ్డలవాపు పరిమాణం పెరగడం, అధిక రక్తస్రవం ఉంటే డాక్టర్లను సంప్రదించి వైద్యం పొందాలని సూచించారు.పొగతాగడం మానుకోవాలనీ, నిత్యం వ్యాయాయం చేయాలనీ, గుట్కాలు తినడం, మద్యం సేవించడం మానుకోవాలన్నారు.ఆకుకూరలు తినాలని తెలిపారు.ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పీఓ రవీందర్, పిట్ సెక్రటరీ ఎం.సంపత్, ఇతర అధికారులు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

గద్దర్ గొప్ప మేధావి

ముస్తాబాద్ ఫిబ్రవరి 3 (జనంసాక్షి):ముస్తాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు.కాంపెల్లి. శ్రీనివాస్ సమావేశం మాట్లాడుతూ గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన దానిని. ఖండిస్తున్నాము గద్దర్ కవి గొప్ప గాయకుడు తన.ఆట.పాట.ద్వార. తెలంగాణ సమాజాన్ని మేలుకొలిపిన మహా గొప్ప మేధావి గద్దర్ దాన్ని గుర్తించి ఈ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ అవార్డుగా గద్దర్ పుట్టినరోజు న ప్రకటించడం రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు కృతజ్ఞతలు చేసిన ఆంటీ జర్నలిజం శ్రీధర్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ కేస్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ సంఘం ద్వారా కోరుచున్నాము గద్దర్ కు. అవార్డుఇచ్చిన దానికి మరొక్కసారి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి మండల అంబేత్కర్ సంఘం తరపున ధన్యవాదాలు కృతజ్ఞతలు మాజీ సర్పంచి సాకలి రమేష్. పెద్ది గారి శ్రీనివాస్. జంగా భూమరాజు. పిట్ల శ్రీనివాస్. సుంచు చంద్రం. మాదూర్ కిషన్‌లు ఉన్నారు.

ఘనంగా బ్రహ్మోత్సవాల నిర్వహణ

- ఫిబ్రవరి 14 నుండి 21 వరకు అత్యంత పారదర్శకంగా నిర్వహణ
- ట్రాఫిక్, శాంతిభద్రతలు, సానిటేషన్, తాగునీటికి ఇబ్బందులు కలగకుండా చూడాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్ తన వంతుగా రూ. 5 లక్షల విరాళం ప్రకటన

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 03 (జనంసాక్షి) : శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకలను ఘనంగా, అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫిబ్రవరి 14 నుండి 21 వరకు జరిగే శ్రీలక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు, నిర్వాహకులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కరీంనగర్ మార్కెట్ రోడ్ లోని శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించనున్న స్వామి వారి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా అత్యంత పారదర్శకంగా రాజకీయాలకు అతీతంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని ప్రతి ఇంటికి బ్రహ్మోత్సవాల వేడుకల ఆహ్వానం పత్రిక అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎటువంటి సమస్యలకు తావు లేకుండా సజావుగా బ్రహ్మోత్సవాలు జరగాలని జాతర కొరకు తాను 5 లక్షల విరాళం అందించానని, తన లాగే శ్రీవారి జాతర కొరకు భక్తులు సమర్పించే విరాళాలు, కానుకలకు సంబంధించిన పూర్తి వివరాలను, బ్రహ్మోత్సవాలకు జరిగే ఖర్చు వివరాలను కచ్చితంగా, పకడ్బందీగా రికార్డులలో నమోదు చేయాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాలలో ఆయా శాఖల అధికారులు వారి ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాలను ముందుగానే సమీక్షించుకోవాలని స్వామి వారి సేవకు వచ్చే వారికి ఏకరూప దుస్తులు, ఐడి కార్డులను ఇవ్వడంతో పాటు, ఖచ్చితమైన టైం, స్థలం ప్రకారం వారికి విధులను కేటాయించాలని తెలిపారు. 14వ తేదీ నాటి అధ్యయనోత్సవం నుండి 21 నాటి శోభాయాత్ర వరకు ఎక్కడా ఎటువంటి అవాంతరాలు తలెత్తకూడదని సానిటేషన్ ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ శాఖ ద్వారా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి వన్ టౌన్, బస్ స్టాండ్ మీదుగా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి తిరిగి దేవస్థానం వరకు దాదాపు కిలో మీటర్ దూరం వరకు నిర్వహించే శోభాయాత్రలో ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్, సానిటేషన్, తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, బ్రహ్మోత్సవాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని ఖచ్చితమైన ప్రోటోకాల్ ను పాటించాలని సూచించారు. ప్రతి రోజు నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించిన మినిట్ టూ మినిట్ షెడ్యూల్ ను రూపొందించి అందించాలని తెలిపారు. అందరూ సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాల న్నారు. బ్రహ్మోత్సవాల మరుసటి రోజు నుండి ప్రారంభం కానున్న సమ్మక్క - సారలమ్మ జాతర కొరకు తాత్కాలికమైన ఏర్పాట్లు కాకుండా శాశ్వత ఏర్పాట్లను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మంత్రి అంతకుముందు మార్కెట్ రోడ్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు రూ 5 లక్షల రూపాయలను విరాళంగా అందించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, గతంలో నిర్వహించిన కార్యక్రమాలను పరిగణలోకి తీసుకొని ఇప్పుడు నిర్వహించనున్న కార్యక్రమాలు ప్రణాళికను రూపొందించాలని, దేవాదాయ శాఖ ద్వారా బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ప్రతి రికార్డులను నిర్వహించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అదే విధంగా సంబంధిత శాఖలు వారికి కేటాయించిన విధులను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ పవన్ కుమార్, డిఎఫ్ఓ బాలామణి, ఆర్డిఓ మహేశ్వర్, జిల్లా వైద్యాధికారి లలితాదేవి, ఎలక్ట్రిసిటీ ఎస్.ఈ గంగాధర్, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, టౌన్ ఎసిపి నరేందర్, జిల్లా పశు వైద్య, పర్సనల్ వర్ధక శాఖ అధికారి డాక్టర్ నరేందర్, వ్యవస్థాపక ధర్మకర్తలు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ విద్యారులకు ఒలంపియాడ్లో బంగారు పతకాలు

కరీంనగర్బ్యూరో(జనంసాక్షి) : విద్యార్థులకు సామాజిక అవగాహన చాలా కీలకమని వారికి పలు పోటీ పరీక్షలలో జయకేతనం ఎగురవేయడానికై ఎంతగానో దోహదపడుతుందని అగ్రగామిగా ఉండానికై చేయాతనిస్తూందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు సిల్వర్ జోన్ వారు నిర్వహించిన జి.కె. ఒలంపియాడ్లో అత్యుత్తమ ఫలితాలతోపాటు బంగారు పతకాలు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జనరల్ నాలెడ్జ్ అనేక విషయాలను ఉన్నాయని ఆ విషయాల పట్ల పట్టు సాధిస్తే ఘనవిజయాలను నమోదు చేయవచ్చని అభిప్రాయపడుతూ ప్రతి ఒక్కరు జికెలో తెలుపబడిన నిబంధనలను పాటించి ముందంజలో ఉండడమే కాకుండా ఘనవిజయాల వైపు పయనించాలని వారు ఆకాక్షించారు. పాఠశాల స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులను వివిధ స్థాయిలలో సంస్థల వారు నిర్వహిస్తున్న పలు పోటీ పరీక్షలకు ఎంపికచేయడం జరుగుతుందని అభిప్రాయపడుతూ ప్రతిఒక్కరు అన్ని విధాలుగా అంశాలను సాధన చేసి పట్టు సాధించి ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ క్రమంలో ప్రముఖ పోటీపరీక్షల సంస్థ అయిన సిల్వర్ జోన్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి జికె ఒలంపియాడ్లో పాఠశాలకు చెందిన పెరటి మయాంక్ రెడ్డి, 3వ తరగతి, పి.ఇందు హాసిత, కె.హావిష్ రెడ్డి, 4వ తరగతి, మహ్మద్ జైన్ సిద్దిక్, 5వ తరగతి, జయంత్.వి., 7వ తరగతి, జి.జోయల్ డెవిస్ 4వ తరగతి అత్యుత్తమ పోటీ ప్రదర్శనతో బంగారు పతకాలు గెల్చుకున్నారని రాష్ట్ర స్థాయిలో ఘనవిజయాలను సాధించడం చాలా హర్షించదగ్గ విషయమని తెలిపారు. విజేతలకు పుష్పగుచ్చాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి భవిష్యత్తులో నిర్వహింబబోయే మరిన్ని జాతీయ స్థాయి పరీక్షలలో విజయాలను నమోదు చేయాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మేడారం వెళ్లే భక్తులకు అన్ని అసౌకర్యాలు

'ఖని' బస్టేషన్‌లో అన్ని వసతులు:ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ఫిబ్రవరి 3, (జనంసాక్షి): మేడారం వెళ్లే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలుండవని..గోదావరిఖని బస్టేషన్‌లో అన్ని వసతులు సమకూరుస్తామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు.శనివారం గోదావరిఖని స్టేషన్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.వనదేవతలను దర్శించుకునే భక్తులకు ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తుందన్నారు.సమ్మక్క జాతరకు వెళ్లే భక్తులకు తాత్కాలిక బస్‌షెల్టర్ పరిశీలించామన్నారు.మేడారం జాతరకు వెళ్లే భక్తుల కోసం ప్రత్యేకంగా 120 బస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్థానికంగా ఉన్న గోలివాడ సమ్మక్క-సారలమ్మ జాతరకు 12 బస్సులు నడిపించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారంటీలో భాగంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని కల్పించడం జరిగిందన్నారు.బస్టాండ్ పరిసరాలతో పాటు జాతర ప్రాంగణంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో డిపో మేనేజర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

-ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి

సైదాపూర్ ఫిబ్రవరి03(జనంసాక్షి): గ్రామీణ ప్రాంతాల్లోని బాలల సంరక్షణ ప్రతి ఒక్కరూ ఒక బాధ్యతగా తీసుకోవాలని ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో బాలల పరిరక్షణ కమిటీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ శాఖ, సమగ్ర బాలుల అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కోసం గ్రామాల్లో ,మండల స్థాయిలో ,జిల్లా స్థాయిలో కమిటీలను వేసిందన్నారు. ఈ కమిటీ గ్రామాల్లో, మండల స్థాయిలో బాలల పరిరక్షణ కోసం బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కమిటీలు గ్రామాల్లో బాలల హక్కుల పై సదస్సులు నిర్వహించాలని అన్నారు. గ్రామాల్లో బాల కార్మికులు లేకుండా, బాల్యవివాహాలు జరగకుండా, లైంగిక వేధింపులు లేకుండా బ్రూణ హత్యల నిర్మూలన కోసం ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. గ్రామస్థాయిలో అంగన్వాడీ టీచర్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థాయి అధికారులు ఈ విషయాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి ప్రత్యేక చొరవతో స్నేహిత కార్యక్రమాన్ని వివిధ మండలాల్లోని వివిధ పాఠశాలల్లో బాలికల యొక్క పరిరక్షణకు దోహదపడే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారుతాసిల్దార్ దూల మంజుల ,ఎంపీడీవో పద్మావతి, సిడిపిఓ భాగ్యలక్ష్మి, ఎస్సై ఆరోగ్యం ,బాలల పరిరక్షణ అధికారి రమేష్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సూపర్వైజర్ దూదం కుమారస్వామి ,ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి, స్వరూప ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌమ్య మండల సమైక్య అధ్యక్షురాలు రజిత ,విద్యాశాఖ సిబ్బంది ,పూజారులు ,పాస్టర్లు ,అంగన్వాడీ టీచర్లు ,తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

- ఐఎండబ్ల్యుఎఫ్ అధ్యక్షులు సీతారామయ్య
- రైల్వేస్టేషన్‌లో సీతారామయ్యకు ఘనంగా స్వాగతం

గోదావరిఖని, ఫిబ్రవరి 3, (జనంసాక్షి): దేశ వ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)కి దక్కిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు.శుక్రవారం రాత్రి రామగుండం రైల్వే స్టేషన్‌లో సీతారామయ్యకు ఏఐటియుసి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం సీతారామయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి 1న ఝార్ఖండ్‌లో జరిగిన ఇండియన్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్ కౌన్సిల్ సమావేశంలో సభ్యులు అధ్యక్షులుగా ఎన్నుకున్నారన్నారు.ఇది సింగరేణి కార్మికుల విజయమని ఆయన పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఏఐటియుసి అనుబంధ ట్రేడ్ యూనియన్ ఇండియన్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్ పని చేస్తుందని, ఇందులో కోల్ ఇండియా పరిధిలోని ఎనిమిది కంపెనీలు, సింగరేణి కాలరీస్ ఉందని,సమావేశంలో పాల్గొన్న సభ్యులు సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఏఐటియుసి విజయం సాధించిన సందర్భంగా ఫెడరేషన్ సభ్యులు అభినందనలు తెలిపారన్నారు.దీనితో దేశ వ్యాప్తంగా ఏఐటియుసి యూనియన్‌కు గౌరవం లభించిందని ఆయన తెలిపారు.ముఖ్యంగా కోల్ ఇండియా యాజమాన్యంతో దేశ వ్యాప్తంగా ఉన్న బొగ్గుగని కార్మికుల సమస్యలను మాట్లాడే అవకాశం ఏర్పడిందిని ఆయన అన్నారు.గతంలో వేజ్ బోర్డు సమావేశాల్లో యూనియన్‌కు ప్రాతినిధ్యం ఉందని, ప్రస్తుతం సింగరేణితో పాటు కోల్ ఇండియా చైర్మన్‌తో వివిధ సమస్యల పరిష్కారం కోసం చర్చించే అవకాశం ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా కోల్ ఇండియాలో కాంట్రాక్టు కార్మికులకు హైపర్ కమిటీ వేతనాలు అమలు చేస్తే సింగరేణిలో అమలు కావడం లేదని, పెన్షన్ సమస్యలు, సిపిఆర్ఎంఎస్‌కు సంబంధించిన సమస్యలు, సేఫ్టీకి సంబంధించిన సమస్యలు, అదనపు క్వార్టర్స్ కార్మికులకు ఇవ్వాలని తదితర సమస్యల పరిష్కారం కోసం ఇండియన్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుని హోదాలో పని చేయడం జరుగుతుందన్నారు. ఈ పదవి వల్ల మరిన్ని బాధ్యతలు పెరిగాయని, కార్మిక వర్గం కోసం నావంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తానని సీతారామయ్య అన్నారు. ముందుగా రాంచీ నుంచి రామగుండం రైల్వే స్టేషన్‌లో దిగిన సీతారామయ్య ను గుర్తింపు సంఘం ఏఐటీయుసి నాయకులు పూలగుచ్ఛం అందించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు మాదన మహేష్, సంకె అశోక్, రంగు శ్రీనివాస్, ఎస్ వెంకట్ రెడ్డి, బోగ సతీష్ బాబు, మిట్ట శంకర్, మానాల శ్రీనివాస్, పర్లపెల్లి రామస్వామి, నాగేందర్, ప్రభుదాస్, సంపత్, దొంత సాయన్న, బలుసు రవి, తాని రాజబాబు, వొన్నాల లక్ష్మి నారాయణ, ఉప్పులేటి తిరుపతి, పెరుమాండ్ల రమేష్ గౌడ్, దాసరి శ్రీనివాస్, ఏ.రాజు, ఆరేల్లి రాజేశ్వరరావు, సిర్ర మల్లికార్జున్, చెప్యాల భాస్కర్, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో మానాల విద్యార్థి ప్రతిభ

రుద్రంగి ఫిబ్రవరి 3 (జనంసాక్షి): రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో జరిగిన సోషల్ టాలెంట్ టెస్ట్ లో జడ్పి.హెచ్.యస్ మానాల విద్యార్థి గుర్రపు అజయ్ అద్భుతమైన ప్రతిభ కనబరిచి జిల్లా విద్యాశాఖాధికారి చేతుల మీదుగా ప్రథమ బహుమతి తో పాటు నగదు బహుమతి పొంది,రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్ కు అర్హత సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, మానాల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసినట్లు వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య తెలిపారు.

కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయండి.

-ఏఐటీయూసీ నాయకులు

మెట్‌పల్లి ఫిబ్రవరి 3(జనంసాక్షి): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల, వ్యతిరేక విధానాలకు నిరసనగా శనివారం రోజున మెట్ పల్లి పట్టణంలో ని లేబర్ ఆఫీసర్ అనిల్ కదంకి సమ్మె కి సంబందించిన నోటీసు అందించడం జరిగిందని జిల్లా ఏఐటీయూసి నాయకులు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఫిబ్రవరి 16 వ తేదీన కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బందులో అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయండి.

మంత్రి పొన్నంపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లా బాల్‌రెడ్డి హెచ్చరిక

ముస్తాబాద్ ఫిబ్రవరి 3 (జనంసాక్షి): ముస్తాబాద్ మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లా బాల్ రెడ్డి ట్లాడుతూ 30 తేదీన మంగళవారం రోజున జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గౌరవ బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మాత్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ఘనంగా సన్మానం ఏర్పాటు చేసినాము ఆ సన్మాన కార్యక్రమం లో డయాస్ మీద కార్యకర్తలను సరైన పద్ధతిలో నిలబెట్టడం కోసం పొన్నం ప్రభాకర్ అన్న మంత్రి అయిన హోదాను పక్కకు పెట్టి సామాన్య కార్యకర్త లాగా అందరిలో కలిసిపోయి సభను సరిదిద్దుతుంటే అందరూ సంతోషపడుతుంటే అన్న ప్రభాకర్ అన్న హోదాను మరిచిపోయి మంచిగా సరదాగా ఉన్నాడని కార్యకర్తలు అనుకుంటే దానిని చూసి సహించలేని పిచ్చి పట్టిన పిచ్చి లేసిన కొందరు ప్రతిపక్ష సోషల్ మీడియా కార్యకర్తలు తప్పుడుగా ప్రచారం చేసే ప్రయత్నం చేసినారు ఒకసారి గుర్తు పెట్టుకోండి ప్రతిపక్ష నాయకుల్లారా ఆనాడు మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మీ నాయకుడిని పోలీస్ పహార మధ్యలో మీ మీద పెత్తనం చేసి కనీసం మిమ్మల్ని కలిసే ప్రయత్నం కూడా చేయలేదు. అది సహించలేని మీరే మీ పార్టీని మీ నాయకులకు వ్యతిరేకంగా ఓట్లు వేసి ఓడించుకున్నారు మీ నాయకత్వం మిమ్మల్ని తప్పుదారు పట్టే ప్రయత్నం చేస్తున్నారు కాంగ్రెస్ ప్రజల ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం మీలాగా దొరల ప్రభుత్వం కాదు మా ప్రభుత్వం కార్యకర్తలకు అండగా ఉండే ప్రభుత్వం పారిపోయే ప్రభుత్వం కాదు దయచేసి ఇది గమనించాలి ఇప్పటికైనా బిసి బిడ్డ తెలంగాణ పోరాటయోధుడు పొన్నం ప్రభాకర్ పై ఇంకొక్కసారి సోషల్ మీడియాలో పిచ్చిపిచ్చి పోస్టులు పెట్టిన ట్లయితే ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్. మాజీ ఎంపిటిసి గజ్జెల రాజు. కొండ రాజ రెడ్డి. తలారి నర్సింలు. మిర్యాల కారి శ్రీనివాస్. తోట ధర్మేందర్. రాగం కొమురెల్లి. మామిళ్ళ ఆంజనేయులు. శేఖర్ భాను కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

అపరిచితులపట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా అదనపు న్యాయమూర్తి శ్రీనివాసరావు

గోదావరిఖని, ఫిబ్రవరి 3, (జనంసాక్షి): పాఠశాలలో,ఆరుబయట విద్యార్థులు అపరిచితుల పట్ల నిత్యం అప్రమత్తంగా ఉండాలని గోదావరిఖని జిల్లా అదనపు న్యాయమూర్తి,మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ డాక్టర్.టీ .శ్రీనివాసరావు అన్నారు.ఈ మేరకు శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో పరుశురాంనగర్‌లోని మార్గదర్శి విద్యావిహార్‌లో నిర్వాహించిన న్యాయ విజ్ఞాన సదస్సు కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మైనర్ బాలికలు బ్యాడ్ టచ్, గుడ్ టచ్ గురించి తెలుసుకోవాలన్నారు. అపరిచితులు, బంధువుల రూపంలో ఉన్న వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.బాలికల పట్ల అగత్యాలను అరికట్టడానికిప్రభుత్వం పోక్సో చట్టాన్ని రూపొందించిందన్నారు.బాలికల పట్ల జరిగే అగత్యాలను అరికట్టాల్సిన భాద్యత అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేడ చక్రపాణి, న్యాయవాదులు గుడికందుల భూమయ్య, ప్రవీణ్‌కుమార్, కాదాసి శేఖర్, మాట్ల భానుకృష్ణ, వరలక్ష్మి, లీగల్ సోషల్ వాలంటీర్ ఎం.శంకర్, పాఠశాల హెడ్ మాస్టర్ ఐ.రవి, లీగల్ వాలంటీర్ సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మా విలువ తెలిసొచ్చింది

ఇస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని అంటున్నారన్నారు. పదేళ్లు మోడీ తమకు సహకరించకపోయినా తాము ఇచ్చిన హామీలు నెరవేర్చామని అన్నారు. 29 వేల లీటర్ల వరకు మంచినీటిని ఉచితంగా ఇచ్చిన ఘనత కేసీఆర్‌దని చెప్పుకొచ్చారు. ఇప్పుడు మంచి నీటికి చార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. 'మన కోసం తెగించి కొట్లాడే ఎంపీలు ఉండాలని... డూ డూ బసవన్నలు కాదన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లో అన్ని నియోజక వర్గాలను గెలుచుకున్నామన్నారు. ప్రజల తీర్పే శిరోధార్యమన్నారు. ఇప్పుడు ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. రైతులు రైతుబంధు కోసం ఫోన్‌ల వైపు చూస్తున్నారన్నారు. ఫ్రీ బస్‌తో మహిళలు కొట్లాడుకుంటున్నారని.. పథకం మంచిదే.. కానీ బస్‌లను పెంచాలని సూచించారు. ఆటో కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల తరుపున పోరాడడానికి బీఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. ప్రజా పాలనలో అప్లై చేసుకున్న వారికి లబ్దిచేకూరే వరకు పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. కూకట్ పల్లి స్థానంలో గెలిచి బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించిందన్నారు. చీకటి ఉంటేనే వెలుతురు తెలుస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన చూస్తే కాంగ్రెస్ పార్టీ పాలన అర్థం అవుతుందన్నారు. చిన్న పిల్లలు కూడా కాంగ్రెస్ పార్టీ హామీలను గుర్తు చేయాల్సిన బాధ్యత తమ పార్టీపై ఉందన్నారు. హైదరాబాదీ ఓటర్లు తెలివిగా అభివృద్ధికి ఓటేశారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ మధ్య తేడా కేవలం 1.8 శాతమేనని గుర్తు చేశారు హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా ఇవ్వలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి 39 స్థానాలు వచ్చాయన్నారు. ప్రజలు మనకు ప్రతిపక్ష హోదా ఇచ్చారని, ఆ బాధ్యత నెరవేర్చాల్సిన బాధ్యత తమ పార్టీపై ఉందన్నారు. బీఆర్

గాల్లోకి ఎగిరి, కళ్లు చెదిరే క్యాచ్..

అండర్ 19 ప్రపంచకప్ 2024 దక్షిణాఫ్రికాలో జరుగుతుంది. ఇందులో ఇప్పుడు సూపర్-6 రౌండ్‌లో జట్లు తలపడుతున్నాయి. ఇందులో ఒక మ్యాచ్‌లో ఆస్ట్రేలియా జట్టు వెస్టిండీస్‌తో తలపడింది. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ కెప్టెన్ స్టీఫెన్ పాస్కల్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా జట్టు 8 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. అయితే, ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ ఆటగాడికి సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ కెప్టెన్ స్టీఫెన్ పాస్కల్ క్యాచ్ పట్టడం ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. 42వ ఓవర్ చివరి బంతికి ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ రాఫెల్ మెక్‌మిలన్ శక్తివంతమైన షాట్ ఆడాడు. అప్పుడు పాయింట్ వద్ద నిలబడి పాస్కల్ గాలిలో ఎగిరి అద్భుతమైన క్యాచ్ పట్టాడు. ఈ క్యాచ్ చాలా ప్రమాదకరంగా ఉండడంతో ఆస్ట్రేలియా ఆటగాళ్లు సైతం ఉలిక్కిపడ్డారు. ఈ క్యాచ్‌కి సంబంధించిన వీడియోను ఐసీసీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

229 స్ట్రైక్‌రేట్‌తో భీభత్సం సృష్టించిన మార్కో జాన్సన్

టీ20 క్రికెట్ ఆటే బౌండరీల మోత మోగాల్సిందే. ఎలాంటి బౌలర్ అయినా సరే.. బ్యాటర్ల ముందు తలవంచక తప్పదని అంటున్నారు. ఈ గేమ్‌లో ఒక ఆటగాడు ఈ ఫార్మాట్‌లో తన అత్యధిక స్కోర్‌ను నమోదు చేసుకున్నాడు. అది కూడా తనను వద్దన్న బ్యాటింగ్ ఆర్డర్‌లో బరిలోకి దిగి భీభత్సం చేశాడు. అయితే టీమ్ అతడిని నమ్మడంతో మైదానంలోకి వచ్చి ఊచకోత కోశాడు. ఇక, ఆ తర్వాత ఏం జరిగిందో చూస్తే.. చరిత్ర పుటల్లో చేరడానికే ఈ ఇన్నింగ్స్ ఆడినట్లైంది. దక్షిణాఫ్రికా టీ20 లీగ్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ క్యాప్ జట్టులో భాగమైన మార్కో జాన్సన్ గురించి మాట్లాడుతున్నాం. ఈ లీగ్‌లో ఫిబ్రవరి 2న జరిగిన మ్యాచ్‌లో పార్ల్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో యాన్సన్ తన ఆల్ రౌండ్ గేమ్‌ను అద్భుతంగా ప్రదర్శించాడు. 23 ఏళ్ల మార్కో యాన్సన్ ఈ మ్యాచ్‌లో బంతి, బ్యాట్‌తో తనదైన ముద్ర వేశాడు. ఇది జట్టు విజయంలో అత్యంత కీలక పాత్ర పోషించింది. యాన్సన్ అదే పాత్రను దృష్టిలో ఉంచుకుని, అతను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అతను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలవడంలో బ్యాటింగ్ పెద్ద పాత్ర పోషించింది. ఈ మ్యాచ్‌లో 31 బంతుల్లో తుఫాన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ క్యాప్ తొలుత బ్యాటింగ్ చేసింది. 85 పరుగులకు 2 వికెట్లు పతనం తర్వాత, జట్టు మార్కో జాన్సన్‌ను ప్రమోట్ చేసి 4వ స్థానంలో బ్యాటింగ్ చేసింది. ఇప్పుడు జట్టు విశ్వాసం వ్యక్తం చేసింది. ఆ నమ్మకానికి అనుగుణంగా జీవించడం మార్కో జాన్సన్ వంతు వచ్చింది. అందులో అతను అద్భుతంగా విజయం సాధించాడు. మార్కో జాన్సన్ 31 బంతుల్లో 229.03 స్ట్రైక్ రేట్‌తో అజేయంగా 71 పరుగులు చేశాడు. ఇది టీ20లో అతని అత్యధిక స్కోరు. ఈ సమయంలో యాన్సన్ 6 సిక్సర్లు, 4 ఫోర్లు బాదాడు. 4వ స్థానంలో దిగిన తర్వాత యాన్సన్ సృష్టించిన ఈ గందరగోళం ప్రభావంతో సన్‌రైజర్స్ ఈస్టర్న్ క్యాప్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 208 పరుగులు చేసింది. అంటే, ఇప్పుడు గెలవాలంటే పార్ల్ రాయల్స్ 209 పరుగులు చేయాల్సి ఉంది. కానీ, అతను బ్యాట్‌తో విధ్వంసం సృష్టించినట్లే, మార్కో జాన్సన్ కూడా బంతితో పార్ల్ రాయల్స్ విజయపథంలో అడ్డంకిగా కనిపించాడు. లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ మార్కో జాన్సన్ 4 ఓవర్లలో 34 పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. అతను ఈ మ్యాచ్‌లో తన జట్టు తరపున అత్యంత విజయవంతమైన బౌలర్లలో ఒకడిగా నిలిచాడు. ఈ విజయంతో అతను విజయానికి నిజమైన హీరోగా మారాడు. ఈ టీ20 మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ క్యాప్ విజయానికి యాన్సన్ ఆల్‌రౌండ్ గేమ్ కారణం కావడమే కాకుండా, అతని ఐపీఎల్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు కూడా సంతోషంలో మునిగింది. ముఖ్యంగా కావ్యాపాప సంబరపడిపోతోంది.

72 ఏండ్ల రికార్డు బద్దలు

అండర్సన్ అరుదైన ఫీట్..

ఇంగ్లండ్ వెటరన్ జేమ్స్ అండర్సన్ లేటు వయసులోనూ బౌలింగ్‌లో అదరగొడుతున్నాడు. వైజాగ్ టెస్టులో మూడు వికెట్లతో రాణించిన ఈ లెజెండరీ పేసర్ భారత గడ్డపై అరుదైన ఫీట్ సాధించాడు. ఇండియాలో టెస్టు మ్యాచ్ ఆడిన అతి పెద్ద వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. టీమిండియా క్రికెటర్ లాల్ అమర్‌నాథ్ పేరిట ఉన్న 72 ఏండ్ల రికార్డును బ్రేక్ చేశాడు.

బూమ్ బూమ్ బూమ్రా

క్రికెట్‌లో కొంతమంది ప్రముఖ బ్యాటర్లు, బౌలర్ల మధ్య సాగే సమరాలు నిత్యం ఆటను రక్తి కట్టిస్తాయి. ఆధునిక క్రికెట్‌లో ఆ జాబితాలో బెన్ స్టోక్స్ %--% జస్ప్రిత్ బుమ్రా లు కచ్చితంగా ఉంటారు. భారత పర్యటనలో స్టోక్స్‌కు బుమ్రా కొరకరాని కొయ్యలా మారాడు. హైదరాబాద్ టెస్టులో ఆడేందుకు ఏమాత్రం వీలుగా లేని అన్‌ప్లేయబుల్ డెలివరీతో స్టోక్స్‌కు బోల్తా కొట్టించిన బుమ్రా.. తాజాగా వైజాగ్ టెస్టులోనూ అదే మ్యాజిక్ రిపీట్ చేశాడు. బుమ్రా వేసిన బంతికి స్టోక్స్.. 'ఇక నా వల్ల కాదు. నీ బౌలింగ్‌లో నేను బ్యాటింగ్ చేయనురా సామి' అంటూ బ్యాట్ కింద పడేసి ఏమీ చేయలేని అసహనంతో క్రీజును వదిలాడు. స్టోక్స్‌ను బుమ్రా ఔట్ చేసిన డెలివరీని కచ్చితంగా చూసి తీరాల్సిందే..

ఇంగ్లండ్‌ను ఉతికి 'ఆరే'సిన బుమ్రా

- టీమిండియాకు 143 పరుగుల ఆధిక్యం
- చెలరేగిన బుమ్రా, కుల్దీప్
- డబుల్ సెంచరీతో కదం తొక్కిన యశస్వీ జైస్వాల్
- తొలి ఇన్నింగ్స్‌లో 396 పరుగులకు భారత్ ఆలౌట్
- ముగిసిన రెండో రోజు ఆట

ఇంగ్లండ్‌తో రెండో టెస్టు సందర్భంగా టీమిండియా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా సరికొత్త చరిత్ర సృష్టించాడు. వైజాగ్ మ్యాచ్‌లో శనివారం నాటి ఆటలో ఆకాశమే హద్దుగా చెలరేగిన ఈ ఫాస్ట్‌బౌలర్.. అంతర్జాతీయ టెస్టుల్లో 150 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. అంతేకాదు.. అతి తక్కువ బంతుల్లోనే ఈ ఘనత సాధించిన భారత తొలి బౌలర్‌గా రికార్డులకెక్కాడు. రెండో రోజు ఆటలో భాగంగా ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్(47)ను అవుట్ చేసి బుమ్రా ఈ ఫీట్ నమోదు చేశాడు. ఇక ఈ మ్యాచ్‌లో తన అద్భుత నైపుణ్యాలతో ఆకట్టుకున్న పేస్ గుర్రం బుమ్రా.. మొత్తంగా ఆరు వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. కాగా రెండో రోజు ఆటలో భాగంగా జో రూట్‌తో వికెట్ల వేట మొదలుపెట్టిన బుమ్రా.. తర్వాత ఒలీ పోప్, జానీ బెయిర్‌స్టో, బెన్ స్టోక్స్, టామ్ హార్లీలను కూడా అవుట్ చేసి.. జేమ్స్ ఆండర్సన్‌తో ముగించాడు. ఇతర బౌలర్లలో స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్ మూడు, అక్షర్ పటేల్ ఒక వికెట్ తీయగా.. ఇంగ్లండ్ 253 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ క్రమంలో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన టీమిండియా ఆట పూర్తయ్యేసరికి 5 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 28 పరుగులు చేసింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ 15, రోహిత్ శర్మ 13 పరుగులతో క్రీజులో ఉన్నారు. ఇక అంతకుముందు టీమిండియా 396 పరుగుల వద్ద తొలి ఇన్నింగ్స్‌ను ముగించిన విషయం తెలిసిందే.

ఇంగ్లండ్‌తో జరుగుతోన్న రెండో టెస్టులో టీమిండియా ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. విశాఖపట్నం డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియం వేదికగా జరుగుతోన్న ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ లో 253 పరుగులకు ఆలౌట్ అయ్యింది . దీంతో టీమిండియాకు 143 పరుగుల ఆధిక్యం లభించింది. ఇంగ్లండ్ తరఫున ఓపెనర్ జాక్ క్రాలే అత్యధికంగా 76 పరుగులతో ఇన్నింగ్స్ ఆడగా, కెప్టెన్ బెన్ స్టోక్స్ 47 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో టీమిండియా తరఫున మెరిసిన జస్ప్రీత్ బుమ్రా 6 వికెట్లు తీయగా, కుల్దీప్ యాదవ్ 3 వికెట్లు తీయగలిగాడు. రెండో టెస్టు మ్యాచ్ రెండో రోజు తొలి సెషన్ లో టీమిండియా తొలి ఇన్నింగ్స్ ను 396 పరుగులకు ముగించింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌ను భారత బౌలర్లు చావు దెబ్బ తీశారు. జస్ప్రీత్ బుమ్రా విధ్వంసక దాడితో 55.5 ఓవర్లలో 253 పరుగులకే కుప్పుకూలింది ఇంగ్లండ్. దీంతో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 143 పరుగుల భారీ ఆధిక్యం సాధించింది. ఇంగ్లండ్‌లో జాక్ క్రాలీ 76, బెన్ స్టోక్స్ 47 పరుగులు చేశారు. జస్ప్రీత్ బుమ్రా టీమిండియా తరఫున అత్యధికంగా 6 వికెట్లు పడగొట్టాడు. టీమ్ ఇండియా 396 పరుగులకు సమాధానంగా బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లండ్ కు ఓపెనర్లు శుభారంభం అందించారు. ఓపెనింగ్ జోడీ జాక్ క్రాలీ-బెన్ డకెట్ 59 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. జాక్ క్రాలీ, ఆలీ పోప్ ఇద్దరూ రెండో వికెట్‌కు 55 పరుగులు జోడించారు. కానీ ఆ తర్వాత భారత జట్టు బౌలర్లు చెలరేగారు. జాక్ క్రాలీ, బెన్ స్టోక్స్ మినహా ఇంగ్లండ్ నుంచి ఎవరూ టీమ్ ఇండియా ఇచ్చిన 396 పరుగులకు సమాధానంగా ఇంగ్లండ్ తొలి 2 వికెట్లకు అర్ధ సెంచరీలు నమోదు చేసింది. ఓపెనింగ్ జోడీ జాక్ క్రాలీ-బెన్ డకెట్ 59 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. జాక్ క్రాలీ మరియు ఆలీ పోప్ ఇద్దరూ రెండో వికెట్‌కు 55 పరుగులు జోడించారు. కానీ ఆ తర్వాత భారత జట్టు బౌలర్లు నిర్ణీత దూరంలో ఇంగ్లండ్ జట్టు వికెట్ తీసి త్వరగానే ఆలౌట్ చేశారు. జాక్ క్రాలీ, బెన్ స్టోక్స్ మినహా ఇంగ్లండ్ నుంచి ఎవరూ భారీ ఇన్నింగ్స్ లు ఆడలేకపోయారు. టీమిండియా ఓపెనర్ యశస్వీ జైస్వాల్ డబుల్ సెంచరీతో కదం తొక్కాడు. 277 బంతుల్లో 18 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 200 పరుగుల మార్క్ అందుకున్నాడు. మరో వైపు ఇవాళ తొలి సెషన్ ప్రారంభమైన కాసేపటికే రవిచంద్రన్ అశ్విన్ (20) అవుట్ అయ్యాడు. కుల్దీప్ యాదవ్ తో కలిసి జైస్వాల్ ఇన్సింగ్స్ కొనసాగిస్తున్నారు. అయితే, యశస్వి జైస్వాల్ తన టెస్టు కెరీర్‌లో తొలి డబుల్ సెంచరీ సాధించాడు. తొలి రోజు భారత్ 6 వికెట్లకు 336 పరుగులు చేసింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి యశస్వి జైస్వాల్ 179 పరుగులు, అశ్విన్ 5 పరుగులతో నాటౌట్‌గా ఉన్నారు. భారత జట్టు తన స్కోరును 400 దాటించేందుకు ప్రయత్నిస్తుండగా జైస్వాల్ తన మొదటి డబుల్ సెంచరీని సాధించాడు. ఇప్పటి వరకు షోయబ్ బషీర్, జేమ్స్ అండర్సన్ రెహాన్ అహ్మద్ తలో రెండు వికెట్లు తీసుకోగా.. టామ్ హార్ట్లీ ఒక్క వికెట్ తీసుకున్నాడు. ప్రస్తుతం భారత్ స్కోర్ 7 వికెట్ల నష్టానికి 382 పరుగులు చేసింది.

ఆందోళన కలిగించే విషయం

ఏఐ టెక్నాలజీ, డీప్ ఫేక్ వీడియోల గురించి హీరోయిన్ కృతీసనన్ స్పందించారు. తాజాగా ఆమె నటించిన 'తేరీ బాతో మై ఐసా ఉల్జా జియా' చిత్రం ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో డీప్‌ఫేక్ గురించి మాట్లాడారు. ఇది ఎంతో ఆందోళన కలిగించే విషయమని చెప్పారు. కొన్ని నెలల నుంచి సినీ సెలబ్రిటీలకు సంబంధించిన మార్ఫింగ్ వీడియోలు సంచలనం సృష్టిస్తున్నాయి. అలాగే ఏఐ టెక్నాలజీ సాయంతో క్రియేట్ చేసిన యాంకర్‌ను కూడా చూశాం. డీప్‌ఫేక్‌ల విషయంలో టెక్నాలజీని నిందించడం తప్పు. దాని వల్ల ఎన్నో ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఏఐని సృష్టించింది కూడా మనుషులే అనే విషయం గుర్తుంచుకోవాలి. టెక్నాలజీ అభివృద్ధి చూస్తుంటే.. భవిష్యత్తులో ఏఐ మన భాగస్వామి అయ్యే అవకాశాలు కూడా లేకపోలేదు' అని కృతి సనన్ అన్నారు. ఎలా ఉంటుందో. ప్రేక్షకులను ఆకట్టు కుంటుందా లేదా? అనే ఆలోచనే ఉండేది. హీరో హీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ కూడా బాగుందనే అనుకున్నా. కానీ ఎప్పుడైతే నా పాత్ర ఒక రోబో అని తెలిసిందో అప్పుడు ఆశ్చర్యపోయాను. సిఫ్రా అనే రోబో పాత్రలో నేను చేసిన అల్లరి ఒక రేంజ్‌లో ఉంటుంది' అని అన్నారు.

సినిమా

నా సినిమా చూడండి

ఏడుస్తూ వేడుకున్న సోహెల్

బిగ్ బాస్ ఇంట్లోకి వచ్చి బాగా పాపులర్ అయిన సోహెల్ సినిమా 'బూట్ కట్ బాలరాజు' విడుదలైంది, ఈ సినిమాతో అతను నిర్మాతగా కూడా మారాడు. శ్రీనివాస్ కోనేటి ఈ సినిమాకి దర్శకుడు, ఇందులో మేఘలేఖ కథానాయకురాలు, ఇంకో బిగ్ బాస్ ఫేమ్ సిరి హనుమంత్ కూడా ఇంకో కథానాయికగా కనపడుతుంది. కమెడియన్ సునీల్ ఈ సినిమాలో ఒక ముఖ్య పాత్రలో కనపడగా, ఇంద్రజ ఇంకో ముఖ్యపాత్రలో కనపడింది. ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. అయితే ఈ సినిమాకి అటు విమర్శకుల నుండి గానీ, ఇటు ప్రేక్షకుల నుండి గానీ అంత స్పందన లభించలేదు. ఒక మల్టిప్లెక్స్ లో ఈ సినిమా చూడటానికి సోహెల్ వచ్చాడు. సినిమా అయ్యాక బయటకి వచ్చి కళ్ళనీరు పెట్టుకొని తన సినిమా చూడమని అందరికీ విజ్ఞప్తి చేసాడు. 'బిగ్ బాస్ లో వున్నప్పుడు వేలకొద్దీ కామెంట్స్ సోహెల్, సోహెల్ అంటూ పెట్టారు కదన్నా. ఇప్పుడేమైంది అన్నా, అందరూ వెళ్లండన్నా నా సినిమాకి, చూడండి అన్నా నా సినిమాని,' అని వేడుకుంటూ కళ్లనీళ్లు పర్యంతం అయ్యాడు. పక్కనే వున్న అవినాష్ సోహెల్ ని ఊరడిస్తూ కనిపించాడు. ఒక మంచి సినిమా తాను తీసాను అని, కుటుంబ సభ్యులు అందరితో చూసే విధంగా తన 'బూట్ కట్ బాలరాజు' సినిమా ఉంటుందని, అందుకే అందరూ వెళ్లి చూడాలి అని వేడుకున్నాడు. 'ముద్దు పెటె సీన్స్ చేసి చూపించాలా,' అని వాపోయాడు. తాను అలంటి సినిమా చెయ్యలేదని, చెల్లితోటి, అక్కతోటి, తమ్ముడు, చిన్నపిల్లలతో చూసే సినిమా చేశాను అని, అలాగే ఈ సినిమాకి ఉన్నదాంట్లో ఎంత చెయ్యాలో అంత చేసాను అని చెప్పుకొచ్చాడు. కంటెంట్ వున్న సినిమాని ఎలాగు ఎంకరేజ్ చేస్తారు, అలాగే తన సినిమాని కూడా చూడాలని చెప్పుకొచ్చాడు. ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల్లో అందరూ థియేటర్ కి వెళ్లి తన సినిమా చూడాలని ఏడుస్తూ విజ్ఞప్తి చేసాడు. పక్కన వున్న అవినాష్ శనివారం, ఆదివారం వీకెండ్ వస్తోంది, అందరూ చూస్తారు నీ సినిమాని అని సోహెల్ ని సముదాయించాడు.

ఆదిపర్వంలో మంచులక్ష్మి నట విశ్వరూపం

సంజీవ్ మేగోటి దర్శకత్వంలో వస్తున్న చిత్రం 'ఆదిపర్వం', ఇందులో మంచు లక్ష్మి ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా ఐదు భాషల్లో నిర్మాణం జరుపుకుంటోంది. ఇది ఒక పీరియడ్ డ్రామా, కథా నేపథ్యం 1974 నుంచి 1992 మధ్య జరిగే కథ. ఈ సినిమాకి గ్రాఫిక్స్ వర్క్ చాలా అవసరమని అవి హైలైట్ గా నిలుస్తుందని చిత్ర నిర్వాహకులు చెపుతున్నారు. 'అమ్మోరు', 'అరుంధతి' చిత్రాల మాదిరిగా హై టెన్షన్ యాక్షన్ ఫిలింగా దక్షిణ భారతదేశంలోని అన్ని భాషలతోపాటు హిందీలో కూడా సిద్ధం అవుతోందని తెలిపారు. ఈ సినిమాలో నాగలాపురం నాగమ్మగా మంచులక్ష్మి నటవిశ్వరూపం చూడవచ్చని దర్శకుడు సంజీవ్ మేగోటి తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఘంటా శ్రీనివాస్ రావు కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో మంచు లక్ష్మి పాత్ర చాలా గొప్పగా ఉంటుందని అతను చెప్పారు. ఆమెతో పాటు ఆదిత్య ఓం, ఎస్తర్ నొరోన్హా, శ్రీజిత ఘోష్, ఇంకా చాలా మంచి నటీనటులు తమ తమ పాత్రల్లో విజృంభించారని, ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తున్న గ్రాఫిక్స్ వర్క్ చివరిదశకు చేరుకుందని అతను చెప్పారు. నాగమ్మగా చేస్తున్న మంచులక్ష్మి ఎంతో రిస్క్ చేసి రెండు అద్భుతమైన పోరాట సన్నివేశాలు చేశారని, ఆ రెండు చిత్రానికి హైలెట్ అని, క్షేత్ర పాలకుడిగా ప్రత్యేక పాత్ర చేస్తున్న శివకంఠంనేని కూడా అద్భుతంగా చేశారు అని శ్రీనివాస రావు తెలిపారు.

వివాదాలకు కేరాఫ్ పూనమ్ పాండే

చనిపోయానంటూ చెప్పి వార్తల్లో ఉండడం ఒక్క పూనమ్ పాండేకు మాత్రమే చెల్లింది. వివాదాస్పద నటి పూనమ్ పాండే చనిపోలేదని, బతికే వున్నానని ఒక ప్రకటనలో చెప్పింది. సర్వైకల్ క్యాన్సర్ తో పూనమ్ పాండే చనిపోయిందని ఒక పోస్ట్ పెట్టిన సంగతి అందరికీ తెలిసిందే. ఆమె అంత పెద్ద పేరున్న నటి కాకపోయినా, వివాదాలతో ఎక్కువగా వార్తలో వున్న నటి. ఆమె క్యాన్సర్ తో చనిపోయింది అనే వార్త విని కొంతమంది సెలెబ్రిటీలు సంతాపం తెలియచేసారు. ఈరోజు ఆమె మళ్ళీ నేను బతికున్నాను అంటూ ఇంకో పోస్ట్ పెట్టి, ఇదంతా సర్వైకల్ క్యాన్సర్ మీద ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి అని చెప్పింది.

ఆమె చేసిన పనికి నెటిజన్స్ నుండి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇదంతా ఒక చీప్ పబ్లిసిటీ అని నెటిజన్స్ ఆమెని ట్రోల్ చేస్తున్నారు. సర్వైకల్ క్యాన్సర్ మీద అవగాహన పెంచడం మంచిదే కానీ, ఇలా చీప్ పబ్లిసిటీ తో మాత్రం కాదు అని అంటున్నారు. పూనమ్ పాండే జీవితంలో ఇది కూడా ఇంకో వివాదంగా మిగిలి పోనుంది. ఆమెకి ఇప్పుడు సినిమా ఛాన్సులు లేవు, పేరు కూడా రావటం లేదు, అందుకని మళ్ళీ వైరల్ కావటానికి ఇదొక్కటే మార్గం అని ఈ సర్వైకల్ క్యాన్సర్ ని ఎంచుకొని చనిపోయినట్టుగా నాటకం ఆడింది అని అంటున్నారు. 2011లో భారతదేశం ప్రపంచ క్రికెట్ కప్ ని గెలిస్తే తాను నగ్నంగా స్టేడియంలో తిరుగుతానని ప్రకటించింది. అప్పుడు ఆమె వార్తల్లో వుంది వివాదంగా మారింది. ఆ మరుసటి సంవత్సరం ఐపీల్ జట్టు కొలకత్తా నైట్ రైడర్స్ జట్టు ఐపీల్ ట్రోఫీని గెలుచుకుంటే, అప్పుడు పూనమ్ పాండే సామజిక మాధ్యమంలో నగ్నంగా వున్న ఫోటో పెట్టి మళ్ళీ వివాదంలోకి ఎక్కింది. తన వైవాహిక జీవితం గురించి కూడా వివాదం రేపింది. తాను డేటింగ్ చేసిన అబ్బాయినే పెళ్లిచేసుకుంది, పెళ్ళైన కొన్నిరోజులకే అతనిమీద గృహ హింస నేరం పెట్టింది, మళ్ళీ అతనితో కలిసిపోయింది. తన పేరు మీద ఒక యాప్ ని విడుదల చేసింది, మళ్ళీ ఆ యాప్ ని డిలీట్ చేసింది. ఇలా ఎప్పుడూ వివాదంలో వుండే పూనమ్ పాండే ఈసారి ఈ సర్వైకల్ క్యాన్సర్ పేరుమీద చనిపోయినట్టుగా నిన్న లేదు బతికే వున్నాను అని ఈరోజు అంటూ ఇంకో వివాదం సృష్టించింది. ఇప్పటివరకు ఈమె జీవితం అంతా ఇలా వివాదాలతో సాగుతూ ఉండటం ఆశ్చర్యకరమైన అంశం.

శింబు,వరలక్ష్మి పెళ్లిపై ర్యూమర్స్

కోలీవుడ్‌లో మోస్ట్ బ్యాచిలర్ హీరో, హీరోయిన్ల జాబితాలో శింబు, వరలక్ష్మి శరత్‌కుమార్ ఉన్నారు. అయితే, వీరిద్దరు పెళ్లి చేసుకోబోతున్నారంటూ మూడు నాలుగు రోజులుగా వార్తలు చక్కర్లు కొట్టాయి. గతంలోనూ వీరిద్దరిపై ఇలాంటి వార్తలే వచ్చాయి. దీనికి బలమైన కారణం లేకపోలేదు. వీరిద్దరూ హీరోహీరోయిన్లుగా కలిసి నటించడం, సినీ నేపథ్యం కలిగిన కుటుంబాలకు చెందిన వారు కావడం, పైగా వీరి తల్లిదండ్రులు మంచి స్నేహితులవడంతో ఈ వార్తలు నిజమై ఉంటాయని భావించారు. పైగా, శింబు పుట్టిన రోజైన ఫిబ్రవరి 3న శుభవార్తను వెల్లడిస్తానని ప్రకటించారు. దీంతో వరలక్ష్మితో పెళ్లి గురించిన ప్రకటనే అయ్యింటుందని అంతా భావించారు. ఈ నేపథ్యంలో శింబు, వరలక్ష్మి ఈ వదంతులపై వేర్వేరుగా స్పందించారు. 'నేను, వరలక్ష్మి మంచి స్నేహితులం. నేను ఆమెను వివాహం చేసుకోవడం లేదు' అంటూ శింబు స్పష్టం చేస్తే.. 'శింబుకు నాకు పెళ్లి జరగడం లేదు. అతను నా స్నేహితుడు' అని వరలక్ష్మి శరత్‌కుమార్ క్లారిటీ ఇచ్చారు. దీంతో శింబు, వరలక్ష్మీ శరత్ కుమార్‌ల పెళ్లి అనే వదంతులకు ఫుల్‌స్టాప్ వారిద్దరే పెట్టేశారు. ఇక వీరిద్దరూ నటులుగా బిజీబిజీగా ఉన్నారు. రీసెంట్‌గా వచ్చిన 'హను-మాన్' (ఊజీనిబీ-ఓజీని) సినిమాతో వరలక్ష్మీ బిగెస్ట్ బ్లాక్‌బస్టర్ అందుకుంటే.. కాస్త గ్యాప్ తర్వాత శింబు హీరోగా వరస సినిమాలు చేస్తున్నారు. శింబు హీరోగా యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ నిర్మించనున్న చిత్ర ఫస్ట్ లుక్‌ని తాజాగా విడుదల చేశారు. ఇక పెళ్లి అనే విషయంలోకి వస్తే.. వీరిద్దరి విషయం లోనూ పెళ్లి వార్తలు ఎప్పుడూ వైరల్ అవుతూనే ఉంటాయి.

మరీ ముఖ్యంగా శింబు విషయంలో నిశ్చితార్థం వరకు వెళ్లి.. పెళ్లి ఆగిపోయిన రోజులున్నాయి. హీరోయిన్ హన్సిక తో శింబు పెళ్లి వ్యవహారం ఏమైందో అందరికీ తెలిసిందే. అలాగే ఇంకో ఇద్దరు ముగ్గురు హీరోయిన్ల పేర్లు కూడా శింబు విషయంలో ఆ మధ్య బాగా వినిపించాయి. వరలక్ష్మి విషయానికి వస్తే హీరో విశాల్ తో ఆమె పెళ్లి కూడా దాదాపు పీటల వరకు వెళ్లి ఆగిపోయింది. ఇప్పుడు కొత్తగా శింబు అంటూ ప్రచారాలు మొదలయ్యాయి. అయితే ఇద్దరూ వెంటనే స్పందించి.. ఆదిలోనే ఈ వార్తలకు బ్రేక్ వేశారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
04 ఫిబ్రవరి 2024

ఎంపీ అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేసుకున్న గడ్డం వంశీకృష్ణ

చెన్నూర్, ఫిబ్రవరి 03 (జనం సాక్షి) : కాంగ్రెస్ యువనేత గడ్డం వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ పెద్దపెల్లి అభ్యర్థిత్వం కోసం గాంధీభవన్లో దరఖాస్తు దాఖలు చేశారు. మాజీ కేంద్ర మంత్రులు గడ్డం వెంకటస్వామి (కాక) మనవడుగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆశీర్వాదాలు తీసుకొని దరఖాస్తు చేసుకున్నారు. ఇటీవల కాలంలో తన తండ్రి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామితో నియోజకవర్గంలో సంచరిస్తూ ప్రజల మనలను పొందుతూ వెంకటస్వామి పట్ల ప్రజలు చూపిస్తున్న ఆదరణను గుర్తిస్తూ తాను తాత అడుగుజాడల్లో నడుస్తూ ఆశయాలను కొనసాగించాలని ఆలోచనతో ముందుకు వెళ్లడం జరుగుతుందని ప్రజల ఆశీర్వాదాలతో ఎంపీగా గెలుస్తానని వారన్నారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 (జనం సాక్షి) : రాష్ట్రంలోని గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందించి ప్రత్యేక అధికారుల పాలన ద్వారా అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం ములుగు జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్ నుండి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీ రాజ్ కమీషనర్ హనుమంత రావు లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు,పంచాయతీ, గ్రామీణాభివృద్ధి అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో గ్రామపంచాయతీల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, ఇందులో భాగంగా ప్రత్యేక అధికారుల పాలన ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రానున్న వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా పూర్తి స్థాయిలో త్రాగునీరు అందించడంతో పాటు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సమర్థవంతంగా నిర్వహించేలాచర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నెల 7 నుండి 14 వరకు పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ప్రజాప్రతినిధులు, మహిళలు, యువతను భాగస్వాములను చేయాలని ఆదేశిచారు.కలెక్టరేట్ నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మను చౌదరి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ఈ నెల 1న సర్పంచ్ ల పదవీకాలం ముగిసినందున జిల్లాలోని 526 గ్రామ పంచాయతీకి మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించామన్నారు. ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులను సమన్వయం చేసుకొని పనిచేసే విధంగా బాధ్యతలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కార్యాచరణ రూపొందించి ప్రణాళికాబద్ధంగా అమలు చేసే విధంగా గ్రామీణ నీటి సరఫరా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతి కుటుంబానికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ఉపాధి హామీ కూలీల శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్రాగునీరు, పారిశుద్ధ్యం, నర్సరీల నిర్వహణ, మొక్కల సంరక్షణ, డంపింగ్ యార్డ్ నిర్వహణ, వైకుంఠధామాల అభివృద్ధిపై సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ఈనెల 7నుండి 14 వరకు వరకు గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి 15 న బాగా పనిచేసిన వారిని సన్మానిస్తామన్నారు. ప్రత్యేకాధికారులు పంచాయతీ చట్టం పై అవగాహన కలిగించుటకు ఈ నెల 5 న సమావేశం ఏర్పాటు చేసి గ్రామ పంచాయతి విధులు, చేపట్టి రావలసిన కార్యక్రామాలపై దిశా నిర్దేశం చేస్తామని తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో పారిశుద్యం, మంచినీరు, పాత సామాను తొలగించడం, మంచి నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయడం, పచ్చదనం,మత్తు పదార్థాలు పట్ల యువత బానిసలు కాకుండా అవగాహన కలిగించడం వంటి పలు అంశాలతో పాటు గ్రామ పంచాయతీ భూముల పరిరక్షణపై అవగాహన కలిగిస్తామన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీ ఓ సాయన్న, జెడ్పి సీఈఓ సాయ గౌడ్, డిపిఓ శ్రీనివాస్,పంచాయత్ రాజ్ ఈ ఈ మురళి, మిషన్ భగీరథ ఈ ఈ రమేష్, ఎంపిడిఓలు, ఎంపిఓలు, మండల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బోటు ఏర్పాటుకు ఎంపీ బండి సంజయ్ సాయం

బోయిన్ పల్లి ఫిబ్రవరి 03 (జనం సాక్షి) : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలం వరదవెల్లి గ్రామ దత్తత్రేయ స్వామి దేవాలయం కు వెళ్లడం కొరకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ 11 లక్షలతో బోటును మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ కాఫీ అందజేశారు.దత్తాత్రేయ స్వామి టెంపుల్ కు బోటు ప్రకటించినందుకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కు బిజెపి బోయిన్ పల్లి మండల పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి చొప్పదండి నియోజకవర్గ కో -కన్వీనర్ ఉదారి నరసింహ చారి బిజెపి మండల ఉపాధ్యక్షులు అన్నేమల్ల మోహన్ బాబు, కొండం శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందుల బాలయ్య ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సారంపెల్లి రాజు,బీజేవైఎం మండల అధ్యక్షులు కొనుకటి హరీష్, జనగామ లక్ష్మాన్ మైలారం శ్రీనివాస్ పాల్గొన్నారు.

అపోలో క్యాన్సర్ ఆసుపత్రిలో 'విక్టరీ బెల్' ప్రారంభం

- క్యాన్సర్‌పై విజయానికి సూచిక

హైదరాబాద్, ఫిబ్రవరి 2024: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని అపోలో క్యాన్సర్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన 'విక్టరీ బెల్' ను రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి డీ శ్రీధర్ బాబు శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ రోగులు అధైర్యపడకూడదన్నారు. ఆత్మవిశ్వాసమే కొండంత బలమని తెలిపారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా విక్టరీ బెల్ ను ఆవిష్కరించడం ఒక ముఖ్యమైన ఘట్టం అన్నారు. ఇది ఆసుపత్రిలోని ఆంకాలజీ యూనిట్లలో జరిగిన పోరాటాలకే కాకుండా ప్రతి క్యాన్సర్ రోగి ప్రయాణాన్ని నిర్వచిస్తుందన్నారు. విజయం, పట్టుదల స్ఫూర్తికి ప్రతీక అన్నారు. ప్రతికూల పరిస్థితులపై ప్రబలమైన మానవ స్ఫూర్తికి శక్తివంతమైన నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా అపోలో క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ పీ విజయ్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ విజయ గంట నుంచి వచ్చే శబ్దం క్యాన్సర్ ను జయించిన వ్యక్తి ముఖ్యమైన విజయాన్ని సూచిస్తుందన్నారు. ఇది వారికి వారి ప్రియమైన వారికి చిరస్మరణీయమైన క్షణాలను అందిస్తుందన్నారు. శ్రావ్యమైన రింగింగ్ సౌండ్ చికిత్సలో ఉన్నవారిలో ఆశను పదిలపరుస్తుందని తెలిపారు.

అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు చేస్తారా? లేదా?

- కులగణన ప్రక్రియను తక్షణమే మొదలుపెట్టాలి
- బీజేపీకి భయపడుతున్న సీఎం రేవంత్ రెడ్డి
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, ఫిబ్రవరి 3 (జనంసాక్షి) : అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు చేస్తారా? లేదా? అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి గానూ తక్షణమే కులగణన చేపట్టే ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఇప్పటికైనా తప్పులు తెలుసుకొని ఇంద్రవెల్లి అమరవీరుల కుటుంబ సభ్యులకు క్షమాపణలు చెప్పడం మంచి పరిణామమని, తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబ సభ్యులకు కూడా సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రూ. 500కు గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పిన హామీని అమలు చేయడానికి ప్రభుత్వపరంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కాంగ్రెస్ జాతీయ నాయకురాలు ప్రియాంకా గాంధీని ఆహ్వానిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని తెలిపారు. ఏ హోదాలో ప్రియాంకా గాంధీని పిలుస్తారని ప్రశ్నించారు. అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామని, కాబట్టి పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేస్తారా లేదా సూటిగా చెప్పాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 11లోగా సానూకూల ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో భారత జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, ఉపధ్యక్షుడు, మాజీ కార్పొరేషన్ మేడే రాజీవ్ సాగర్, యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర నాయకులు గట్టు రామచందర్ రావు, తాడూరి శ్రీనివాస్, రాజారాం యాదవ్, బొల్ల శివశంకర్, ఆర్వీ మహేందర్, ఆలకుంట హరి, ఏల్చల దత్తాత్రేయ, గీతా గౌడ్, టీఆర్ఎస్కేవీ నాయకుడు రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే పర్యావరణ సమతుల్యత

- అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్, ఫిబ్రవరి 3 (జనంసాక్షి) : ప్రభుత్వ కృషికి ప్రజల భాగస్వామ్యం తోడైతేనే పర్యావరణ సమతుల్యత సాధ్యపడుతుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా నెక్నంపూర్ సరస్సు వద్ద నిర్వహించిన 'చిత్తడి నేలల పరిరక్షణ దినోత్సవం (ఫిబ్రవరి 2)' వేడుకలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటడంతో పాటు, చిత్తడి నేలలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ఎగ్జిబిషన్ స్టాళ్ళను మంత్రి పరిశీలించారు. విద్యార్థులను ఆసక్తిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మంత్రితో చేయి కలిపేందుకు ఉత్సాహం చూపారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ, చిత్తడి నేలల సంరక్షణకు అనుసరించాల్సిన విధానాల పై మంత్రి సురేఖ మాట్లాడారు. పూర్వకాలంలో కాలుష్యం ఉండేది కాదని, జనాభా పెరుగుతున్నది కొద్దీ ప్రజలు అవగాహన లేమితో బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తుంటంతో కాలుష్యం పెరుగుతున్నదన్నారు. ప్లాస్టిక్ మానవాళి పట్ల శాపంగా మారిందని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల స్థానంలో పేపర్ బ్యాగులను వాడాలని ప్రజలకు మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి వాణి ప్రసాద్, తెలంగాణ స్టేట్ బయోడైవర్సిటి బోర్డ్ సెక్రటరీ కాళిచరణ్ ఎస్ ఖర్తడే, ఎం. సునీల, శిల్పా శర్మ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఆరుగ్యారెంటీలు తప్పక అందిస్తాం

వరంగల్, ఫిబ్రవరి 3 (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను నిరుపేదలకు, అర్హులకు అందించేందుకు కృషి చేస్తుందని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. హనుమకొండ బస్టాండ్ ఆవరణలో హనుమకొండ నుండి బెంగళూరుకు నడిచే నాలుగు ఏసీ స్లీపర్ (లహరి) బస్సులను శనివారం సాయంత్రం ప్రత్యేక పూజల అనంతరం మంత్రి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఆర్టీసీలో కారుణ్య నియామకాలకు సంబంధించిన పత్రాల ప్రదానోత్సవ కార్యక్రమ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. రానున్న 15రోజుల్లో 15వేల కానిస్టేబుల్ ఉద్యోగాల నియామకం చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని పేర్కొన్నారు. మేనిఫెస్టోలో పెట్టిన వాటిని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామన్నారు. కారుణ్య నియామకాల ద్వారా ఆర్టీసీలో ఉద్యోగాలు పొందిన వారికి మంత్రి అభినందనలు తెలియజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు నాలుగు ఎసి స్లీపర్ బస్సులను ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. ఈ ఏసీ స్లీపర్ బస్సులు బెంగళూరుకు నడుస్తాయన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఆర్టీసీ ఆర్ఎం శ్రీలత, వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీలో కారుణ్య నియామకాల ద్వారా కండక్టర్లుగా ఉద్యోగం పొందిన వారికి మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు చేతుల మీదుగా ఆర్టీసీ అధికారులు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు.

వరంగల్‌ను టూరిజం హబ్‌గా మారుస్తాం

వరంగల్‌ను టూరిజం హబ్‌గా మారుస్తామని మంత్రి సురేఖ అన్నారు. నగరంలో జిడబ్ల్యూ ఎంసీ, కుడా, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ద్వారా పలు పథకాల క్రింద చేపట్టిన, కొనసాగుతున్న, చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు లతో కలసి జిల్లా కలెక్టర్లు, అధికారులతో మంత్రి సమీక్షించారు. కుడా కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ నగరంలో వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు లతో కలసి జిడబ్ల్యూ ఎంసీ, కుడా, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ద్వారా నగర సమగ్ర అభివృద్ధికి, ముంపు నివారణకు పలు పథకాల క్రింద చేపట్టిన, చేపట్టబోయే అభివృద్ధి పనులపై నియోజకవర్గాల వారిగా కులంకుషంగా సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గ అభివృద్ధి కి రూ.10 కోట్లు కేటాయించిందని, సంబంధించిన నియోజకవర్గాల శాసనసభ్యుల సమన్వయంతో అవసరమైన అత్యవసర పనులు చేపట్టడానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులపై మంత్రి సమీక్షిస్తూ వరంగల్ ఆర్టీవో ఆఫీస్ ఖమ్మం రోడ్డు నుండి ఆరేపల్లి వరకు 13 కిలోమీటర్ల ఇన్నర్ రింగ్ రోడ్డు ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయని దీనికి సంబంధించిన భూ సేకరణ త్వరితంగా చేపట్టి ఐ ఆర్ ఆర్ పనులు పూర్తి చేయాలన్నారు. రూ.75 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులకు టెండర్ పూర్తయినందున, అదేవిధంగా భద్రకాళి మాడా విధుల పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయినందున పనులను ప్రారంభించాలని తెలిపారు. కాళోజి కళాక్షేత్రం పనులు దాదాపు 80% పూర్తయినాయని మిగిలిన ఫినిషింగ్ వర్క్ పూర్తి చేయాలన్నారు.

పేరుకుపోతున్న సెస్ బకాయిలు

- వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో రూ.20.19 కోట్లు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి , ఫిబ్రవరి 3 (జనంసాక్షి) : విద్యుత్తు బకాయిల భారం సెస్ కు పెను భారంగా మారుతున్నాయి. సకాలంలో విద్యుత్తు వినియోగదారులు బిల్లులు చెల్లించక పోవడంతో బకాయిలు పేరుకపోతున్నాయి. గృహ, ఇతర విద్యుత్తు వినియోగదారులతో పాటు ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన బిల్లులు పెండింగు వుండడంతో సెస్ నిర్వహించే అభివృద్ధి, ఇతర పాలన వ్యవహారాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.మొత్తం వేములవాడ డివిజన్ పరిధిలో విద్యుత్ బకాయిలు రూ 20,19,60,356 ఉన్నాయి.

వేములవాడ సెస్ సబ్ డివిజన్ పరిధిలో వేములవాడ, వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్, బోయిన్ పల్లి, చందుర్తి, రుద్రంగి, కోనారావుపేట మండలాలు ఉన్నాయి. ఆయా మండలాల్లో మొదటి కేటగిరీలో 65,270, రెండవ కేటగిరీలో 8125, మూడవ కేటగిరీలో 483, నాల్గవ కేటగిరీలో 288, ఏడో కేటగిరీలో 29,481 విద్యుత్తు కనెక్షన్లున్నాయి. విద్యుత్తు వినియోగదారులు వారు వినియోగించిన యూనిట్ల ఆధారంగా ప్రతి నెల రీడింగ్ తీసి బిల్లు వసూలు చేయడం కోసం ఆయా గ్రామాలకు కేటాయించిన తేదీల్లో గ్రామాల్లో విద్యుత్తు బిల్లులను వసూలు చేస్తున్నారు. వీటితోపాటు మండల కేంద్రాల్లో విద్యుత్తు వినియోగదారుల సేవా కేంద్రంలో బిల్లులు చెల్లించడానికి అవకాశం ఉంది. అనేక మంది విద్యుత్ వినియోగదారులు ప్రతి నెల బిల్లులు చెల్లించకపోవడంతో సంస్థపై విపరీతమైన ఆర్థిక భారం పడుతుంది.ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన బిల్లులను సంబంధిత అధికాలు చెల్లించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. గ్రామపంచాయతీలకు సంబంధించిన బిల్లులు ప్రతి నెల చెల్లించాల్సి ఉండగా నిధుల కొరత వలన కొన్ని గ్రామపంచాయతీలు సకాలంలో చెల్లించడం లేదు. మరికొన్ని గ్రామపంచాయతీలు వచ్చిన బిల్లులో సగం మేర చెల్లిస్తున్నారు. బకాయిలు చెల్లించాలని కోరుతూ ప్రభుత్వ కార్యాలయాలకు సెస్ అధికారులు నోటీసులను జారీ చేసిన నోటీసులకు సంబంధిత శాఖల అధికారులు స్పందించక పోవడంతో అయా కార్యాలయాలకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నారు. గృహ ఇతర వినియోగదారుల బకాయిలు అధికంగా ఉంటే వారి విద్యుత్తు కనెక్షన్ తొలగిస్తున్నారు. సబ్ డివిజన్ పరిధిలో ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి రూ.2,84,97,910 బకాయిలు ఉన్నాయి. గృహ, ఇతర విద్యుత్తు వినియోగదారులకు సంబంధించి 17.34,62,446 బకాయిలు సెస్ కు రావాల్సి ఉంది.

బకాయిల వసూలుకు ప్రత్యేక డ్రైవ్ : శ్రీధర్, సెస్ ఏడీ వేములవాడ సబ్ డివిజన్

విద్యుత్తు బకాయిల వసూలుకు ప్రత్యే డ్రైవ్ నిర్వహిస్తున్నామని సెసు ఏడీ శ్రీధర్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు సంబందించిన బకాయిలు చెల్లించాలని నోటీసులు జారీ చేస్తున్నామని, బకాయిలు చెల్లించడనాకి వ్యవధి ఇస్తున్నామన్నారు.అప్పటికి వారు స్పందించకపోతే విద్యుత్తు కనెక్షన్ తొలగిస్తున్నామన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాలు విద్యుత్తు బిల్లులు చెల్లించి సెస్ సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని, గృహ ఇతర కనెక్షన్ల బకాయిలు చెల్లించకపోతే కలెక్షన్లు తొలగిస్తున్నమాన్నారు. బిల్లులు సకాలంలో చెలించకపోతే వినియోగదారులకు అదనపు భారం పడుతుందన్నారు. మండలాల వారీగా బకాయిల వివరాలను అయన తెలిపిన వివరాల ప్రకారం బోయినపల్లి మండలంలో ప్రభుత్వ కార్యాలయాల బకాయి రూ 38,92,285, గృహ,యితర బకాయిలు రూ 2,61,79,826,మొత్తం రావాల్సినవి రూ 3,00,72,111.చందుర్తి మండలంలో ప్రభుత్వ కార్యాలయాల బకాయి రూ.43,72,678,,గృహ,యితర బకాయిలు రూ 1,52,73,279 మొత్తం రావాల్సినవి 1,96,45,975.వేములవాడ అర్బన్ మండలంలో ప్రభుత్వ కార్యాలయాల బకాయి రూ 11,21,603, గృహ,యితర బకాయిలు రూ. 1,82,29,333 మొత్తం రావాల్సిన బకాయిలు రూ. 1,93,,50,936, వేములవాడ రూరల్ మండలంలో ప్రభుత్వ కార్యాలయాల బకాయి రూ.13,04,634, గృహ,యితర బకాయిలు రూ1,25,31,475, మొత్తం బకాయిలు రూ 1,38,36,379, వేములవాడలో ప్రభుత్వ కార్యాలయాల బకాయిలు రూ.84,66,478, గృహ,యితర బకాయిలు రూ705,36,546 కాగ మొత్తం బకాయిలు రూ.7,90,03,024, కోనరావుపేట మండలంలో, ప్రభుత్వ కార్యాలయాల బకాయిలు రూ 93,40,232, గృహ,యితర బకాయిలు రూ 3,07,11,699,మొత్తం బకాయిలు రూ. 4,00,51,931వసూలు కావలసి ఉన్నాయని వీటి కోసం ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105